SOME PAGES IN THE
ORIGINAL CONTAIN
FLAWS AND OTHER
DEFECTS WHICH
APPEAR ON THE FILM

**Digitized in 2006**
**by**
**Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.**
(http://www.thrinaina.com)

From the original owned by
**Sundarayya Vignana Kendram**
**and its partner Institutions**

as part of the
**British Library Endangered Archives Programme**
supported by the
**Lisbet Rausing Charitable Fund**

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

**Sundarayya Vignana Kendram,**
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

## COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

దండి, 7th Cent

తెలుఁగు కావ్యాదర్శము :
అలంకారశాస్త్రము

రాజమహేంద్రవరము, 1929

Record no. 278

Daṇḍi, 7th Cent

Telum̐gu kāvyādarśamu :
Alaṅkāraśāstramu

Rājamahēndravaramu, 1929

Record no. 278

**SUNDARAYYA VIGNANA KENDRAM**
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

## Bibliographic Record Target

దండి, 7th Cent.

తెలుఁగు కావ్యాదర్శము : అలంకారశాస్త్రము / ఇది దణ్డిమహాకవి కృతమైన కావ్యాదర్శమను నలంకారగ్రన్థమునకుఁ దెనుఁగు ; ఆంధ్రీకర్త అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి.- రాజమహేంద్రవరము : చింతామణి ముద్రాక్షరశాల, 1929.

2, 9, 11, 248, 2 p. ;18 cm.

Record no. 278

Daṇḍi, 7th Cent.

Telum̐gu kāvyādarśamu : Alaṅkāraśāstramu / idi Daṇḍimahākavi kṛtamaina kāvyādarśamanu nalaṅkāragranthamunakum̐ denum̐gu ; Āṃdhrīkarta Avvāri Subrahmaṇyaśāstri.- Rājamahēndravaramu : Cintāmaṇi Mudrākṣaraśāla, 1929.

2, 9, 11, 248, 2 p. ;18 cm.

Record no. 278

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB     Date filming began:

ఆంధ్రీకరణగ్రంథమాల

# తెలుఁగుకావ్యాదర్శము
# అలంకారశాస్త్రము

ఆంధ్రీకర్త

అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రి.

వెల రు 1—0—0.

PRIVATE LIBRARY

OF

M. NARASIMHA SASTRY

*

Sec..................No...............

104

శ్రీ

# తెలుఁగు
# కావ్యాదర్శము.

ఇది

దణ్డిమహాకవి కృతమైన కావ్యాదర్శమను
నలంకారగ్రన్థమునకుఁ దెనుఁగు.

(చివర లఘుటీకతోఁ జేర్పఁబడినది.)

ఆంధ్రీకర్త

## అవ్వారి సుబ్రహ్మణ్య శాస్త్రి.

శతావధాని

ఆంధ్రగీర్వాణవిద్యాలయ సాహిత్యోపాధ్యాయుఁడు

కొవ్వూరు

శ్రీచింతామణి ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడెను.

రాజమహేంద్రవరము.

1929

కాపీరైట్ రిజిష్టర్డు.] [వెల రు. 1-0-0.

శ్రీః

# తెలుగు కావ్యాదర్శము

శ్రీ

బ్రహ్మాండపురాణము బ్రహ్మపురాణము శ్రీమద్రామాయణము మున్నగు సద్గ్రంథముల నాంధ్రీకరించి పేరువడసి యున్న శ్రీజనమంచి శేషాద్రిశర్మగారొసఁగిన.

## యోగ్యతాపత్రము.

బ్ర॥ శ్రీ॥ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రులుగారాంధ్రీకరించిన కావ్యాదర్శమును జదువు భాగ్యము నాకు లభించినది. మహాకవి దండిరచించిన కావ్యాదర్శమును వీరు చక్కఁగాఁ దెనిఁగించిరి. భాషాంతరీకరణమున మూలమునఁగల రసము పోషింపఁబడినది. పద్యములు హృద్యములుగనున్నవి. శైలి సలక్షణము. సులభమునను. స్వభావోక్తియే గాని యతిశయోక్తి కాదని నావిశ్వాసము. వీరిట్టి పరిశ్రమ మొనరించి యాంధ్రభాషకు మహోపకారమొనరించిరి. అందందు మూలమునకు బరివర్తనమునకుఁ గల సంబంధమును బరీక్షించితిని. తృప్తినొందితిని. ఈగ్రంథము పండితాదృతింగాంచి విద్యార్థులకు మహోపకారమొనరించి కృతికర్తకు శాశ్వత యశస్సును సంపాదింపఁ గలదని నమ్ముచున్నాఁడను. వీరింక నిట్టియలంకార గ్రంథములఁ బరివర్తనమొనరించి యాంధ్రభాషాజనని నలంకరింతురుగాక యని వారిని కోరుచు

న్నాఁడను సాహిత్యదర్పణమునుగూడ నచిరకాలమునఁ దెనిఁగింతురనియు నేనాశించుచున్నాఁడను. ఈగ్రంథమును బ్రాచ్యపరీక్షలకుఁ బఠనీయగ్రంథముగా నునిచి గ్రంథకర్తకుఁ బ్రోత్సాహము కలిగింతురని నమ్ముచున్నాఁడను.

కడప — ఇట్లు విన్నవించు సుకవిజనవిధేయుఁడు

2—4—29 — జనమంచి శేషాద్రిశర్మ.

శ్రీ. శ్రీ. శ్రీ.

మహాభారతాంధ్రీకర్తలు బహుగ్రంథకర్తలునగు
కవిరాజుగారి యాశయము.

దండికృత కావ్యాదర్శము.

బ్ర॥ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. మృదుమధురశైలితో నాంధ్రీకరించినారు. నేను మూలముతో సరిచూచుచుఁగొంతభాగము చదివితిని తెనిఁగింపు చక్కఁగానున్నది. ఇది పాఠశాలలలో జదువు విద్యార్థులకును, కవులకును, సులభగ్రాహ్యమై మిక్కిలి యుపయోగించును

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

# పీఠిక

(మానవల్లి రామకృష్ణకవిగారిది)

కావ్యాదర్శమను నలంకారశాస్త్రము ప్రాచీనగ్రంథములలోఁ బ్రసిద్ధి వడసినది. దీనిరచించిన కవి ప్రఖ్యాతుఁడగు దండి, "కవిర్దండీ కవిర్దండీ కవిర్దండీ నసంశయః" అని భోజుని సభలోఁ బ్రశంస గన్నవాఁడని యైతిహ్యము కలదు.

త్రయోఽగ్నయస్త్రయో వేదాస్త్రయో దేవాస్త్రయోగుణాః।
త్రయో దండిప్రబంధాశ్చ త్రిషు లోకేషు విశ్రుతాః॥

అని ప్రఖ్యాతి కలదు. కావ్యాదర్శము, దశకుమారచరితము దండికృతములుగా నెగడుచున్నవి. మూఁడవకృతియేదియని శంకించికొందఱు ఛందోవిచితియనియు, "పిషల్" అను పాశ్చాత్యమహాశయుఁడు మృచ్ఛకటిమే దండికృతమనియు వాక్రుచ్చిరి. ఇతని దేశకాలములేవి? భామహాలంకారమునకంటెఁ గావ్యాదర్శము ప్రాచీనతరమా? అను సందియములు కలుగును. ఇటీవలఁ గొన్ని గ్రంథములు కేరళదేశమునఁ దాళపత్రముల లభింపఁగా వాని పరిశోధనమునఁ బై యంశములు కొంతవఱకుఁ బ్రస్ఫూర్తి చెందె. కావ్యాదర్శమను పేర మఱియొక యలంకారగ్రంథముకలదు. దానిలో క్షేమేంద్రుని మత ముద్ధృతమగుటచే నది యర్వాచీనమనుటకు సందేహములేదు. నుత గ్రంథము దండికృతమే యనుటకు నభినవగుప్తాదులగు ప్రామాణికులు యథాహదండీ, "యథా చిరంతనా!" యని యుదాహరించిన శ్లోకములిందుఁ గానవచ్చుచుండుటయే నిదర్శనము. భట్టగోపాలుఁడు కావ్యప్రకాశవ్యాఖ్యారంభమున.

శిక్షయన్నద్భుతాం రేఖాం కావ్యాదర్శవిచిత్రమే।
మధ్యే మధ్యే మహాచార్యో దండిభీషయతే కవీన్॥

అని చెప్పెను. కావున నిది దండిప్రోక్తమనుట నిస్సంశయము.

దీనిపైఁ బెక్కులు వ్యాఖ్యలు కలవు. అతి ప్రాచీనమయినది వాదిఘంఘాలదేవు నిశ్రుతానుపాలిని. అతఁడు క్రీ. శ. 950 కాలములో నుండెడి గంగరాజు నాస్థానకవి. తరుణ వాచస్పతి, యామునేయుఁడు, మఱికొందఱును వ్యాఖ్యాతలైరి. తరుణవాచస్పతి "పంచవర్ణాహ్వయే పురే- అష్టవర్ణాహ్వయో నృపః," అన్న శ్లోక వ్యాఖ్యలో కాంచీపురమనియుఁ బల్లవరాజులనియుఁ బ్రహేళిక కర్థము చెప్పెను వాది ఘంఘాలుఁడు నట్లె వివరించెనుఁ. దండి కాంచీపురవాసి యనియు బల్లవరాజాదృతుఁడనియు నూహింపవచ్చును.

శ్రవణబెళగుళమను జైనమతములోని శిలాశాసనముల శ్రీవర్ధదేవుం డను జైనాచార్యుని ప్రశస్తిలో [శాసనముసంఖ్య 4-క్రీ-శ. 1128]యపీవను శ్లోకితో దండినా—

జహ్నోః కన్యాం జటాగ్రేణ బభార పరమేశ్వరః।
శ్రీవర్ధ దేవ సంధత్సే జిహ్వాగ్రేణ సరస్వతీమ్॥

అని లిఖింపఁ బడియున్నది. శ్రీవర్ధదేవుఁడే వైద్య వ్యాకరణాదులఁ బ్రసిద్ధిగాంచిన పూజ్యపాదుఁడు. అతఁడు క్రీ. శ. 650 కాలముననుండెను. దండియునప్పటివాఁడని తెలుఁను భోజదేవుఁడు శృంగారప్రకాశమునఁదొమ్మిదవ ప్రకాశమున "దండినోధనంజయస్యవాద్విసంధానం," అని కథాన్వయ సంవిధానమునకుదాహరణముగాఁ జెప్పె ద్విసంధానే.

ఉదారమహిమా రామః ప్రజానాం హర్షవర్ధనః।
ధర్మ ప్రభవ ఇత్యాసీత్ ఖ్యాతో భరత పూర్వజః॥

అని యుదాహరించెను. అది ధనంజయద్వి సంధానము గానరాకుండుటచే దండికృతమగు ద్విసంధానమున నుండునేమో యని సందేహము కలుగుచున్నది. ఈశ్లోకమున ముద్రాలంకార లక్షితముగా హర్షవర్ధనుని పేరుగలదు. దండియతని యాస్థానమునకుఁ బోయియుండవచ్చును. దండి మూడవగ్రంథము ద్విసంధానమను రాఘవపాండవీయమని యూహింపఁ



దగు. అతని దశకుమారచరిత్రము పూర్వపీఠికయనియు నుత్తరపీఠిక యనియు రెండుభాగములై యొక్కొక్కటిలో నాశ్వాసభాగముకలదై వచనరూపముగానున్నది. ప్రాచీనవ్యాఖ్యలన్నియు నుత్తర పీఠికపై మాత్రమే కలవు. పూర్వపీఠికలు పెక్కు తెలుఁగుల నాశ్వాససంఖ్య మాత్రమే కాక కథాసరణియుఁ భేదించుచు బహు కవి కృతములగు భిన్నగ్రంథములవలెఁ గానఁ వచ్చుచున్నవి. కేతన యను నాంధ్రకవి తెనిఁగించిన దశకుమారచరిత్రము సంస్కృతముతోఁ బోల్పఁ బూర్వ పీఠికలలో నొక్కపాఠము మూఁడాశ్వాసములవఱకు మక్కికి మక్కియనువాదమగుచున్నది ఉత్తర పీఠికలో గథామాత్ర స్వారస్య ప్రధానముగాఁ దెనిఁగింపబడియె. కర్ణాటకానువాదమునఁ బూర్వపీఠికా కథ లబ్ధ గ్రంథభాగములకు భిన్నముగానున్నది. ఉత్తర పీఠికమూలమునకు సరియైనదే. మఱియుఁ బూర్వోత్తరపీఠికలలో శైలిభేదిల్లుచున్నది ఉత్తర పీఠిక ప్రౌఢతరము. కావునఁ బూర్వభాగము దండికృతము కాదు ఒకపాఠము కేతన దశకుమార చరిత్రమును జూచి పూర్వ పీఠిక యెవ్వరో సంస్కృతమున లిఖియించిరని తోఁచును. లాక్షణికు లెవ్వరు దీనిలోనుండి యుదాహరింపరైరి.

ఇటీవల నవంతి సుందరీకథయనియు నవంతి సుందరీకథాసారమనియు రెండుగ్రంథములు కేరళదేశమున లభించినవి. వానిఁ బరిశోధింపఁగా నవంతీసుందరీకథయే దండిప్రోక్తమగు నాఖ్యాయికయనియు దానికి సంక్షేపరూపముగాఁ దత్సారము నెవ్వరో రచించిరనియు దండి కాంచీపురాధీశ్వరులగు పల్లవరాజులయొద్ద నుండెననియుఁ దెలినది.

అస్త్యానన్దపురం నామ ప్రదేశే పశ్చిమోత్తరే ఆర్యదేశశిఖారత్నం
తత్రాసన్ బహవో ద్విజాః తతోభి నిస్సృతా కాచిత్కౌశిక
బ్రహ్మాసన్తతిః బ్రహ్మలోకాదివాయాస్తి పుణ్యతీర్థా సరస్వతీ నాసి
క్యభూమావాత్సుక్యాన్మ్రలదేవ నివేశితామ్ ప్రాప్యాచలపురం
నామపురీ మధివసత్యౌతస్యాం నారాయణస్వామినామ్ నారా

యశో దరాత్ దామోదర ఇతి శ్రీ మానాదిదేవ ఇవాభవత్
సమేధావీకవిర్విద్వాన్ భారవిః ప్రభవోగిరామ్ అనురుధ్యా కరో
న్మైత్రీం నరేన్ద్రే విష్ణువర్ధనే॥
ఇతిశ్రుత్వా మహీపాల స్తదాలోకనలోలుపః అనేకశో ముఖాకృష్ట
మకరోదముమాత్మసాత్ నృపనిర్బంధనిర్దిష్టే ప్రకృష్టవిభవే గృహే
వహాతగ పైతృకీంవృత్తింతస్యా సీత్తనయత్రయమ్ మనోరథా హ్వయ
స్తేషాంమధ్యమోవంశవర్ధనః తతస్తనూజాశ్చత్వారః సృష్టేర్వేదా
ఇవా భవన్ శ్రీ వీరదత్త ఇత్యేషా ముత్తమస్తత్త్వవేదినామ్ యవీ
యానస్య చశ్లాఘ్యా గౌరీనామాభవత్ ప్రియా తతః కథంచిత్సా
గౌరీద్విజాధిపశిఖామణేః కుమారందణ్డినామాసం వ్యక్తశక్తిమజీజ
నత్ సబాలఏవమాతాపితృచాపివ్యయుజ్యత అయుజ్యతగరీయ
స్యాసరస్వత్యాశ్రుతేనచ సవిక్రియే పురే తస్మిన్ ప్లవచక్రో పరోధ
తః సచచారశుభాచారః సర్వాముర్వీముదారధీః అథాశ్రమేష్వ
ధీయానః శాస్త్రేషు చకృతశ్రమః పశ్యన్ పుణ్యాన్యరణ్యాని న్యవసద్దివ
సాన్ బహూన్ మిత్రాణి మాతృదత్తాద్యాః కేరళేభ్యోద్వి
జోత్తమాః॥భారవి నిశ్చలిపించినవాడు కాంచీపురాధీశుడగు సింహవిష్ణువ.

పై శ్లోకములవలన దండి భారవికి ముమ్మనుమఁడనియు నతఁడు సింహవిష్ణువు నాస్థానమున నుండెననియు నందుచే దండి నరసింహవర్మ కాలమున నుండియుండుట యసంభవము కాదనియు స్ఫురించుచున్నది. ఆవంతిసుందరీకథలోని కథాంశము దశకుమారచరిత్రములోని కథాభాగమే. శైలి యతి రమణీయమై ప్రౌఢమై బాణాదికవుల రచనాగాంభీర్యము ననుకరించి యున్నది. కావున దశకుమారచరిత్రకుఁ బరిష్కృత నామధేయమవంతి సుందరీకథయనియు ప్రసిద్ధ దశకుమారచరిత్ర పూర్వపీఠికయే సంక్షేపమై బ్రహ్మగు నవంతీసుందరీకథాభాగము కానోపుననియుఁ దద్గ్రంథపఠనమువలనఁ దేలినది. దండి తండ్రి వీరదత్తుఁడు తల్లి గౌరి. మిత్రులు రామశర్మ, మాతృదత్తుఁడు



భశసానందుఁడు మొదలగువారు. కాంచీపురము చాళుక్యరాజగు విక్రమాదిత్యునిచే బండ్రెండు సంవత్సరములు ముట్టడింపఁబడఁగా దండి తత్కాలమున గేరళాది నానాదేశములు సంచరించి కాంచీపురనిరోధముగడచిన పిదప మగిడివచ్చెననియు దానిలోనే కలదు. కావున నితఁడు క్రీ. శ. 6‌‌.0—40 ప్రాంతములోఁ గాంచీపురమున నుండెననుట నిక్కము, ఇతని పూర్వులుత్తరదేశమున నానందపురవాసులయ్యుఁ గ్రమముగా దక్షిణదేశవాసము వీరికలవడియె. దండి రచించిన మూఁడు గ్రంథములు దశకుమారచరితమును నవంతి సుందరీకథయుఁ గావ్యాదర్శము, ద్విసంధానమును గాఁబర్యవసానము దేలును. అనామయ స్తోత్రమును శిఃస్తుతి యితఁడు రచించెను. వైయాకరణులితని స్మరించుటచే నితఁడు మహాభాష్యమునకు వ్యాఖ్యవ్రాసియుండుననేమోయని సందేహింపవలసి యున్నది.

చిరంతనాలంకారికులలో దండియు నొక్కఁడనుటకు వివాదములేదు భామహుఁడను గ్రంథకారుఁడితనికిఁ బ్రాచీనుఁడో లేక సమకాలికుఁడో సుప్రసిద్ధుఁ డొకఁడున్నవాఁడు. అతఁడు కావ్యాలంకారమను నొక గ్రంథము రచించెను. దానిలోని కొన్నియంశముల కిందుఖండనము కలదు. అతిప్రాచీనవ్యాఖ్యాతయగు వాదిఘంఘాలదేవుఁడును దండియాఖ్యాయికాశబ్ద నిర్వచనమున కవతారిక వ్రాయుచు భమ్మహమతమాక్షిపతియని భామహునిఁ బూర్వునిగా నూహించెను. భామహుఁడు రామశర్మకృతమగు నచ్యుతోత్తరములోనుండి దోషములు ఘట్టించెను. రామశర్మదండి మిత్రుఁడగు తన్నామధేయుఁడగునేమోయని శంకింపవలసి యున్నది. గౌతమసూత్రభాష్యకారుఁడగు మస్కరి తాను భామహుని శిష్యుఁడని చెప్పకొనెను. భామహుని కావ్యాలంకారమునఁ జతుర్థపరిచ్ఛేదమున దిఙ్నాగధర్మకీర్తుల మతములు నిరసింపఁబడుటచే భామహుఁడు ధర్మకీర్తితో సమకాలికుఁడైనఁగావలయు. ధర్మకీర్తి క్రీ. శ. 620 లో నుండినందున ధర్మకీర్తి భామహదండి భాణభట్టనారాయణాదులు సమకాలికులని యూహింపఁదగు.

దండి పూర్వాచార్యుల గ్రంథముల సంగ్రహించెనని చెప్పుచున్నాడు. వ్యాఖ్యాతలు వారు కాశ్యపబ్రహ్మనంది బ్రహ్మదత్తప్రభృతులని వివరించిరి. కాశ్యపుఁ డెవ్వఁడో శిల్పసంగీత నాట్యవైద్యజ్యోతిషఛందఃకావ్యాలంకారాదుల గ్రంథములు రచించెను. వానిలో శిల్పముమాత్రమే కానవచ్చుచున్నది. దానికే యంశుమద్భేదమని నామాంతరము. బ్రహ్మనంది వ్యాసుల బ్రహ్మసూత్రములకు వ్యాఖ్యాత. ఆవ్యాఖ్యానమిప్పుడు [illegible] బ్రహ్మదత్తుఁడును మీమాంసావేదాంత గ్రంథకారుఁడు. [illegible]ములన్నియు న్నములగుటచేఁ గావ్యాలంకారమున వీరిమతములేవో కనుఁగొనసాధ్యము కాదు.

మనకు లభించు కావ్యాలంకారగ్రంథములలో నగ్నిపురాణభాగము కావ్యాదర్శముకంటె 'ప్రాచీనతరము' భరతుని నాట్యశాస్త్రమున నలంకారశాస్త్రములోని యంశములు పెక్కులు గలవు.

అలంకారశాస్త్రమున సామాన్యముగా 1. కావ్యస్వరూపము, 2. వృత్తిలక్షణము, 3. గుణదోషప్రకరణము, 4. శబ్దార్థాలంకార వివేచనము, 5. రసభావనిరూపణము, 6. నాయకనాయికాగుణావస్థానిర్ణయము, 7. దృశ్యశ్రావ్య కావ్యభేదము, 8. రూపకపరిభాషాంగప్రశంస, 9. కథాశరీర సాధనము, 10. కవిప్రేక్షక నటధర్మసముదాయాది ప్రకీర్ణకవిమర్శము, అనునంశములు విశదీకరింపఁబడు. అలంకారశాస్త్రములు సాధారణముగా రెండుతెగల నొప్పారు. మొదటి నాలుగువిషయములు నొక్కతెగగాను తక్కినవి రెండవతెగగాను శాస్త్రకారులు గ్రహించిరి. భామహాలంకారము (620 క్రీ. శ) దండికావ్యాదర్శము (640 క్రీ. శ.) రుద్రటుని కావ్యాలంకారము [700] వామనుని కావ్యాలంకారసూత్రవృత్తి (800) ఆనందవర్ధనుని ధ్వన్యాలోకము [840] ఉద్భటుని కావ్యాలంకారసంగ్రహము (840) వాగ్భటుని కావ్యాలంకారము [900) రాజశేఖరుని కావ్యమీమాంస [930] మహిమభట్టు వ్యక్తివివేకము [1000] భట్టనాయకుని హృదయదర్పణము [950] కుంతల



కుని వక్రోక్తిజీవితము (960) భోజదేవుని సరస్వతీకంఠాభరణము (1050) మమ్మటుని కావ్యప్రకాశము [1150] రుయ్యకుని సహృదయలీలయు అలంకారసూత్రములు (1180)ను మంఖుకుని యలంకారసర్వస్వమును సాహిత్యమీమాంసయును [1180] హేమచంద్రుని కావ్యానుశాసనము (1150) విద్యానాథుని ప్రతాపరుద్రీయము [1[illegible]2) విద్యాధరుని యేకావళియు [1350] విశ్వనాథుని సాహిత్యదర్పణమును (1[illegible]50) అలంకారసుధానిధి [1380] చమత్కార[illegible]క (1350) మొదలుగాఁగలవి మొదటితెగకుఁ జేరినవి. రెండవతెగయగు రసభావనిరూపణ ప్రముఖగ్రంథజాలములో భరతుని నాట్యశాస్త్రము [అధ్యాయములు 6, 7, 1[illegible], 19, 20, 21, 22, 23, 24) రుద్రుని శృంగారతిలకము (700) తోతాచార్యుని కావ్యకౌతుకము [970] అభినవగుప్తుని యభినవభారతియు, నాట్యలోచనము (1000] భోజదేవుని శృంగారప్రకాశము (1030) శారదాతనయుని భావప్రకాశము[1150) ధనంజయుని దశరూపకము (1000) జగద్ధరుని నాట్యసర్వస్వము, రామచంద్రుని నాట్యదర్పణము(11[illegible]0) త్రిలోచనుని నాట్యలోచనము, రసార్ణవసుధాకరము (1350] కుంభకర్ణుని సంగీతమీమాంస (రసపరిచ్ఛేదము] 1150, రసవివేకము రాజరాజీయము రసమీమాంస రసకల్పద్రుమము, శృంగారమంజరి, మొదలగునవి చేరుచున్నవి.

వీనిలో భామహదండ్యానందవర్ధన భట్టనాయక కుంతలక మహిమభట్ట భోజులు మొదటితెగలోను, భరతనందిరుద్రాభినవగుప్తభోజాదులు రెండవతెగలోను నూతనప్రస్థానములు స్థాపించి తక్కినవారికి మార్గదర్శులైరి. పైవిభాగమునఁ గొందఱిగ్రంథముల రెండుతెగలయంశములును గలసి యో యానుషంగికముగ సూచింపఁబడియో యుండును. కావ్యాదర్శమునఁ గావ్యస్వరూపమునను నలంకారవివేచనమునను దండిచాలశ్రమించి సూక్ష్మభేదముల నెలకొల్పె. అయినను దదలంకారభేదజాత మంతయుఁ దర్కశాస్త్రపరిష్కృతముగాక చాలకాలముండఁగా విద్యానాథాదులకాలమున కనఁగా

శిరోమణి భట్టాదుల మణిదీధితి విజృంభణమునకుఁ బిదప సకలశాస్త్రములకు వలెనే దీనికిని న్యాయశాస్త్రనికషోపలంబున నొరయికతగిలి ప్రాచీనుల నిర్వచనములన్నియుఁ బునఃపరిశోధితములై రసగంగాధర సాహిత్య రత్నాకర కావ్యదర్పణసాహిత్యసారాది నవీనగ్రంథముఖముల నుత్తేజితములై వెలుఁగుచున్నవి. అయినను మా యభిప్రాయమున నర్వాచీనగ్రంథములు నిరుక్తిపరిష్కారసమర్థములై సూక్ష్మాంశపరిబోధకములగుట సత్యమైనను సర్వంకషప్రౌఢిమమునఁ బ్రాచీనకృతములకు సరిగానేరవు. కావ్యాదర్శాదులు కావ్యప్రకాశ రసగంగాధరాదులకుఁ దీసిపోవచ్చును. గాని ప్రౌఢిమగాంభీర్యముల మించుచుండును ఈయంశము కావ్యప్రకాశకారాదులకుఁ బూర్వుఁడగు వాదిఘంఘాలుని కావ్యాదర్శవ్యాఖ్యచే విశదమగును.

ఈగ్రంథము ప్రౌఢగంభీరార్థకమగుటచేతను దెనుఁగున నలంకారశాస్త్రమున నిర్దుష్ట గ్రంథములు లేకుంట చేతను దెనిఁగించుట మిక్కిలి కష్టము. కావ్యాలంకారచూడామణిలో దండి లక్షణ శ్లోకములు పెక్కులాంధ్రీకరింపఁబడియె వానిఁబరిశీలించినచో విన్నకోట పెద్దన్నకు సంస్కృతభాషాపరిచయము లేదని కాని లేక యలంకార శాస్త్రగ్రంథము తఁడెఱుఁగఁడని కాని చెప్పవలసి వచ్చును. భట్టుమూర్తి నరసభూపాలీయము నిట్టివే. తర్కశాస్త్రవాసనలేని వీరు మహాగ్రంథములఁ దెనిఁగింప దొరకొనుట హాస్యభాజనమ్మగుటయె కాక భాషకునగౌరవముఁ బ్రతిపాదించిరి. ధ్వనితత్త్వమును కవిలోకమునకు మొదట ప్రసాదించిన యానందవర్ధనునట్టి వాని గురించి జయంతుఁడు న్యాయవార్తికమున.

యమన్యః పండితమ్మన్యః ప్రపేదే కంచన ధ్వనిమ్
విధేర్నిషేధావగతిర్విధి బుద్ధిర్నిషేధతః॥
మానాంతరపరిచ్ఛేద్య వస్తురూపోపదేశినామ్
శబ్దానామేవసామర్థ్యం తత్ర తత్ర తథా తథా॥
అథవా నేదృశీ చర్చా కవిభిః సహ శోభతే



విద్వాంసోఽపివిముహ్యంతి వాక్యార్థగహనేఽధ్వని॥

అని పండితమ్మన్యుఁడనియు నశాస్త్రజ్ఞుఁడనియు దూషించెను. ఈవాక్ప్రహారము కేవలమానందవర్ధనునకేకాక ధ్వనివాదమునకుఁ బరమాచార్యుఁడగు భర్తృహరికిఁ గూడఁ దగులుచున్నది. ఇట్టుండ భట్టుమూర్తి ప్రభృతు లేమగుదురు? ఈగ్రంథమును యథామూలముగాఁ దెనిఁగించి పదిభావములను వాక్యార్థవిశేషములకును విపులమగు వ్యాఖ్యవ్రాయుటచే సాంధ్రులకు మూలగ్రంథప్రౌఢిమము తెలియనగుఁగాని స్వమనఃప్రవృత్తికిఁ దగినట్టు తెనిఁగించుట యంతలోకోపకారకము కానేరదు బ్రహ్మశ్రీ అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రులవారు దీని నతిశ్రమచేసి యథామూలముగాఁ దెనిఁగించిరనుట నిస్సంశయము. తెనిఁగింప నసాధ్యములగు సభంగశ్లేషముల నితఁడు శ్రమించి తత్తుల్యముగా సాంధ్రమున వాక్యజాలము కల్పించి లక్షణములకుదాహరణము లిచ్చిరి. అట్టి చోటులు వీరిపాండిత్యప్రకర్షమును జాటుచున్నవి. భాషలో నలంకారగ్రంథములులేని న్యూనత వీరు కొంతవఱకుఁ దొలఁగించినందులకు ఎల్లరుకృతజ్ఞులు గాఁదగు. ఇది శాస్త్రగ్రంథము కావున వ్యాఖ్యానసాపేక్షమనుట యచ్చెరువుకాదు. ఇది పాఠ్యగ్రంథకోటిలో నిర్ణీతమగునేని కాలక్రమమున సువ్యాఖ్యలు దీనిపై వెడలుననుట దురభిలాషము కాజాలదు

# విషయసూచిక.


| కావ్యాదర్శములోని విషయాలు. | పుట | పద్యములు |
|---|---|---|
| సరస్వతీస్తుతి | 1 | 1 |
| పీఠిక [వాఙ్మయశాస్త్రజ్ఞానముల యావశ్యకతతో] | 1 | 2-9 |
| కావ్యలక్షణము | 3 | 10 |
| కావ్యభేదములు | 3 | 11 |
| పద్యకావ్యములు | 3 | 12-19 |
| గద్యకావ్యములు | 6 | 20-22 |
| మిశ్రకావ్యములు | 7 | 23-24 |
| వైదర్భగౌడీయమార్గములు | 7 | 25-26 |
| గుణములు | 8 | 27 |
| 1 శ్లేషము | 8 | 28-29 |
| 2 ప్రసాదము | 9 | 30-31 |
| 3 సమత | 9 | 32-35 |
| 4 మాధుర్యము [అనుప్రాసగ్రామ్యములతో] | 11 | 36-53 |
| 5 సౌకుమార్యము | 15 | 54-57 |
| 6 అర్థవ్యక్తి | 16 | 58-60 |
| 7 ఔదార్యము | 17 | 61-64 |
| 8 ఓజోగుణము | 18 | 65-69 |
| 9 కాంతి | 19 | 70-77 |
| 10 సమాధి | 21 | 78-85 |
| 11 మార్గద్వయోపసంహారము | 22 | 86-87 |
| కావ్యకారణవిచారణ | 23 | 88-90 |


## ద్వితీయ పరిచ్ఛేదము.


| | భేదములు | పుట | పద్యములు |
|---|---|---|---|
| అలంకారము | | 24 | 1-3 |
| అర్థాలంకారములు | | 25 | 4 |
| 1 స్వభావోక్తి | 4 | 26 | 5-10 |
| 2 ఉపమ, ఉపమదోషములును, ఉపమవాచకములును | 34 | 27 | 11-53 |
| 3 రూపకము | 19 | 39 | 54-84 |
| 4 దీపకము | 12 | 47 | 85-103 |
| 5 ఆవృత్తి | 3 | 51 | 104-107 |
| 6 ఆక్షేపము | 24 | 52 | 108-156 |
| | భేదములు. | పుట. | పద్యము. |
| 7 అర్థాంతరన్యాసము. | 8 | 63 | 157, 166 |
| 8 వ్యతిరేకము. | 9 | 66 | 167, 185 |
| 9 విభావన. | 3 | 71 | 186, 190 |
| 10 సమాసోక్తి. | 4 | 72 | 191, 193 |

| | | | |
|---|---|---|---|
| 11 అతిశయోక్తి. | 4 | 75 | 200, 206 |
| 12 ఉత్ప్రేక్ష. [వ్యంజకములతో] | 3 | 76 | 207, 213 |
| 13 హేతువు. | 18 | 78 | 214, 239 |
| 14 సూక్ష్మము. | 2 | 85 | 240, 244 |
| 15 లేశము. | 2 | 86 | 245, 252 |
| 16 క్రమము. | 1 | 88 | 253, 254 |
| 17 ప్రేయోలంకారము. | 1 | 89 | 255, 259 |
| 18 రసవదలంకారము. | 8 | 90 | 260, 271 |
| 19 ఊర్జస్వి. | 1 | 93 | 272, 273 |
| 20 పర్యాయోక్తము. | 1 | 93 | 274, 276 |
| 21 సమాహితము. | 1 | 94 | 277, 278 |
| 22 ఉదాత్తము. | 2 | 95 | 279, 282 |
| 23 అపహ్నుతి. | 2 | 96 | 283, 289 |
| 24 శ్లేషము. | 9 | 97 | 290,302 |
| 25 విశేషోక్తి. | 5 | 100 | 303, 309 |
| 26 తుల్యయోగిత. | 2 | 102 | 310, 312 |
| 27 విరోధము. | 6 | 103 | 313, 319 |
| 28 అప్రస్తుతప్రశంస. | 1 | 105 | 320, 321 |
| 29 వ్యాజస్తుతి. | 2 | 105 | 322, 326 |
| 30 నిదర్శనము. | 2 | 106 | 327, 329 |
| 31 సహోక్తి. | 2 | 107 | 330, 333 |
| 32 పరివృత్తి. | 1 | 108 | 334, 335 |





| | | | |
|---|---|---|---|
| 33 ఆశీస్సు. | 1 | 109 | 336 |
| 34 మతాంతరవిచారము. | | 109 | 337, 338 |
| 35 సంకీర్ణము. | 3 | 109 | 338. 341 |
| 36 భావికము. | 1 | 111 | 342, 344 |
| 37 అలంకారసంగ్రహోపసంహారము. | | 112 | 45, 347 |
| తృతీయపరిచ్ఛేదము, | | | |
| శబ్దాలంకారములు. | | | |
| యమకములు | 43 | 113 | 1, 51 |
| సందష్టయమకము | 1 | 128 | 52, 53 |
| సముద్గయమకము | 3 | 128 | 54, 57 |
| పాదాభ్యాసయమకము | 10 | 129 | 58, 68 |
| పదాభ్యాసయమకము | 1 | 132 | 69, 71 |
| మహాయమకము | 1 | 133 | 73 |
| విజాతీయమిశ్రయమకము | 1 | 134 | 74 |
| ప్రతిలోమయమకములు | 3 | 134 | 75, 79 |
| గోమూత్రికాబంధము | 1 | 136,137 | 81, 82 |
| అర్థభ్రమము | 1 | 138 | 83, 84 |
| సర్వతోభద్రము [చిత్రములు) | 1 | 139 | 85 |
| స్వరస్థానవర్ణనియమములు | 3 | 140 | 86, 101 |
| ప్రహేళికలు | 16 | 144 | 102, 136 |
| ప్రహేళికాప్రయోజనములు | 3 | 144 | 104, |
| దోషములపేర్లు. | 10 | 152 | 137 |
| 1 అపార్థము | 1 | 153 | 139, 141 |
| 2 వ్యర్థము. | 1 | 154 | 142, 145 |
| 3 ఏకార్థము. | 1 | 155 | 146, 149 |

| | | | |
|---|---|---|---|
| 4 ససంశయము | 1 | 156 | 150, 154 |
| 5 అపక్రమము | 1 | 157 | 155, 158 |
| 6 శబ్దహీనము | 1 | 158 | 159, 162 |
| 7 యతిభ్రంశము | 1 | 159 | 163, 165 |
| 8 వృత్తభంగము | 1 | 159 | 166, 168 |
| 9 విసంధి | 1 | 160 | 169, 171 |
| 10 దేశకాలాకళలోకన్యాయాగమవిరోధము | | 161 | 172, 174 |
| దేశవిరోధము. | | | 175, 167 |
| కాలవిరోధము | | 162 | 177, 179 |
| కలావిరోధము. | | 163 | 180, 181 |
| లోకవిరోధము | | 163 | 182, 183 |
| న్యాయవిరోధము | | 163 | 184, 185 |
| ఆగమవిరోధము | | 164 | 186, 187 |
| దేశవిరోధము గుణమాట | | 134 | 179 |
| కాలవిరోధము గుణమాట | | 165 | 190 |
| కలావిరోధము గుణమాట | | 165 | 191 |
| లోకవిరోధము గుణమాట | | 165 | 192 |
| న్యాయవిరోధము గుణమాట | | 166 | 193 |
| ఆగమవిరోధము గుణమాట | | 166 | 194 |
| ఉపసంహారము | | 166 | 195 |
| గ్రన్థప్రయోజనము | | 166 | 196 |
| [తెనుగునకుపయోగింపని సంస్కృతకావ్యాదర్శస్థవిషయములు] | | 167, 172 | 23పద్యాలు |
| పాఠాంతరములు | | 172, 182 | |
| లఘువివరణము | | 183, చివరవఱకు | |




—౯ చదువరులు గమనింపవలసిన విషయములు ౯—

1 అచ్చువేయించిన పిమ్మట భాషాంతరీకరణము బాగుగ లేనట్లుతోఁచిన పద్యములకుఁ బాఠాంతరములను 178 పుట మొదలు చేర్చినాను. మూఁడుపరిచ్ఛేదముల పాఠాంతరములు పూర్తియైన తర్వాతఁగూడ మఱికొన్ని పాఠాంతరములను ద్వితీయపరిచ్ఛేదములోనివానిని 182 పుట 14 బంతి మొదలుకొని చేర్చినాను.

2 కఠినపదముల కర్థములఁ దెల్పుటకు లఘువివరణము 183 పుట మొదలుకొని వ్రాసినాను. పాఠాంతరాల టీక తర్వాత దోషపరీకరణము టీక వ్రాయబడినది.

3 తెలుఁగునకు సంబంధింపని సంస్కృతకావ్యాదర్శస్థవిషయములను 167 పుట మొదలు ప్రత్యేకముగఁ జేర్చినాను.

4, 233 పుట మొదలు తప్పొప్పుల పట్టికగలదు.

248 పుట మొదలు కొన్ని మార్చినపద్యములు గలవు

—౯ ఆంధ్రీకరణము ౯—

ఈకావ్యాదర్శమును దెనిగించు నేను దండిగభీరాశయవ్యక్తికి లోపము వాటిల్లునను భయమున నాంధ్రీకరణవైకల్యమునేనిఁ బరిగణింపక దండిమాటలనే పలుచోట్ల వాడుకొనినాను. దుష్కరశబ్దచిత్రములలో దండిపద్యము లయ్యేలక్ష్యములుగాఁ దెనిగింప శక్య

షులుగాని కతమున సొంతకవనములల్లినాను. దండి మహాకవి కబ్బమును దెనిగింపఁ సాహసించిన నాయీ చాపలమును అపచారమును క్షమింపఁ బండితుల నభ్యర్థించుచు నతిశతము నర్పించుకొనుచున్నాను.

—•—

## § గ్రన్థవిషయములు §

ఈకావ్యాదర్శము మొదటిపరిచ్ఛేదములోఁ బ్రధానముగా వివరింపఁబడినవి గుణములు.

**గుణములు** భామహాదులివి మూఁడందురు. భోజాదులివి యిరువదినాల్గందురు. వామనాదులవలె దండియుఁ బదియనె. వామనుఁడర్థగతములుగా శబ్దగతములుగాఁ జూపె. దండి కొన్నిటినర్థగములను గొన్నిటిని శబ్దగములను నొడివె.

అ—ప్రసాదము, ఔదార్యము, కాంతి, మాధుర్యము, అర్థవ్యక్తి. శ్లేషసమతాసౌకుమార్యౌజస్సమాధిమాధుర్యార్థవ్యక్తులు.

**అర్థాలంకారాలు** ద్వితీయపరిచ్ఛేదమందలివి యర్థాలఙ్కారములు దండిమతమున నివి (35). „తేచాద్యాపి వికల్ప్యంతే కస్తాన్ కార్త్స్న్యేన వక్ష్యతి - భేదములు పరిశీలించినకొలఁదిఁ బొడమును. ఇన్నియని చెప్పలేము. అనెను.



**యమకాలు** తృతీయపరిచ్ఛేదమున—మొదట యమకములను లాతిశబ్దచిత్రములను జూపి శబ్దాలంకారము లపారము లనియె.

**ప్రహేళికలు** పిదపఁ జూపిన ప్రహేళికలు (16). అర్థము దెలియరామిని [14] ప్రహేళికలను దుష్టములనె. భోజాదులు వీనిని వివరించిరి. ఇవి చమత్కారపుఁ బద్యములతోఁ గాలయాపనము సేయువారికిని బదుగురున్నచో రహస్యము మాటాడుకొనువారికిని ఇవియెఱుఁగని యితరులను వ్యామోహపెట్టుచు నర్మాలాపములఁ సేయువారికిని బనికివచ్చు. నుడికారఁపు సొంపులలోలురై యాదరించెడి సరసులైన యైశ్వర్యవంతులు గల్గి దేశము సంపన్నమైయుండు నప్పు డిట్లు వాఙ్మయము రసికానందదమై పెక్కుతెఱంగులఁ బెరుఁగుట సాజము. „రాజీవనేత్ర నీరాజ్యమెక్కడ దన్న" మొదలయిన తెల్గుపద్యము లీతెగకుఁ జెందినవే.

**దోషములు** చివర దోషములను బదిగా సంగ్రహించె. ఇవి ప్రతాపరుద్రీయమునాటికి [59] యై పదగతములు, వాక్యగతములు, అర్థగతములుగా వేఱుసేయఁబడె. దండివి [6] అర్థదోషములును [4] వాక్యదోషములనయ్యెడి. దండి,

దోషములు కొన్ని సందర్భములలో గుణములగు
నని యుదాహరించె. ఇది యుపయుక్తమైన
యంశము.

---

§ ఆంధ్రీకర్త కృత్యాదికృత్యము §
ఇష్టదేవతాస్తుతి.

క॥ శ్రీవిలసత్సకలకలా
శ్రీవిద్యావ్యాద్యభావసిద్ధవివేక
శ్రీవిషయానందకలా
శ్రీవిమలానందభూమ శ్రీలనొసఁగుతన్.

---

సీ॥ లష్కరునగరి కల్లప్పసత్రంబున
షష్ట్యవధానంబు సంతరించి
గద్వాలనగరున విద్వత్సభనశీతి
లేఖినీకవనమల్లింపఁ జేసి
ఆత్మకూరునగరి నాశుకవిత్వలీ
లాస్ఫూర్తి రాజవాల్లభ్య మొసఁగి
ముక్త్యాలనృపుచెంత మోహానంబైనయు
పన్యాసధోరణి వఱలఁ జేసి
తే॥గీ॥ తగఁగఁబలుచోట్ల నష్టావధానసభల
నాశుధారాకవిత్వ మహత్త్వమిచ్చి
నన్నుమనుచు మాతల్లి మనఃప్రమోద
దానసంతానవల్లీమతల్లిఁగొల్తు.



• గురుస్తుతి •

సీ. పరిపూర్ణవిజ్ఞాన గరిమకుఁ గాణాచి
యమనియమాదుల కాటపట్టు
చిరతపోబల సమార్జిత సమాధికిఁదావు
వైరాగ్యలక్ష్మికి బట్టుకొమ్మ
విలసిలుయోగ సిద్ధులకునుపఘ్నంబు
సర్వజ్ఞతకును విశ్రాంతిగృహము
సమధికజ్ఞాననిష్ఠకును జెట్టినపేరు
సద్భక్తిపార వశ్యమునకిరవు
గీ. మౌనము దాంతివిభూతికి మందిరంబు
బ్రహ్మవర్చసమునకుఁ దార్కాణమగుచుఁ
వెలఁగి బాపట్లపురికి వేంచేసియున్న
దివ్యమహిము బ్రహ్మానందతీర్థుఁదలఁతు.

---

తే॥గీ॥ ఎందుఁబరిపూర్ణ పరమసుఖానందనాథ
దివ్యబోధామృతలహరిఁ దేలుచుండు
బోధగురుఁ బ్రకాశానందనాథపాదుఁ
బ్రస్తుతించెద వేంకటరమణబుధుని॥

---

సీ॥ అష్టావధాన శతావధానముల కాం
ధ్రిమునఁ బూర్ణప్రచారంబు నొసఁగి
విషమపరీక్షా వివేచనాప్రౌఢులౌ

సంస్థానపతుల వంశయశముదిద్ది
భిన్నభిన్నరుచి ప్రభేదముల్ గల్గు లో
కులనెల్ల నొక్కమేకున బిగించి
అన్యుల యనుపమయశము సహింపని
దోస్సైకదృక్కులందూలనాడి

తే॥గీ॥ అఖిలదిక్కుల జయవైజయంతి కావి
జృంభణమున మున్నెందుఁ గై సేసియుంచు
పూర్వపుణ్యోల్ల సత్కీర్తిపూర్తిఁ బొల్చు
గురులఁ దిరుపతి వెంకటేశ్వరులఁ గొలుతు

సీ॥ ఆంధ్రదేశావస్థితాశేష భూమిభృ
త్కోటీరమణిఘృణిఁ గూడియాడి
కవితాకృతానేక గణనీయపూర్వపు
ణ్యాతిశయంబుల జోతలంది
గోదావరీతీర కూలంకషోదార
పాండితీప్రథకు జీవంబు వ్రాసి
కమనీయరచనా ప్రకారకారణ కీర్తి
సీమ న్నిసీలాస్య శేషమరసి

తే॥గీ॥ సరసరసపుష్టి నెవ్వారి సత్ప్రబంధ
బంధబంధుర కవితాప్రవాహ మొలయు,
వారి శతవధానాచార్యవరులఁ బరు
గురులఁ దిరుపతివెంకటేశ్వరులఁ గొలుతు.

*

శ్రీ

# తెలుఁగు కావ్యాదర్శము.

## ప్రథమపరిచ్ఛేదము.

### సరస్వతీస్తుతి.

కం. శ్రీనెగడుచుండి చతురా
స్యాననవనజవనహంసియై బహిరంత
స్థానసితయా సరస్వతి
మానక రమియించుఁగాత మచ్చిత్తమునన్.

### పీఠిక.

తే॥గీ॥ శాస్త్రములఁ బురాతనముల సంగ్రహించి
కబ్బములలోనఁ గల ప్రయోగములెఱింగి
యస్మదీయ సమర్థత కనుగుణముగ
సంతరించెదఁ గావ్యలక్షణము నేను. 2

కం. శిష్టులగువారిచే నను
శిష్టములగునుడులఁ దదవశిష్టోక్తులునుం
బుష్టిగఁ గలిమింజేసియె
సృష్టినిటుల లోకయాత్ర చెల్లుచునుండున్. 3

తే॥గీ॥ అంధతమసంబు లోకత్రయంబునందు
నావరించియె యుండెడి నన్ని యెడల

జగమునందెల్ల వ్యాపించి శబ్దమనెడి
పేరుగలిగిన వెలుఁగు దీపింపదేని. 4

తే॥ ధరణివాఙ్మయమనెడి యాదర్శ మొంది
యాదిరాజవరేణ్య విఖ్యాతిబింబ
మప్పురుషుల యసాన్నిధ్యమందు నైత
మంతమందక యుంట స్వయముగఁ గనుము. 5

తే॥ బాగుగఁ బ్రయుక్తమైన శబ్దంబు కామ,
దోగ్ధ్రియా గోవనుచుఁ బల్కుదురు విబుధులు
తప్పుగఁ బ్రయుక్తమైన శబ్దము "ప్రయోక్త
పశు"వనెడి మాటఁ దెల్పుఁ బ్రపంచమునకు. 6

తే॥ కాన యెట్లుగనైనను గావ్యదోష
మల్పమేని నుపేక్షించు టనుచితంబు
చక్కని శరీరమేనియు నొక్క శ్విత్ర
ముండినన్ దుర్భగత్వంబు నొందుచుండు. 7

కం॥ ఇది దోషం బిది గుణమను
నది మనుజుఁ డెఱుంగఁ గలుగునా? శాస్త్రములం
జదువని చో; రూపంబుల
భిదలెఱుఁగఁగ నంధుఁడుం బ్రవీణుండగునే? 8

తే॥గీ॥ కానప్రజలకు వ్యుత్పత్తిగలుఁగఁగోరి
చిత్రమార్గములగు సుభాషితముల రచ
నావిధినిబంధనములనొనర్చినారు
వివిధకావ్యరహస్యకోవిదులు బుధులు. 9



## కావ్యలక్షణము.

కం॥ వారలు గావ్యమ్మనలకు శ
రీరంబిదియనుచుఁ దెలిపిరి యుపస్కృతులన్
బేరుకొనిరి తనువగుఁ బద
వారం బిష్టార్థముల వ్యవచ్ఛిన్నంబై. 10

## కావ్యభేదములు.

తే॥గీ॥ కావ్యమిది పద్యమనఁగను గద్యమనఁగ
మిశ్రమనఁగను ద్రివిధమై మెలఁగుచుండుఁ
బద్యమున నాల్గుపాదముల్ బరగుచుండు
వృత్తమన జాతియన నది ద్వివిధమగును. 11

* తే॥గీ॥ అవిశేషంబులెల్ల ఛందోవిచితియ
నంగఁ దగు గ్రంథమందుఁ జూపంగఁబడియెఁ
జాల గంభీరమౌ కావ్యజలధినీదఁ
దలఁచువారి కవ్విద్య పోతమగుచుండు 12

---

* పాఠాంతరము-అవిశేషంబులెల్ల ఛందోవిచితిని
ప్రోక్తమయ్యె నిదర్శనపూర్వకముగ

ఛందోవిచితియను పుస్తకములో సంస్కృతవృత్తలక్షణములు చెప్పఁబడె. తెలుఁగు వృత్తముల గణములనుగూడ దానఁ దెలియనగు.

*తే॥గీ॥ కులకముక్తక సంఘాతకోశములను
దాదృశంబగు పద్యవిస్తరముఁ గూడఁ
జెప్పనైతి నంగంబులై చెలగునవియు
నానచించెడి సర్గబంధమునయందు. 13

## మహాకావ్యము.

సీ. అవనిమహాకావ్యమనఁబడు సర్గబం
ధము. దానికిదె లక్షణమువచింతు
ఆశీస్స్వవస్తునిర్దేశ మాత్రణతియో
దానికిముఖముగాఁ దనరవలయు
నితిహాసకథనుండి యేర్పడినదిగాని
యుత్తమాశ్రితము వేఱొకటిగాని
కలితచతుర్వర్గ-ఫలము వృత్తమ్మువ
ర్ణ్యము చతురోదాత్తనాయకమ్ము

తే॥గీ॥ పురగిరిసరస్వదృతుచంద్రమోదినకృదు
దయరతోత్సవమధుపానతనయజనన

* కులకము-ఒకవాక్యముగ నన్వయించెడి యైదుపద్యములు.
ముక్తకము-అన్యశ్లోకాపేక్ష లేని యొకశ్లోకము.
కోశము-పరస్పరాపేక్ష లేనిపద్యసమూహము.
సంఘాతము-మేఘదూతమువలె ప్రత్యేకపరిసమాప్తార్థములైన పద్యములసమూహము.



వారికేళి వివాహోపవన వియోగ
యానమంత్ర దూతాజినాయకజయయుతి. 14

తే॥గీ॥ ఉక్తవస్తువర్ణనలతో నొప్పుచుండి
రసములను భావములను నిరంతరమయి
సంగృహీతముగాక యాశ్చర్యకర మ
హోజ్వలాలంకృతిస్ఫూర్తినొప్పవలయు. 15

తే॥గీ॥ శ్రవ్యవృత్తంబులగుచు సుసంధులగుచు
భిన్నవృత్తాంతములు నతివిస్తృతములు
నైన సర్గంబులంబొల్చి యఖిలలోక
రంజకంబగు కావ్యమాప్రళయవర్తి. 16

తే॥గీ॥ వీనిలో నెవ్వియేని లోపించినంతఁ
జెడదు కావ్యంబు పాత్రముల్ చేవగల్గి
కావ్యహృదయజ్ఞులౌ విచక్షణులమదికి
సంతసంబు నొసంగంగఁ జాలునేని. 17

తే॥గీ॥ నాయకగుణాళి మొదట వర్ణనమొనర్చి
యతఁడు దుష్టశాత్రవుల మహాపరాక్ర
మోద్ధతి నిరాకరించెనటంచు వర్ణ
నంబొనర్చుట ప్రకృతి సుందరపథంబు.

తే॥గీ॥ అరిజనులయును వంశవీర్యప్రతాప
ముఖ్యగుణముల వర్ణనమును బొనర్చి

వారిని జయించుటం జేసి ప్రకృతనాయ
కాతిశయముం జెప్పుటయు మాకభిమతంబు. 19

## గద్యకావ్యలక్షణము.

తే॥గీ॥ పాదములు లేమి గద్యమౌఁ బదచయంబు.
* కథయు నాఖ్యాయికయు నాఁగ గద్యము ద్వివి
ధంబు. నాయకుఁడొకఁడె వక్తయగునేనిఁ
దనరు నాఖ్యాయికాఖ్య గద్యమయసూక్తి. 20

తే॥గీ॥ నాయకుండె వక్తయగు నాఖ్యాయికలను
కథల నేతయుం బరుఁడు నాఖ్యాతయగును
మహితభూతార్థశంసియైమనెడి దీనఁ
బడయఁడెవఁడు నాత్మశ్లాఘవలనియఘము. 21

* తే॥గీ॥ సర్వభాషలచేతను సంస్కృతంబు
చేతనుంగూడ కథవిరచింపఁబడును
భూతభాషామయంబయి పొల్చు నద్భు
తార్థమౌ బృహత్కథయని యార్యులండ్రు. 22

---

* తెలుఁగులోనైత మిట్టివి యుండవచ్చునని దీనిఁ జేర్చినాను.

* ఇచట సంస్కృతమునుగూర్చి దండిచేఁ జేయఁబడిన విచారణ గ్రంథాంతమునఁ జేర్పఁబడినది.



## మిశ్రకావ్యలక్షణము.

తే॥గీ॥ నాటకాదులు మిశ్రంబులౌట వాని
విస్తరంబు మఱొక్కచోఁ బ్రస్తుతింతు
గద్యపద్యమయంబయి క్రాలుచుండుఁ
గబ్బమొకఁడు చంపూసమాఖ్యానమగుచు. 23

## దృశ్యశ్రవ్యభేదము.

* తే॥గీ॥ లాస్యమును ఛలితంబు శల్యయును మున్న
గాఁగలవి గల్గినన్ దృశ్యకావ్యములగు
శ్రవ్యకావ్యముల్ పెఱ'లంచునైతమిరుతె
అంగు లార్యులచేతఁ జెప్పంగఁబడియె. 24

## రీతులు.

తే॥గీ॥ అధికసూక్ష్మమైన యన్యోన్యభేదంబు
తోఁడ నుడులవెక్కు త్రోవలొప్పఁ
బ్రస్ఫుటాంతరముల వైదర్భగౌడీయ
పద్ధతులను జెప్పువాఁడ నేను. 25

## గుణములు.

తే॥గీ॥ అందు వైదర్భమార్గంబునందుఁ బ్రాణ
దశకమై పదిగుణములు దనరుచుండుఁ

---

లాస్యము—శృంగారరసయుక్తమైన స్త్రీనృత్యము
ఛలితము—పురుషనృత్యము
శల్య—ఫాలమున హస్తముంచి చేయునృత్యము

### గౌడరీతి.

ప్రాయికంబుగ వీని విపర్యయంబు
గాఢ[illegible]యందునఁ గానవచ్చు. 26

### గుణములనామములు.

తే॥గీ॥ జానుమీఱును శ్లేష ప్రసాద, సమత
లనియు మాధుర్యసౌకుమార్యంబులనియు
నాగుణంబు లర్థవ్యక్త్యుదారతలను
నవియు నోజస్సుకాంతి సమాధులనియు. 27

### శ్లేషగుణము.

తే॥గీ॥ శిథిలత నొకించుకేని స్పృశింపనిదయి
పరగుసూక్తి యల్పప్రాణవర్ణబహుళ
మగుచు శ్లేషగుణోజ్జ్వలంబగు. శిథిలము—
గాఢరీతి
'మాలతీ మాల లోలాళినీల' యనిన 28

తే॥గీ॥ కలవనుప్రాసమును బంధగౌరవంబు
నంచు నాదరింతురు గౌడులారచనను

---

పాఠాంతరము- తే॥గీ॥ మహిని శ్లేషప్రసాదసమతలు మధుర
త సుకుమారతార్థవ్యక్త్యుదారతలును
మఱియునోజస్సుకాంతి సమాధులనన
నాగుణంబులు పదియుఁ బొల్పారుచుండు.



### వైదర్భరీతి.

భ్రమరములచేత లంఘింపఁబడుచునుండు
మాలతియటన్న వైదర్భలాలితంబు. 29

### ప్రసాదగుణము.

తే॥గీ॥ ప్రబలతం జెందు నిందీవరద్యుతియగు
లక్ష్మమున లక్ష్మి మిగులఁ గలానిధికను
సుప్రసిద్ధార్థమఁ బ్రతీతిసుభగమునగు
సూక్తియందుఁ బ్రసాదంబు సొంపు నింపు. 30

### గౌడరీతి.

తే॥గీ॥ అంకము వళక్షుగుగము నాత్యర్జునాంబు
సంభవసదృక్షమనుచు నీసరణి నొడువ.
నాతిరూఢమయ్యు నభీష్టమగుచునుండు
గౌడులకిది వ్యుత్పన్నమై కాఠిలుకతన. 31

### సమత.

తే॥గీ॥ బంధములయందవిషమతా వాక్యమున స
మత్వమొప్పు. మృదుస్ఫుటమధ్యములు
బంధములు మృదుస్ఫుటమిశ్రవర్ణములను
గూర్చి రచియించుటం జేసి కొమరుమిగులు. 32

## మృదుసమత.

తే॥గీ॥ కోకిలాలాపవాచాలమై కవిసెడి
నన్నుమలయానిలకిశోరమన్న మృదువు

## స్ఫుటసమత.

అనిలముచ్చలచ్ఛీకరాచ్ఛాచ్ఛనిర్ఝ
రాంతరాంభఃకణోక్షితంబన స్ఫుటంబు. 33

## మధ్యసమత.

తే॥గీ॥ చందనవ్రణరౌద్రగంధి మందమలయ
మారుతంబని పచియింప మధ్యమమగు

## గౌడరీతి.

రుద్ధమద్ధైర్యుఁడగుచు మరుద్ధతకుఁడు
వనితల ముఖానిలములతో స్పర్ధఁబూనె. 34

తే॥గీ॥ ననుచునిట్లు వైషమ్యంబు నరయకర్థ
డంబరముల నలంకారడంబరముల
గాంతుసేయుచుఁ బౌరస్త్యకావ్యమార్గ
మత్యధికముగ నభివృద్ధినధిగమించె. 35

## మాధుర్యము.

తే॥గీ॥ రసయుతంబగు మధురంబు. రసముసూక్తు
లందునుఁగల వస్తువునను బొల్పారుచుండు



మధువుచే మధువ్రతముల మాడ్కి విబుధు
లలరుచుందు రిద్దానిచే నదియె రసము. 36

## శ్రుత్యనుప్రాసము.

తే॥గీ॥ పూర్వమువినంబడిన వర్ణములను బోలు
వర్ణములతోడ వినఁబడు పదచయమున
కమరు సన్నిధానంబు రసావహమయి
దానుమీఁదు ననుప్రాససహితమగుచు. 37

* తే॥గీ॥ లసదుదారయశోబ్ధి యిలాసురాప్తుఁ
డఖిలరాష్ట్రాధిపతి యితండవని రాజ్య
లక్ష్మిఁ జేపట్టుటాది యిలాతలమున
నొలసె ధర్మంబునకు సతతోత్సవంబు. 38

తే॥గీ॥ గౌడులాదరదృష్టితోఁ గనరు దీని
వారల కభీష్టమగు ననుప్రాసమెపుడు
సిదియనుప్రాసములకన్న నిష్టమగుచు
వఱలు వైదర్భులకునెల్లఁ బ్రాయికముగ. 39

---

| | | |
|---|---|---|
| * 1 పాదమున— | లసదు, లాసు | దంత్యములు. |
| | యశో, | తాలవ్యములు. |
| 2 పాదమున— | రాష్ట్రా | మూర్ధజములు |
| | జ్య | తాలవ్యములు. |
| 3 పాదమున— | లాతల | దంత్యములు. |
| 4 పాదమున— | లసెధ, సతతోత్స | దంత్యములు. |

గౌడరీతి-వృత్త్యనుప్రసము.

తే॥గీ॥ పాదములను బదంబుల వర్ణములకు
వఱలు నావృత్తి తగు ననుప్రాసమనఁగఁ
బ్రాగనుభవసంస్కారసంపాదకమయి
యవ్యవహితభావంబు పొల్పారెనేని. 40

*తే॥గీ॥ మొల్లగుత్తిపోలిక నెల్లఁ గొల్లగొనుచు
శారదనిశావతంసమౌ చంద్రునందు
లక్ష్మమింద్రనీలనిభంబు లలితమైన
కౌదమతుమ్మెద కొమరును గూర్చుచుండె. 41

తే॥గీ॥ మన్మనము మన్మథాక్రాంతతన్మనఁగని
దానివధియింపబూనెను దయ దొఱంగి
చారుతరరుచి నొప్పారు చంద్రబింబ
మంబరంబునఁ గాంచితే? యంబుజాక్షి! 42

తే॥గీ॥ అనతిదూరాంతరశ్రుతియగుచునుండి
యీయనుప్రాసమవ్వారి కిష్టమగును
పొసఁగ కందు రామాముఖాంభోజమునకు
జంద్రుఁడు సమానుఁడగునను సరణినుడులు. 43

* 1 పాదమున—ల్ల, ల్ల, ల్ల లి.
2 పాదమున—శా, శా, ంద్రు, ందు.
3 పాదమున—నీ, ని, ల, ల, ల, లి.
4 పాదమున—ద, ద, కొ, కొ.



*తే॥గీ॥ ఖరుఁడు స్మరుఁడయ్యెడిన్ మనఃకాంతుఁడు ఖలు
డయ్యెడిన్ వపుఃకోపకార్శ్యములు మిగిలె
మానమా!! చ్యుతమయ్యెఁ గామంబెసంగెఁ
గలిగె మోహంబు ప్రాణముల్ గదలిపోయె. 44

తే॥గీ॥ ఇట్టివాదిగఁ గల్లిన వెల్ల బంధ
మునకుఁ బారుష్యశైథిల్యములఁ దగుల్చుఁ
గావునన్ దాక్షిణాత్యులీకరణిఁ జేయ
నొప్పుకొనరనుప్రాసప్రయోగములను. 45

య మ క నిం ద.

తే॥గీ॥ వర్ణసంతతికావృత్తి వఱలెనేని
దానియమకంబటంచును దలఁచుచుంద్రు
కడుమనోహరమయ్యది కాదు కాన
పిదపదానివిధింతు సవిస్తరముగ. 46

గ్రా మ్య ని ర స న ము.

తే॥గీ॥ ఘోరంబుగ సర్వాలం
కారంబులు నర్థమందుఁ గలిగించురస

* దుఃఖక్షోభపరిదసుమ
నఃఖడ్గముఁదాల్చె ఖరమనఃప్రభవుఁడు చే
తఃఖేదకరుఁడు. ఖలుఁడు మ
నఃకాంతుఁ డనుచలనముగనంబడెనకటా!

స్ఫారతనై ర్వర్ణ దానీ
భారము నగ్రామ్యతయె ప్రబలముగఁ బూనుఁ 47

తే॥గీ॥ ఓముగుదరో! యేలానిన్
గామించుచున్ననన్ను గామింపవటం
చీమెయిఁ బలికిన నర్థగ
మైమేకొను గ్రామ్యదోష మతివిరసముగన్ 48

తే॥గీ॥ లోలాక్షి! కాముఁ డనుచం
డాలుఁడు నిష్కరుణుఁడయ్యె నాపై మిగులన్
మేలిది నీపయి మత్సర
శీలుఁడు గాఁడనిన రసము చిప్పిలుచుండుఁ 49

తే॥గీ॥ కలిగితీరు సభ్యేతర కథనమునను
శబ్దమందును గ్రామ్యదోషస్ఫురణము
రతిమహోత్సవ మధురవర్ణనములందు
యభనముఖ్యపదంబుల నతికిరేని 50

తే॥గీ॥ హేయమగుఁ బదసంధానవృత్తిచేతఁ
గాని వాక్యార్థమగుటచేఁగాని దుష్ప్ర
తీతినొనరించు గ్రామ్యంబ «దేలచెప్ప
*నీముగుద మునుజూపిన ప్రేముడి"యన 51

* యభ, మైథునే, అని ధాతుపాఠము



తే॥గీ॥ పురుషుండు వీర్యవంతుఁడు
ఖరముగఁ బ్రహారణమొనర్చి కడు బడలికఁ బెం
పఱివిశ్రమించెనన నో
ప్పరెవరయినఁ గూడ రెండుపద్ధతులందున్. 52

అనింద్యగ్రామ్యము.

తే॥గీ॥ భగిని భగవతి మొదలగు పదములెల్ల
యెడలనెల్లరసమ్మతిఁ బడయుచుండు
నిట్లుమాధుర్యమిది వచియింపఁబడియె
నింక సౌకుమార్యము వచియింపఁబడును. 53

సౌ కు మా ర్య ము.

తే॥గీ॥ పఱగెడిననిష్ఠురాక్షర ప్రాయములగు
మంచినుడికారముల సౌకుమార్యగుణము
సకలకోమలవర్ణ వాగ్జాలమందు
బంధశైథిల్యదోషంబు వర్జితంబు. 54

తే॥గీ॥ చక్రవాళముల్ గాఁగఁ బింఛముల విచ్చి
సుమధురంబగు గీతి కంఠములఁ జెలఁగ
నీలజీమూతమాలల కాలమందు
నృత్యములు. సేయుచుండు బర్హిణగణంబు 55

* "గుదమునుజూపిన" అని ధ్వనించిన గ్రామ్యమగును.

తే॥గీ॥ అర్థమా! యిందనూర్జితంబగుచునుండుఁ
గాకిలవెక్కుడుగా నలంకారములును
ఇదిరసజ్ఞుల శేముషి కెక్కుచుండు
సౌకుమార్యగుణంబు చెల్వాకతమున. 56

తే॥గీ॥ పరులు గూర్చుచుండెదరు దీప్తంబటంచుఁ
గష్టముగఁబల్కఁదగిన వాక్చయమునైన
క్షత్రపక్షంబు నృక్షుండు క్షణములోన
క్షయమొనర్చెనటంచు రూక్షంబుగాఁగ 57

## అర్థవ్యక్తి.

తే॥గీ॥ అర్థంబనేయమగుట యొ
యర్థవ్యక్తి యిలఁదీసె నసురాంతకుఁడ
త్యర్థఖురక్షుణ్ణభుజగ
సార్థాసృగ్లోహితమగుజలరాశినన్. 58

తే॥గీ॥ రక్తమైకానుపించు సంద్రంబునుండి
యవ్వసుధనుద్ధరించె మహావరాహ
మనుచు నింతయే నిర్దిష్టమయ్యె నేని
వ్యాళములశోణితంబు నేయమగుచుండు. 59

తే॥గీ॥ రెండుమార్గంబులందు నీదృశరచనను
శ్లేష్మమైనదటంచు వచింపరెవరు



శబ్దనియమముల్లంఘించు శాబ్దబోధ
మవనిమీఁద సమంజసం బగుట కలదె? 60

## ఔదార్యము.

తే॥గీ॥ ప్రకటితోత్కర్షమై యొకానొకగుణంబు
వాక్యమెయ్యది వచియింప వ్యక్తమగునో
అది యుదారత కాశ్రయంబగుచునుండు
తత్సనాథమై కావ్యపద్ధతి చెలంగు. 61

తే॥గీ॥ కృపణమైనట్టి యర్థుల దృష్టి యొక్క
పరిఁద్వదీయముఖముమీఁదఁ బడియెనేని
నయ్యవస్థతో నన్యుని యాననంబు
మరలఁ గాంచఁగఁ బోదు క్షమాకళత్ర! 62

తే॥గీ॥ ఇట్టులీవాక్యమునయందు నీవి పెంపు
గానఁబడుచుండెడిని సమగ్రంబుగాఁగ
నిట్టిపద్ధతిచేత నూహింపవలయు
నన్యములగు చోట్లను సమన్యాయముగను 63

తే॥గీ॥ శ్లాఘ్యమైన విశేషణజాల మొప్పఁ
గొందఱది యుదారంబనుచుందు రెట్టు
లన్న;-క్రీడాసరస్సు లీలాబ్జము కన
కాంగదంబన నివి యుదాహరణములగు. 64

## ఓ జో గు ణ ము.

తే॥గీ॥ సుబహుళసమాస రచన మోజోగుణంబు
గద్యమునకిది జీవమై కాలుచుండు
దాక్షిణాత్యేతరులకుఁ బద్యములనైత
మీయది యొకండె యగును బరాయణంబు. 65

తే॥గీ॥ గురువు లెక్కువై[illegible] గొలదియాట
లఘువు లెక్కువై[illegible]ఁ గొలఁదిగనుంట
సమములై రెండునుంట నోజస్సుచాల
రకములఁ దగు నాఖ్యాయికాదికములందు. 66

తే॥గీ॥ అస్తమస్తపర్యస్త సమస్త తిగ్మ
భానుభానుసంస్తరయాచు వారుణి యిదె
తరుణపీనస్తనస్థితాతామ్రకమ్ర
వస్త్రనాఁగ నితాంతంబు భాసిలెడిని. 67

తే॥గీ॥ పద్యములనైత మిట్లుగఁ బ్రాచ్యులెల్లఁ
గూర్చుచుండు రోజస్విసూక్తుల నిరతము
నితరులవ్యాకులంబయి హృద్యమయ్యె
నేని నోజోగుణంబందు రెట్టులనిన? 68

తే॥గీ॥ చారుతరపయోధరతటోత్సంగలగ్న
ఛరమసంఖ్యాతప్రభాంబరము తోఁడ



జానుమీఁఱువారుణి వేని మానసమును
జేయుకుండు ననంగవశీకృతముగ. 69

## కాం తి గు ణ ము.

తే॥గీ॥ లౌకికార్థానతిక్రాంతిలభ్యమగుచుఁ
గాంతిగుణము నిఖిలజగత్కాంతమగును
వార్తలను జెప్పునపుడది పఱగుచుండు
వర్ణనలయందునుం గనంబడుచునుండు. 70

తే॥గీ॥ పావనంబైన నిజపాదపాంసుపటలిఁ
బఱపి యేగృహములను భవాదృశులగు
సత్తపోనిధులెంతయు సత్కరింతు
రాగృహమ్ములెనుండు గృహంబులనిన. 71

తే॥గీ॥ ఏణలోచనరో! జృంభమాణమగుచు
నున్నయట్టి యీ వక్షోజయుగ్మమునకు
తావకీనభుజాలతాంతరమునందుఁ
జక్కగానుండుటకుఁ జోటుచాలదయ్యె. 72

తే॥గీ॥ ఇట్లు సంభావ్యమగునిదియే విశేష
వర్ణనముచేత సంస్కరింపఁగఁబడుచు
లోకయాత్రానువర్తనలోలమైన
యఖిలలోకమ్మునకుఁ గాంతమగుచునుండు. 73

గౌడరీతి.

తే॥గీ॥ మిగుల నారోపములతోడఁ దగియ లోక
సిద్ధమగుభంగిగను వివక్షింపఁబడిన
యర్థమున విదగ్ధులు మోదమందుచుంద
రితరులకు మోదకరముగా దది యెపుడును. 74

తే॥గీ॥ మీపాదరజముపడుటన్
బాపము రూపఱఁగ దేవభవనమువలె శ్లా
ఘాపాత్రిత మాగేహము
ప్రాపించెడి నీదినంబె యాదిగ నింకన్. 75

తే॥గీ॥ ఇవ్విధంబున నీస్తనజృంభణంబు
కాఁగలదటంచు నూహగల్గ నికతమునఁ
గమలగర్భుండు స్వల్పంబుగా నొనర్చె
నాకసంబును గమలదళాయతాక్షి! 76

తే॥గీ॥ దీని నత్యుక్తియందురు. దీని మిగుల
లాలనయొనర్చుచుందురు గౌడకవులు.
లాతిపద్ధతిఁ బూర్వప్రణీతమైన
మార్గమదియెంతయేని సమంజసంబు 77

సమాధిగుణము.

తే॥గీ॥ అన్యధర్మము లోకమర్యాద ననుస
రించి మఱియొకచోట సమంచితముగ



నాహితంబయ్యెనేని సమాధియనుచు
నెంచుచుందురు తజ్జ్ఞులదెట్టులనిన? 78

తే॥గీ॥ అంబుజంబుల్ నిమీలనంబందుచుండె
కైరవంబు లున్మేషముంగాంచుచుండె
ననుచు నేత్రక్రియాధ్యాస మమరుకతనఁ
దదభిధాయకములయి శబ్దములొదవెడి. 79

తే॥గీ॥ ఉమియుఁగక్కునటంచు నిట్లుండుపదము
లన్నియుఁ గౌణవృత్తివ్యపాశ్రయమున
నధికసుందరములగుచు నట్లుకాని
పక్షమునఁజేరెడిని గ్రామ్యకక్షలోన. 80

తే॥గీ॥ ఉష్ణరశ్మిమయూఖంబు లుమియుచుండు
నిప్పుతుంపురులను ద్రావి నీరజములు
రక్తరేణువుల్ గక్కవక్త్రములనుండి
మరలవెడలంగఁ గ్రక్కెడుచూడ్కినొప్పు. 81

తే॥గీ॥ ఇట్లువర్ణింప హృద్య. మహృద్యమగుచు
నెగటుగలిగించు వధువుమ్మివేసెననఁగ
వెక్కుధర్మంబు లధ్యాస మొక్కతఱి ర
హించుచుండుటయుంగలదెట్టు లనిన. 82

తే॥గీ॥ గర్భభరగౌరవాధికక్లాంతితోడ
స్తనితములతోడ జలధరసంతతులివి

పర్వతాధిత్యకోత్సంగభాగములను
మించుమించులతోఁ శయనించియుండె. 83

తే॥గీ॥ తనసఖియుత్సంగతలం
బున శయనించుటయు స్తనితమును గురుతయుఁగ్లాం
తినిమునుటయు గర్భిణులగు
వనితలధర్మములు పెక్కు వర్ణితములిట్ల. 84

తే॥గీ॥ క్షితిసమాధియటంచుఁ బ్రసిద్ధిగాంచి
వరలుగుణమిది కావ్యసర్వస్వమగుచు.
అట్టిదీనిని గవిసముదాయమెల్ల
ననుసరించుచునుండు నత్యాదరమున. 85

తే॥గీ॥ రెండుమార్గంబులిట్లు వేర్వేరనుండు
వానిలక్షణముల నిరూపణమువలన.
వానిలోభేదములు చెప్పఁబడుటయరిది
కనియయినవానియందెల్లఁ గలుగుకతన. 86

తే॥గీ॥ అరసిచూడ శ్రీ రేఖగుడాదులకును
దెలియఁబడు గొప్పభేదంబు తీపియందు
వానినెల్ల వేఱుగఁ జెప్పవలయుననిన
నలసరస్వతికైన శక్యంబుగాదు. 87

తే॥గీ॥ ప్రకృతిసిద్ధంబయగుచు నేర్పడు ప్రతిభయు
నమలినంబయి నమధికంబగు చదువును



గాఢమైయొప్పెడి యభియోగంబు నీను
కావ్యసంపద కగుచుండుఁ గారణంబు. 88

తే॥గీ॥ తగ గుణావహమగునద్భుతప్రతిభయుఁ
బూర్వవాసనయును లేకపోవుఁగాక
చదువుకొనియత్నమున నుపాసన సలిపిన
భారతియనుగ్రహంబును బడయు నరుఁడు. 89

తే॥గీ॥ ఏమఱకపూన్కిమైఁ గీర్తికాముకుండు
భారతియుపాసనము సల్పవలయునెపుడు
కవిత యనదైననుఁ విదగ్ధసభలందు
మెలఁగఁగల్గుఁబరిశ్రాంతి నలిపినతఁడు. 90

ప్రథమపరిచ్ఛేదము.

సమాప్తము.

శ్రీ

## ద్వితీయ పరిచ్ఛేదము.

### అలంకారలక్షణము.

తే॥గీ॥ కావ్యమందున శోభను గల్గఁజేయు
ధర్మములలంక్రియలని పెద్దలు వచింతు.
రిపుడును వికల్ప్యమానత నెనయునివి. యె
వండు సాకల్యముగఁజెప్ప వలఁతియగును? 1

తే॥గీ॥ అట్లయినఁజేయునదియేమి? యందురేమొ!
పూర్వులాచార్యులు వికల్పములకుఁ గల్గు
బీజమును జూపియుండి రాబీజమె పరి
సంస్కరింపంగఁబడఁగ మాజతన మిద్ది. 2

ఆ॥వె॥ వెనుకఁగూడ మార్గవిభజనం బొనరింపఁ
[illegible]లంక్రియలు లోకకొన్ని
ల[illegible]చెద లాతిసాధారణా
లంక్రి[illegible]య మింకమీఁద. 3

### అర్థాలంకారములు 35.

సీ॥ ఒప్పు స్వభావోక్తి యుపమయు రూపక
దీపకావృతులు నాక్షేపనామ
మర్థాంతరన్యాస మావ్యతిరేకంబు
నలవిభావనయు సమాస మతిశ



యోక్తి యుత్ప్రేక్షయు నొగి హేతుసూక్ష్మల
వక్రమప్రేయఆహ్వాయములును ర
సవదలంకార మూర్జస్వి పర్యాయోక్త
ము సమాహితోదాత్తములు నపహ్న
వము శ్లేషము విశేషవచనమ్మునర్క దుల్య
యోగితాలంకృతియును విరోధ
మప్రస్తుతప్రశంసాఽలంకరణమును
వ్యాజస్తుతి నిదర్శనాహ్వాయము స
హోక్తియుఁ బరివృత్తియును వాంఛితాశంస
నాత్మకమాశీస్సమాహ్వాయంబు
సంకీర్ణనామకాలంకారమును భావి
కాలంక్రియయనంగఁగ్రాలునదియు

తే॥గీ॥ ననుచు వాక్కులముప్పదిమైదలంక్రి
యలను బ్రాచీనకాలమునందునఁగల
సూరిశేఖరుల్ కావ్యశోభారహస్య
భేదపరిశీలనమునఁ జూపించినారు. 4

### స్వభావోక్తి.

తే॥గీ॥ బహ్వావస్థలవస్తురూపంబును నప
రోక్షముగ వివరింపంగ దక్షమగుచు
జాతినా స్వభావోక్తినా ఖ్యాతి గాంచి
యాద్యమా నలంకృతి పొలుపారుచుండు. 5

జాతిస్వభావోక్తి.

తే॥గీ॥ హరితకోమలపక్షంబులగుచుఁ దుండ
పఙ్క్తి యాతామ్రకుటిలమై భాసిలంగ
మెడలు మువ్వన్నెచాఱల మెఱయుచుండ
శుకములివి మంజులోక్తులై శోభిలెడిని. 6

క్రియాస్వభావోక్తి.

తే॥గీ॥ కన్నులాఘూర్ణితంబులై క్రాలఁగాఁ గ
లక్వణితగర్భమైన గళంబుతోడఁ
బ్రీతిఁ బారావతంబు పరిభ్రమించి
ప్రణయినిఁ ముద్దిడికొనె రిరంసమీఱ. 7

గుణస్వభావోక్తి.

తే॥గీ॥ అంగములయందు బద్ధరోమాంచమగుచుఁ
జిత్తమునయందు నిర్వృతిఁ జేయుచుండి
నయనయుగమున కామీలనంబుఁ గూర్చి
వర్తిలుచునుండెఁ బ్రేయసీస్పర్శ మహహ! 8

ద్రవ్యస్వభావోక్తి.

కం॥ గరళము గళమునఁ దనరఁగ
గరమందుఁ గపాల మొప్పఁగా శశధరశే
ఖరుఁడగు వృషధ్వజుం డిదె
యరుణస్నిగ్ధజటలఁ జెలువై పొడకట్టెన్. 9



తే॥గీ॥ తగును జాతిక్రియాగుణద్రవ్యముల స్వ
భావకథనంబు లిట్టివై ప్రాభవంబు
దీనికెల్ల శాస్త్రంబులఁ దేఁటరిల్లుఁ
గావ్యముల సైత మియ్యది కాంతమగును. 10

ఉపమ.

తే॥గీ॥ ఎవ్విధంబుననైన సాదృశ్యమెచట
నవగతంబగు నద్భుతమై కరంబు
నయ్యది యుపమనాఁగఁ జెల్వారుఁ దత్ప్ర
పంచము నిదర్శనములఁ జూపంగఁబడును. 11

ధర్మోపమ.

క॥ ముగుదరో! కమలాతామ్రం
బగు నీకరతలమటంచు నపరోక్షతఁ దు
ల్యగుణంబుఁ జూపుకతమున
నగుధర్మోపమయనంగ ఖ్యాత మది యిలన్. 12

వస్తూపమ.

తే॥గీ॥ వారిజాతంబువలె నీదువదన మొప్పు
నల్లకలువలవంటివి నయనములన
రహిఁ బ్రతీయమానైకధర్మంబగునది
ఖ్యాతివహియించు వస్తూపమాఖ్యఁ గల్గి. 13

### విపర్యాసోపమ.

తే॥గీ॥ నీదు నెమ్మొగముంబోలి నీరజాత
మయ్యె నన్నిద్రమంచు సామ్యంబు చెప్ప
నది ప్రసిద్ధివిపర్యాసమగుటవలన
ఖ్యాతమగు విపర్యాసోపమాఖ్యతోడ. 14

### అన్యోన్యోపమ.

తే॥గీ॥ నీదు నెమ్మొగముం బోలు నీరజమ్ము
నీరజమ్మును బోలెడి నీదుమోము
ననఁగ నొండొంటియతిశయమ్మును దెలుపుచు
నగుచునుండు నన్యోన్యోపమాభిధంబు. 15

### నియమోపమ.

తే॥గీ॥ నీరజాతంబుతోడనె నీదుమోము
బోలు నింక దేనితోడను బోలదనఁగ
నన్యసామ్యము వ్యావృత్తమయ్యెఁ గాన
ఖ్యాతమౌ నిది నియమోపమాఖ్య గలిగి. 16

### అనియమోపమ.

గీ॥ అనుకరించెడి నీమోము నంబుజంబు
సదృశమై దానియనుకృతి సలుపునట్టి
దితరమెదియైననుండిన నేమి? మాక
నంగ ననియమోపమనాఁదనర్పు నిద్ది. 17



### సముచ్చయోపమ.

తే॥గీ॥ నీదు నెమ్మొగ మొక్కకాన్తిగుణముననె
కాదు హ్లాదనక్రియఁ బోల్చుకతనఁగూడ
శశినిబోలెడి ననుచు నీసరణిఁ జెప్ప
నది సముచ్చయోపమయన నందమొసఁగు. 18

### అతిశయోపమ

క॥ నీయందేకన్పట్టెడి
నీయాస్యం బిందునిన్ గనెద మాకసమం
దీయదియే భేదము లే
దోయి యితర మనఁగ నతిశయోపమయొప్పున్. 19

### ఉత్ప్రేక్షితోపమ.

తే॥గీ॥ అమరె నాయందె యీకాంతయాస్యలక్ష్మి
యనెడి చంద్రునియీవికత్థనము లేల?
అది జలజమందునుం గననగుచునుండె
ననిన నుత్ప్రేక్షితోపమయగుచునుండు. 20

### అద్భుతోపమ.

తే॥గీ॥ పద్మమెయ్యదియైన విభ్రాంతనేత్ర
మైన నయ్యది తావకీనాస్యలక్ష్మి
నంగనరో! వహియించునటన్నఁ జెప్పఁ
బడెడి నియ్యది యద్భుతోపమయటంచు. 21

మోహోపమ.

క॥ నీమోము చంద్రుఁడనుకొని
నే మురుగుదరో! పరువు లిడుదు నీవదనముకై
యామిహిరకిరణుదిశకనఁ
గా మోహోపమ యటంచు గణుతింపఁదగున్. 22

సంశయోపమ.

తే॥గీ॥ భ్రమరములు లోన తిరిగెడి పద్మమొక్కొ!
అతిచపలలోచనమగు నీయాస్య మొక్కొ!
యనుచు డోలాయమానత నందె నాదు
డెందమున సంశయోపమ పొందుపడును. 23

నిర్ణయోపమ.

తే॥గీ॥ చంద్రనిగ్రాహ్యమైనట్టి సరసిజమున
కిందులజ్జాకరద్యుతి యెట్లుకలుగు?
గాన యియ్యది నీదుముఖంబె యనిన
నిర్ణయోపమ యన నిది నెగడుచుండు. 24

శ్లేషోపమ.

తే॥గీ॥ శశిగకిరణప్రతిస్పర్ధి శ్రీయుతంబు
సురభిగంధి నీ నెమ్మోము సరసిజంబు
వంటిదనిన శ్లేషోపమాహ్వయమగునిది
యనుచుస్మరియించినారు కావ్యవిదులెల్ల 25

సమానోపమ

తే॥గీ॥ అయ్యెడి సరూపశబ్దవాచ్యమగుచుండు
నది సమానోపమాఖ్యానమున్వితంబు
బాలఁబోలి యాయుద్యానమాలఁగ్రాలు
సాలకాననశోభినసైయు లలి నన. 26

నిందోపమ.

తే॥గీ॥ బహురజస్కంబు పద్మంబు, పద్మవైరి
క్షయయుతుండయియుండుఁ. దత్సమమయియును
నీకొమరుమీఱు మోము సోత్సేకమగున
నంగ నిందోపమయనం జెలంగునిద్ది. 27

ప్రశంసోపమ.

తే॥గీ॥ వనజజుని జన్మభూమియా పద్మమనఁగ
నీశ్వరుని నెత్తిమీఁదివాఁడిందుఁడనఁగ
వారిరువురు సములు నీదువక్త్రమునక
నం బ్రశంసోపమయనం దనరెడి నిద్ది. 28

ఆచిఖ్యాసోపమ.

తే॥గీ॥ నీదుమోము హిమాంశుసన్నిభమటంచు
నస్మదాత్మ యాచిఖ్యాసు వగుచునుండె
నెఱనుగానీ గుణంబుగానీ యనంగ
నొప్పుచుండు నాచిఖ్యాసనోపమయన. 29

## విరోధోపమ.

తే॥గీ॥ అల్లశతపత్త్రమునకు నీయాస్యమునకు 29
నాశరచ్చంద్రమునకు నన్యోన్యవైర
మొప్పుచుండెడి నను నిట్టి సూక్తులందు
శోభిలెడిని విరోధోపమాభిధంబు. 30

## నిషేధోపమ.

తే॥గీ॥ నీమొగము నెదిరింపంగ నీరజారి
కెప్పుడును శక్తిగల్గద దేల యనఁగ
నాతఁడు కళఙ్కి జడత యొప్పగు నతని
కన నిషేధోపమ యనుచుఁ గావ్యజ్ఞు లంద్రు. 31

## చటూపమ.

తే॥గీ॥ మృగవిలోచనాఙ్కంబు నీమోము శశి మృ
గంబె యంకంబుగాఁగలఁడంబుజాక్షి!
ఐననీయాస్యమునకు సమానుఁజే య
ధికుఁడు గాఁడనఁగఁ జటూపమకు గుఱియగు. 31

## తత్త్వకథనోపమ.

తే॥గీ॥ పంకజముగాదు మోమిది భ్రమరములివి
కావు నేత్రంబులని పోలికను గరంబు
స్పష్టముగఁ జెప్పుచుండుటవలనుపడినఁ
దత్త్వకథనోపమయనంగఁ దనరుచుండు. 32



## అసాధారణోపమ.

తే॥ గీ॥ అమృతకిరణాబ్జముల శోభ నతిశయించి
తావకీనమైనట్టి సుందరవదనము
తానుతనతోడ నే సమంబై నెగడెడి
నన నసాధారణోపమ యగుమన్నుండు. 33

## అభూతోపమ.

తే॥ గీ॥ ఒక్కచోఁ [illegible]గాఁ జేసి యుంచఁబడిన
నిఖిల నీరజపఙ్క్తిలోని నిగ్గువోలె
నీదు నెమ్మొగమెంతయు నెగడెడినన
నది యభూతోపమగఁ దెలియంగఁబడును. 34

## అసంభావితోపమ.

తే॥ గీ॥ చంద్రబింబమునుండి విషంబుపగిది
చందనద్రవమునసుండి జ్వలనమువలె
వచ్చుచుండె నీవక్త్రంబువలనఁ బరుష
వచనమన నసంభావితోపమ యనఁబడు. 35

## బహూపమ.

తే॥ గీ॥ చందనోదక చంద్రాంశు చంద్రకాంత
ముఖ్యవస్తు శీతలమయి పొల్చు నీదు
స్పర్శమన నతిశయంబుఁ దెల్పంగఁ గలిగి
యిది బహూపమ యనఁగఁ బేరెన్నికఁగను 36

## విక్రియోపమ.

తే॥ గీ॥ అలరుఁ జంద్రబింబోత్కీర్ణమైనయట్లు
పద్మగర్భోద్ధృతంబైన పగిది మగువ!
నీదు నెమ్మోమటంచు వర్ణింపఁబడిన
నొప్పుచుండు నియ్యది విక్రియోపమయన. 37

## మాలోపమ

తే॥ గీ॥ భానునందాతపమువలె భాస్కరుండ
హస్సునన్ బలె వాసరం బాకసంబు
నందునున్ బలె లక్ష్మి నీయందునించె
విక్రమమున మాలోపమ విదితమగును. 38

## వాక్యార్థోపమ.

క॥ ఒక వాక్యార్థము దానిం
గొక వాక్యార్థమ్ముతోన యుపమితమగుచోఁ
బ్రకటము వాక్యార్థోపమ
యొకవాచకమునఁ దద్బహుత్వమునొప్పన్. 39

## ఏకవాచకవాక్యార్థోపమ.

తే॥ గీ॥ తరళనయన మావిర్భవద్దంతకాంతి
మహితము త్వదాననంబు భ్రమద్భ్రమరవి
భాసి యగుచుండి యాలక్ష్యకేసరముగు
నంబుజాతంబు పగిదిఁ బొల్పారుచుండు. 40



## బహువాచకవాక్యార్థోపమ.

తే॥ గీ॥ నళినివంటి యాతన్వంగి నళినసదృశ
మైన యాననమును దేఁటియట్లు నేను
సాదరతఁ గ్రోలి క్రోలి యాహ్లాదమయసు
ధాబ్ధివీచికలం దోలలాడినాడ. 41

## ప్రతివస్తూపమ.

తే॥ గీ॥ వస్తువును నొక్కదాని నుపన్యసించి
దానితో సధర్మమ్మగు దానిఁ జెప్పఁ
గలుగు సామ్యప్రతీతి. యక్కారణమున
మహితమగుఁ బ్రతివస్తూపమ యెటులనిన. 42

తే॥ గీ॥ నేఁడునున్ జాయమానులౌ నృపులలోన
నొకఁడు నుండడు నీయట్టి దొడయఁశీలను
బారిజాతంబునకు సరిపాదపంబు
రెండవది లేదకాదె? యీపృథివిమీఁద. 43

## తుల్యయోగోపమ.

తే॥ గీ॥ ఒక్కపనిని జేయుటయందు నుత్తమునకు
హీను~~తోడ~~నకును సామ్యము వచియించుట యిది
యగును దుల్యయోగోపమ యనుచుఁ బెద్ద
లెల్ల నొక్కి వక్కాణించి రెట్టులనిన. 44

తే॥ గీ॥ స్వర్గరక్షణ జాగ్రత్త వాసవునిది
నీది భూచక్రరక్షావినిద్రశక్తి
నావలేపుల నసురుల నతఁడు గెడపు
నీవును నగర్వులౌ రిపున్నృపుల నడఁతు. 45

హే తూ ప మ.

తే॥ గీ చంద్రునిం గాంతిచేత భాస్కరుని దేజు
చేత సంద్రంబు ధైర్యంబు చేత నోలి
నీవనుకరించుచుంటివి నృప! యననిది
యనుమతంబయ్యె హేతూపమాఖ్యతోడ. 46

ఉ ప మా దో ష ని ర స న ము.

తే॥ గీ॥ భిన్నలింగత వచనంబు భిన్నమగుట
హీనతయు నధికతయును న్యూనత నిడ
లేవుపమ కయ్యది సుమనోభావవీథి
కెక్కఁ గలిగి యుద్వేగంబు నీయదేని. 47

తే॥ గీ॥ షండు డీతండు స్త్రీవలెఁ జనుచునుండె
నీయశము పురుషువలె వచియించుచుండె
నితఁడు ప్రాణములవలె నా కిష్టుఁ డగును
విద్య యార్జింపఁబడియెను విత్తము బలె. 48

తే॥ గీ॥ దేవతాసార్వభౌముండు దేజరిల్లు
నీవలెన్ ధరణీరమణీప్రియకర!



యుర్వి నేత తేజంబున నుష్ణభాను.
కత్త్య నారోహణము సేయఁ గలిగి యుండు. 49

తే॥ గీ॥ ఇట్టు లీదృక్ప్రయోగంబు లెల్ల సుభగ
భావముం గోలుపోకయె వఱలు నెపుడుఁ
గలిగితేని నుద్వేగంబు కావ్యవిదుల
యుల్లములకు నొక్కొక్కప్రయోగమందు. 50

ఉ ప మా దో ష స్థా న ము లు.

తే॥ గీ॥ అమృతకిరణుఁడు ధవళుండు హంసివలెను
విమలము సరస్సులుం బోలె విష్ణుపదము
కుక్కవలెనుండు స్వామిభక్తుఁ డగువాఁడు
మిణుగుఱుపురువు వెలుఁగొందు మిహిరుఁ బోలి. 51

తే॥ గీ॥ ఉజ్జగించెద రిట్టివి యుచితవిదులు
దాని కారణముం గావ్యతత్త్వవిదులు
శేముషీ స్వాయమముగ విమర్శింపవలయు
గుణము దోషమ్మునుం గనుంగొనుటకొఱకు. 52

సీ. మాదిరి కైవడి మాడ్కి పగిది పోల్కి
తెఱఁగున విధమున తీరున క్రియ
గతి భాతి చందముగా రీతి రహి చాయ
రేవ కరణి జాడ రీవి డంబు
వలెనట్టు లటు లట్లు బలె పోలె వరుసను
ఖోటి వంటి యొరయు పోని యట్టి

పోలు మున్నగు శబ్దములు సరి ప్రతి యుద్ది
యైన జోడు పోటియు నీడు సూడు
సవతు తరము దీటు సాటువ పాటియు
పురు డచ్చునుజ్జి సరిపోవును సరి
తూఁగుచు నుండు వంతులకు వచ్చుచునుండు
ప్రతి మాఱు తరబడి బదులు సాటి
నిభ సన్నిభ సమాన నీకాశ సంకాశ
తుల్య ప్రతీకాశ తులిత సదృశ
సంవాది సమ్మిత సమ సదృక్ష ప్రతి
పక్ష సపక్ష సలక్షణోప
మోపమితాభ సరూప సజాతీయ
వైరి సవర్ణానువాది ప్రఖ్య
ప్రతినిధి ప్రతిబింబ ప్రత్యనీక ప్రతి
ద్వంద్వి ప్రతిచ్ఛంద పదములు ప్రతి
రూపపదం బనురూపపదంబున
న్యూనార్థకపదసమూహ దేశ్య
కల్ప దేశీయాదికప్రత్యయంబులు
నజ్ఞానాదిశబ్దాళియందు
వెలయుచుండెడి బహువ్రీహిసమాసంబు
స్పర్ధఁబూనె జయించె వైరమూనె
ద్రోహమొనర్చె నాక్రోశించె నెదిరించె
గర్జించెఁ బీడించె గర్హనలిపె



నవ్వె నసూయగనంబఱిచెను సంధి
చేసె సీసువహించెఁ జిన్నచూపు
చూచె విడంబించె శోభగొల్లగొనియె
దాని సౌభాగ్యసంతతి హరించె
గీ. దానితో విరోధించెను దానితోడఁ
తులను సరితూఁగెఁ దత్పదవులఁ బద మిడె
దదనుబంధి తచ్ఛీలంబు దానిననుక
రించెననునిట్టి నుడులు సదృశతఁ దెల్పు. 53

ఉపమాచక్రము సమాప్తము.

---

## రూపకాలంకారము.

గీ॥ భేదమ్ము తిరోహితంబైనఁ బేర్కొనియెద
రుపమనే రూపకంబని సూక్తివిదులు

### సమస్తరూపకము.

తద్విధం బెట్టులనఁ గేలుదమ్మి బాహు
వల్లరి మనోజ్ఞమాపాదపల్లవంబు. 54

### వ్యస్తరూపకము.

ఆ॥ వ్రేళ్ళు చిపురు లయ్యె. గోళ్లకాంతులు పూవు
లయ్యె. బాహువులును నయ్యె లతలు
ఓవసంతలక్ష్మి! నీవు మాకన్నుల
యెదుటఁ దిరుగుచుంటి వీదృశముగ. 55

గీ॥ వ్యస్తరూపక మిట్లిది యగు. సమస్త
రూపకం బది పూర్వోక్తరూప మగును
రూఢిఁగను సమస్తవ్యస్తరూపకమగు
నాస్యచంద్రునిస్మితము చంద్రాతపమున 56

సకలరూపకము.

గీ॥ రాజదగుణాంగుళీదళరాజియుతము
నఖమరీచి కేసర మిలానాథ! నీదు
పాదపంకజ మిది ధరింపంబడియెడి
క్షితితలేంద్రులచే నిజశిరములందు 57

గీ॥ అంగుళులుమున్నయినవానియందు దళత
మున్నయినవియుఁ బదమునఁ బుష్కరతయు
నోలి నారోపితములుగా నుచితమైన
పదముఁ జేర్చుట సకలరూపకమగునిది. 58

అవయవరూపకము.

గీ॥ అధరపల్లవస్ఫురణసమన్వితంబు
తావకీనాననంబు ముక్తాద్యుతులంబు
వఱలు ఘర్మాంబుబిందుమంజరులఁ దాల్చెఁ
గారణ మ్మేమియుం జండి! కానఁబడదు 59

గీ॥ స్వేదజలమును మంజరిఁ జేసి కెంపు
మోవిఁ బల్లవమును జేసి మోమవయవి



యన్యథా చేయఁబడదయ్యె నట్లగుటను
రూఢ మగు నిది యవయవరూపకమన. 60

అవయవిరూపకము.

గీ॥ ~~ఈముఖాంబుజ~~ [మొగముదమ్మి] మాలోహితేక్షణంబు
వల్గితభ్రూవిలాసవిభాసురంబు
నిర్గళద్ఘర్మజాలంబు నిర్ణయముగఁ
బ్రకటిత మొనర్చెడిన్ మదావస్థ నిపుడు. 61

తే॥గీ॥ అవికృతములుగఁ జేసి ముఖాబ్జములను
నెమ్మొగమ్మును జేసెను నీరజముగ
నిచ్చటన్. గావునన్ బచియింతురిదీని
గావ్యవిదు లవయవిరూపకంబటంచు. 62

ఏకాంగరూపకము.

తే॥గీ॥ రక్తనేత్రోత్పల మనోహరంబు మద
పాటలకపోలమైన నీవదనమట్టి
ముగ్ధజనుని వీనినిగూడ మోహనాంగి!
మార్చివైచెఁ బూర్తిగ రాగమయునిగాఁగ. 63

కం॥ ఏకాంగరూపకంబిది
యాకరణిన్ ద్విప్రభృతుల నేనంగములన్
వాకొందురు రూపించి. భి
దాకరములు నగు నయుక్తతాయుక్తతలన్ 64

యుక్తరూపకము.

తే॥గీ॥ మందహాసప్రసూన సమంజసంబు
చంచలవిలోచన భ్రమ రాంచితంబు
ఘటనమెసఁగ సంగతి సుమభ్రమరములకు
రూఢమగుఁ గాన తగు యుక్తరూపకంబు. 65

అయుక్తరూపకము.

గీ॥ ఆర్ద్రమందహాసజ్యోత్స్నమగుచు స్నిగ్ధ
నయననీరజమైన యాననమిదియన
వెన్నెలకుఁదమ్ములకయోగమున్నకతన
నిది యయుక్తరూపకమనియెంచఁ బడును. 66

విషమరూపకము.

గీ॥ అర్హరూపణముండుట నర్హములకు
రూపణమరూపణమ్మును జూపఁబడుట
విషమరూపకమనఁగను వెలయుచుండు
లలితమై యిదియెట్లు చెలంగుననిన 67

గీ॥ పుష్పబాణుండు నర్తితభ్రూలతమయి
పొల్పుఁగని మదరక్తకపోలమైన
త్వన్ముఖేందుబింబముచే భువనములెల్ల
సారసాక్షిరో! మర్దింపఁజాలియుండు 68



సవిశేషణరూపకము.

గీ॥ శిరమునన్ జాహ్నవీజలాంబరము వఱల
ననురథయూథము దొలంగిన యమరవరుల
సమ్మదోత్సవధ్వజమయి జానుమీఱి
యతిసముత్కృష్టమగుచుండు హరిచరణము 69

తే॥గీ॥ సురుచిరవిశేషణాఢ్యమై పరిఢవిల్లు
నిట్టి కేతువు రూపంబిదెద్ది కలదో
అది పదంబుల నర్పితంబాటఁ జేసి
రూఢమగు సవిశేషణరూపకంబు 70

విరుద్ధరూపకము.

తే॥గీ॥ తోయజంబుల ముకుళింపఁజేయ లేఁడు
నభమున వగాహనంబు నొనర్ప లేఁడు
త్వన్ముఖేన్దుండు మామకప్రాణహరణ
మందుమాత్రమె సునిపుణుండగుచు నుండె. 71

తే॥గీ॥ శీతకిరణుని పనులను జేయమియును
బెఱపనిన్ జేయుటయును జూపింపఁబడియె
దీనియందటు గావున దీని బుధులు
పలుకుచుందురి విరుద్ధరూపక మటంచు 72

హేతురూపకము.

తే॥గీ॥ వార్ధివైతి గంభీర భావంబుచేత
గౌరవముచేత నైతివి తొన్నధరంబ

వెల్లలోకులు గోరిన విచ్చుచుంటి
నెగడుచుంటివి కల్పావనీజమగుచు 73

తే॥గీ॥ ఇచట గంభీరతాదిక హేతువులను
వార్ధిగా గిరిగాఁ గల్పపాదపముగఁ
జేయఁబడియె నొక్కఁడు. దానఁ జేసి యిద్ది
హేతురూపకమని వచియింపఁబడియె. 74

శ్లిష్టరూపకము.

తే॥గీ॥ సకియరో! భ్రమరప్రార్థ్యసౌరభమయి
రాజహంసోపభోగార్హమై జగమున
నీదు వదనాంబుజంబు వన్నెఁగనె ననఁగ
శ్లిష్టరూపక మియ్యది చెలఁగుచుండు. 75

ఉపమారూపక వ్యతిరేకరూపకముల లక్షణములు.

తే॥గీ॥ ఇరువిధమున సాధర్మ్యవైధర్మ్యములవి
గౌణముఖ్యమ్ములకు నొగిఁ గానఁబడిన
ఖ్యాతిఁగను నుపమారూపకంబన వ్యతి
రేకరూపకమన నొలి రెండెటులన. 76

ఉపమారూపకము.

తే॥గీ॥ ఈముఖేందుండు మోదముచే నెత్తిపడి శ
శాంకునుదయసమయరాగ సంకలితుని



మఱిక యెదిరించి గర్జించుచుండె ననఁగ
రూఢిగనుచుండెడి నుపమారూపకంబు. 77

వ్యతిరేకరూపకము.

తే॥గీ॥ కువలయాప్తుని వేలుపుల్ గ్రోలుచుండు
తావకముఖేందునిన్ నేను త్రావుచుందు
నైన నతఁడెప్డు నసమగ్రుఁడౌ నితండు
మసలు నెప్పుడు నాపూర్ణమండలుఁ డయి. 78

ఆక్షేపరూపకము.

తే॥గీ॥ పడతి! యిట్టులన్యోపతాపంబు సేయు
నీదు ముఖచంద్రమునకు సంవాది కాదు
సుమ్ము చంద్రత్వ మని చెప్పుచోట నన్వ
యించి యాక్షేపరూపకం బంచిత మగు. 79

సమాధానరూపకము.

తే॥గీ॥ చణ్డిరో! తావకీనాస్యశశిసహిత మొ
కించుకయు దయలేక దహించు నన్ను
నాదు దురదృష్టమే కారణం బనంగ
నది సమాధానరూపకంబగుచు నుండు. 80

రూపకరూపకము.

తే॥గీ॥ ఈముఖాబ్జరంగమునందు నృత్యమును బొ
నర్చుచుండెడి భ్రూలతానర్తకి యిదె

లీలగా నని వర్ణింపఁ గ్రాలుచుండు
రుచిర మగుచుండి రూపకరూపకమ్ము. 81

తత్త్వాపహ్నవరూపకము.

తే॥గీ॥ నీదు నెమ్మొగమిది కాదు. నీరజమిది
కన్నులియ్యవి కావు భృంగంబులివ్వి
కేసరమ్ములే సుమ్మివి కీరవాణి!
తావకీనదంతప్రభల్ కావు కావు. 82

తే॥గీ॥ వదనతాముఖ్యధర్మనివర్తనం బొ
నర్చి పద్మాదులుగ రూపణంబుఁ జేసెఁ
గాన ప్రోద్భావితగుణప్రకర్ష మగుచుఁ
గ్రాలుఁ దత్త్వనిహ్నవరూపకంబన నిది: 83

తే॥గీ॥ రూపకోపమల వికల్పరూపములకు
మేఱలేనికతమ్మున మేము దిక్ప్ర
దర్శనముఁ జేసితిమి. కాన తద్విదులొగి
నూహసేయంగవలయు ననుక్తములను. 84

రూపకచక్రము ముగిసెను.

---

దీపకాలంకారము,

తే॥గీ॥ తగఁగ జాతిక్రియాగుణద్రవ్యవాచి
శబ్దమొకఁడొక్కచో నుండి సకలవాక్య



ములకు నుపచరించిన నది బుధులు చెప్పు
చుండు దీపక, మది యెట్టులుండుననిన 85

ఆదిజాతిదీపకము.

తే॥గీ॥ దక్షిణసమీరణుండు సుతారముగను
లతల జీర్ణపర్ణములను లాగుచుండె
వాఁడె యువతాంగుల మానభంజనమ్ము
సలుపఁగా నెంతయేనియుఁ జాలియుండె. 86

ఆదిక్రియాదిపకము.

తే॥గీ॥ మసలుచున్నవి తావకమదగజములు
వారిధిచతుష్కవేలోపవనములందు
కుందరుచులు నీగుణములుగూడఁ జక్ర
వాళభూమీధర నికుంజపాళియందు. 87

ఆదిగుణదీపకము.

తే॥గీ॥ శ్యామలములయ్యె సర్వదిశాంతరములు
ప్రావృషేణ్యపయోధరపటలిచేత
నేలలున్ సుకుమారతాశాలినూత్న
శాద్వలావలీసుషమాప్రసరముచేత. 88

ఆదిద్రవ్యదీపకము.

ఆ॥ విష్ణుమూర్తిచేత విక్రమాఢ్యతచేత
పూర్వదేవతల విభూతులెల్ల

నెటకొ చేర్పఁబడియె. నెచ్చటినుండియో
దేవతర్ధులెల్లఁ దేఁబడియె. 89

తే॥గీ॥ ఇట్టులాదిదీపకము లుదీరితంబు
లీపగిది మధ్యమందునునిట్టులే చి
వరను వాక్యములందు నవ్వానిఁజూపు
వాఁడఁగొన్నిటి నవియెట్లువఱలుననిన 90

మధ్యజాతిదీపకము.

తే॥గీ॥ నిచుళపాదపముల క్రింద నృత్యమాడు
పాడుచుండు సంగీతంబు బర్హిణములు
సమ్మదాశ్రుగర్భములౌచు జానుమీఁదు
కన్నులఁబరఁగోదములమీఁదఁ గట్టివేయు 91

మధ్యక్రియాదీపకము.

తే॥గీ॥ గంధవాహంబు మాంద్యసంగతము కార
మమృతరశ్మి దవానలం బగుచునుండె
మలయజమలందునప్పుడమ్మలయజంబు
పైఁబడుట శస్త్రపాతంబు పథికతతికి. 92

అంతజాతిదీపకము.

తే॥గీ॥ అంబుదంబుల్ వెడలఁగ్రక్కినట్టి జలము
ఇండ్లముందఱఁ దిరుగు బర్హిణనివహము



చంచలంబు తటిల్లతాసంచయమును
పుష్పబాణునకుండెడి మూలబలము. 93

అంతక్రియాదీపకము.

తే॥గీ॥ వల్లకల్వ నీచేతఁ గర్ణంబునందు
స్మరునిచేత వస్త్రము శరాసనమునందు
చాపుమీఁదను నాచేత సైతము మతి
యొక్కపరి మూఁడునియ్యవి యుంచఁబడియె. 94

మాలాదీపకము.

తే॥గీ॥ విశదపక్షంబు విధునకు వృద్ధినొసఁగుఁ
బంచశరున కాశశియు నప్పంచశరుఁడు
రాగమునకును రాగంబు రక్తులైన
తరుణుల రతోత్సవశ్రీవిధానములకు. 95

తే॥గీ॥ ఆదిదీపకము నిది యైనఁగాని
పూర్వపూర్వవ్యపేక్షచేఁ బోలుపుమీఁదు
వాక్యమాల ప్రయోగింపఁబడియెఁగాన
సమ్మతమ్మ మాలాదీపకమ్మనాఁగ. 96

విరుద్ధార్థదీపకము

తే॥గీ॥ పుష్పచాపున కవలేపమును గరంబ
వర్ధిలం జేయుచుండెసి వారిదములు

ఘర్మమునకును దగ్గింపఁ గలిగియుండు
గంధవాహవిధూతశీకరభరములు 97

తే॥గీ॥ వారిదపదము నవలేపపదముఁ గూడఁ
నొకటియొకదానికి సరిపడక మెలంగు
క్రియలతోఁడ సంయుక్తంబు లయినకతన
దీని పేరు విరుద్ధార్థదీపకంబు 98

ఏకార్థదీపకము.

తే॥గీ॥ ఆశల విశాలభావంబు నపహరించు
రిక్కల సమూహముల నెల్ల మ్రింగివేయు
నాదుప్రాణములంగొను ♦నీదినమున
వ్యాపకంబులు ♦యీపయోవాహమాల. 99

తే॥గీ॥ పెక్కుగు పదంబుల ప్రయుక్తి నొక్క క్రియయె
వివధరావళి కిచట దీపించుచుండెఁ
గాన యేకార్థదీపకాఖ్యను వహించి
యియ్యది విరాజిలును సూక్తి బృందమందు 100

శ్లిష్టార్థదీపకము.

తే॥గీ॥ హృద్యగంధవహంబులై యెంతయేని
తుంగములు తమాలాసితద్యుతియుతములు
మేఘములు నభమందు ♦భ్రమించుచుండె
ధాత్రియందు సయిత మదమాతంగఘటములు 101



తే॥గీ॥ ధర్మములచే నభిన్నతఁ దాల్చినట్టి
జలధరమాలికను మతంగజంబులకును
భ్రమణమున నెసఁబాధంబు పఱలుచుండె
నీపగిదినుంట శ్లిష్టార్థదీపకమిది. 102

తే॥గీ॥ ఇవ్విధంబున నే బుధులెఱుఁగవలయు
దీపకంబునయందు వర్తిల్లు నట్టి
మిగిలిన వికల్పములనెల్ల మృదుళసరస
సుందరార్థ సంస్కృతకవిసూక్తులందు. 103

దీపకచక్రము సమాప్తము.

---

ఆవృత్త్యలంకారము.

తే॥గీ॥ సమ్మతంబగు దీపకస్థానమందు
పొంకమైన పదావృత్త్యలంకరణము
లలితమైన యర్థావృత్త్యలంక్రియయును
లసితమౌ నుభయావృత్త్యలంకృతియును. 104

పదావృత్తి.

తే॥గీ॥ ♦విరియుచుండెఁ గడిమిపూలు ♦విచ్చుచుండెఁ
గడు మనోజ్ఞములై తెల్ల కొడిసెపూలు
కందళుల్ ♦వికసించెడి నందముగను
ఏఱుమద్దిమొగ్గలును ♦విప్పారుచుండె. 105

### అర్థావృత్తి

తే॥గీ॥ అంబుదంబు లుత్కణ్ఠాభావంబుఁ గూర్చె
శ్రేణిగట్టి శిఖావళిబృందమునకుఁ
బ్రసవశరుఁడు నుత్కణ్ఠాభావంబుఁ గూర్చె
నెల్ల యువనివహంబుల హృదయములను. 106

### ఉభయావృత్తి.

ఆ॥వె॥ విశ్వమును జయించి విహరించుచుంటి శు
ద్ధాంతసతులతోడ నవని నీవు
విబుధలోకమందు విహరించుచుండి ర
చ్చరలతోడ నీదు శత్రునృపులు. 107

### ఆవృత్తిచక్రము.

### ఆక్షేపాలంకారము.

తే॥గీ॥ అగు నిషేధోక్తి యాక్షేప, మది త్రివిధము
మూఁడు కాలముల నిషేధ్యముల నెనయుట
మఱియు నాక్షేప్యభేదముల్ పరిమితములు
కావు కాన దీనికి దుది గానఁబడదు. 108

### వృత్తాక్షేపము.

తే॥గీ॥ ఐదు పూలబాణాల ననంగుఁడు జగ
మంతయు జయించె ననుట భావ్యంబు కాదు



కాదని తలంచుటయును యుక్తంబు కాదు
వస్తుశక్తు లద్భుతములై వఱలుచుండు. 109

తే॥గీ॥ అంగజజయం బసంభవం బనెడు బుద్ధి
వర్తిలినయది యే హేతుబలమువలనఁ
గాదనంబడుచుండెడిఁ గాన యిట్టి
దవనిఁ జెల్లు వృత్తాక్షేప మనెడి పేర. 110

### వర్తమానాక్షేపము.

క॥ ఓకలభాషిణి! కువలయ
మే కతమునఁ జెవి నిడియెద? వెంచెదవ్రేకో!
నీ కడకంటివిలోకన
మీకృత్యంబునకు శక్తిహీనంబనుచున్ 111

తే॥గీ॥ నల్లకల్వను గర్ణంబునం దిడికొను
చుండఁగనె చాటువచనప్రయుక్తశక్తి
నాయకుండు నిరోధించె నాయిక నిటు
లౌట వర్తమానాక్షేప మనఁబడు నిది. 112

### భవిష్యదాక్షేపము

తే॥గీ॥ లాతినుదతి మద్దిష్టచే లాతుయంటి
రక్తమగుచుఁ గన్పట్టు నేత్రంబుతోడ
నీవు నన్ను గనుంగొన నేరవు హృద
యేశ్వరా! సూనృతము వచియించుచుంటి. 113

తే॥గీ॥ కలుగఁగల దెప్పుడో తప్పు కాంతుని కని
యెంచుచున్ మనస్విని నిరోధించె నిట్లు
ముందుగాన కావున నిది బుధులచేతఁ
జెప్పఁబడును భవిష్యదాక్షేప మనుచు. 114

ధర్మాక్షేపము

తే॥గీ॥ తావకాంగంబులందు మార్దవము మిథ్య
యే యగును సుమ్ము తన్వంగి! యిది నిరూఢి
మృదుతయే సత్యముగ నున్న నేల హేతు
వించుకయు లేక నన్ను బాధించుచుండు? 115

తే॥గీ॥ ముదితగాత్రమార్దవము కాముకుని చేత
దానికి విరోధియైన కృత్యమ్ము కలిమి
నిచట నాక్షిప్తమయ్యెడి నిట్లు కాన
తనరు నిద్ది ధర్మాక్షేప మనెడి పేర. 116

ధర్మ్యాక్షేపము

తే॥గీ॥ సుందరి యటంచుఁ గాని యసుందరి యని
కాని యీవివేకం బెట్లు కలుగఁ గలదు?
చంచలంబైన ప్రభయె కాంచఁగఁబడెడి
దాని యాశ్రయ మింతయుఁ గానఁబడదు 117

తే॥గీ॥ అనుమతింపఁగఁబడెఁ బ్రభయనెడి గుణము
ధర్మి యాక్షిప్తమయ్యె నత్యంతచిత్రి
మైన రూపుఁ జెప్పఁగ నెంచు వానిచేత
నిట్టులౌట ధర్మ్యాక్షేప మియ్యదియగు. 118

కారణాక్షేపము

క॥ కను లెఱ్ఱనయ్యె నధర
మ్మును పల్లవ మదఱఁజొచ్చె నవె భుగ్నముల
య్యెను నీ కనుబొమ్మలు సై
నను గలుగదు తప్పు లేని నాకు భయ మెపున్. 119

తే॥గీ॥ భయమునకు ముఖ్యకారణంబైన స్వాప
రాధము నిషిద్ధమయ్యెను బ్రౌఢుఁడైన
ప్రియుని చేతను గావునఁ బేర్కొనంగఁ
జెల్లు నియ్యది కారణాక్షేపమనుచు. 120

కార్యాక్షేపము

తే॥గీ॥ ప్రాణవల్లభుఁ డుండె దూరమ్మునందు
నంబుదములతో వానకాలంబువచ్చె
గనుఁగొనంబడుచుండె ఫుల్లనిచుళములు
మృతిని గాంచకపోతి నిదేమి యొకొ! 121

తే॥గీ॥ దారుణాంబుదాగమమును కారణంబుఁ
జెప్పి తత్కార్యమరణనిషేధ మిచటఁ
జేయఁబడుటచే నియ్యది చెప్పఁబడును
ఘనుల చేతఁ గార్యాక్షేపమనెడి పేర. 122

అనుజ్ఞాక్షేపము.

తే॥గీ॥ నీ పయనము మిది చిరకాలతాపకారి
నాకగుట సంభవింపదు నాథ! పొమ్ము
పోవుపక్షంబునం దిట్టులీవిషయము
నందు వలవ దాశంక నీడెందమునకు. 123

తే॥గీ॥ ఇట్లనుజ్ఞాముఖంబున నే మరణము
సూచనమొనర్చుచు నె మనోజ్ఞ నీపయనము
కాంత యొకతె నిషేధించెఁ గావున బుధు
లందు రిది యనుజ్ఞాక్షేప మగు నటంచు. 124

ప్రభుత్వాక్షేపము.

తే॥గీ॥ కుశలము సుఖమ్ము నీకుఁ జేకూరఁగలదు
ద్రవిణలాభంబుతోడ మార్గంబునందు
ప్రాణవిషయసంశయము నాకైనఁ గలుగ
దైనఁ బోవలవదు నీవు ప్రాణనాథ! 125

తే॥గీ॥ ప్రాణనాథప్రయాణానుబంధిహేతు
వులను వచియించుచుండియుఁ బొలతి యిట్లు
ప్రాభవముచేతనే యడ్డపఱిచె నతనిఁ
గాన యిది ప్రభుత్వాక్షేపమై నెగడెడి. 126

అనాదరాక్షేపము

తే॥గీ॥ బ్రతుకుమీఁదియపేక్షయే ప్రబలతమము
ద్రవిణమండలియాశ దుర్బలము నాకుఁ



బొమ్ము పోకున్నచో నిలువుము హృదీశ!
తెలియఁజేసినదాన నాస్థితిని నేను. 127

తే॥గీ॥ చెలువుని ప్రయాణ మడ్డగించెడి నిరూఢిఁ
గడు ననాదరముగఁ బల్కెఁ గాంతయొకతె
ప్రణయపారవశ్యప్రభావంబుచేత
నిది యనాదరాక్షేపమం చెన్నఁబడును. 128

ఆశీర్వచనాక్షేపము.

తే॥గీ॥ పోవునట్టిపక్షమునందుఁ బొమ్ము నాథ!
నీకుఁ ద్రోవలు శుభములై నెగడుఁ గాత
నీవు పోయెడుచోటనే నేనుగూడ
జన్మమెత్తుట తప్పక జరుగుఁ గాత. 129

తే॥గీ॥ గరిత యాశీర్వచించుమార్గమునఁ దనయ
వస్థ సూచించుచుండియే వల్లభుపర
దేశయాత్రను దా నిషేధించుట నిది
చెల్లు నాశీర్వచనమయాక్షేపమనఁగ. 130

పరుషాక్షేపము.

తే॥గీ॥ నీదు ప్రస్థాన మియ్యది నిజమయేని
వెఱవధూమణి నిక నీవు వెదకికొనుము
సందు దొరకునో! యని నిరీక్షణము సేయు
మిత్తి యిప్పుడే నన్నాక్రమించుచుండె. 131

క॥ ప్రేమవశీకృతయై యొక
భామిని పరుషముగఁ బల్కి పతిపయనమ్మున్
దామానిపించెఁ గావున
నామాడ్కి విరచనము పరుషాక్షేపముగన్. 132

సాచివ్యాక్షేపము.

తే॥గీ॥ పోవునెడల శీఘ్రముంబుగాఁ బొమ్ము నాథ!
యాత్తబంధుముఖోద్గీర్ణమై ప్రయాణ
మునకుఁ బరిపంథియగుచుండఁ బోవునట్టి
శోకరవతతి నీచెవి సోకఁగలదు. 133

కం॥ సాచివ్యము సేయునొకో!
యీచెలి యనఁబల్కి నాథు నేగవలదనెన్
సూచనగ రక్తయా సతి
సాచివ్యాక్షేపమనఁగఁ జను నిది సుదతుల్. 134

యత్నాక్షేపము.

తే॥గీ॥ అరుగుమనుచును నీకుఁ బ్రియంబుగాఁగఁ
బలుకవాంఛింతు మత్ప్రియవాంఛఁ జేసి
నోటనుండి వెడలుచుండు మాట యరుగ
వలదనుచు నేమి సేయంగఁగలను నేను. 135

కం॥ అనభిలషితార్థమును గూ
ర్చిన యత్నమ్మునకు సువిపరీతఫలము గ.



ల్గినకతన వ్యర్థతం జూ
పిన యత్నాక్షేపమనుచుఁ బేర్కొనఁబడెడిన్. 136

పరవశాక్షేపము.

తే॥గీ॥ క్షణము నీవు దర్శనవిఘ్నకరమటంచు
తెప్పపాటువైఁ గోపించు ప్రేమకీవు
చెప్పము ప్రయాణ మయ్యది యొప్పకొనిన
నాకు నాభంగి యగును మనఃప్రియంబు. 137

తే॥గీ॥ ప్రేమపరతంత్రయైన నారీమణి యిటు
లాతికృత్యంబుఁ జూపుట చేతఁ బ్రియుని
పయనమును నిషేధించుచుఁ బలికెఁ గాన
చెల్లునియ్యది పరవశాక్షేపమనఁగ. 138

ఉపాయాక్షేపము.

తే॥గీ॥ విరహము సహింపఁగల నొకవిధము వినుము
నాథ! నాకిమ్ము దృశ్యాంజనంబు. దాని
గన్నులం బెట్టికొనినచోఁ గంజశరుఁడు
గొట్టుటకుఁ దాను నన్నుఁ గన్గొనఁగ లేఁడు. 139

తే॥గీ॥ దుష్కరోపాయ మొకటి బ్రతుకుటకొఱకుఁ
దొయ్యలి యుపన్యసించి నాథునిపయనము
దా నిరోధించెఁ గాన యేతాదృశంబు
ఘనులచే నుపాయాక్షేప మనఁగఁబడును 140

## రోషాక్షేపము.

క॥ పోయెద ననినెమొడి వాక్యము
నీ యాస్యమునుండి వెడలె నేవెడలెను నా
థా! యేగకున్న నేమి? క
నీయఃప్రాణముండవైన నీతో నాకున్. 141

తే॥గీ॥ సమధికస్నేహ యంత్రితస్వాంత యొకతె
ప్రాణవల్లభు సంసిద్ధమైన యాత్ర
గాంచి సంరంభమున నిషేధించెఁగాన
తనరుచుండు రోషాక్షేప మనఁగ నిద్ది. 142

## మూర్ఛాక్షేపము.

తే॥గీ॥ ప్రియుని యాత్రావృత్తాంతంబు వినుటతోన
ముగ్ధయౌ నాయికయొకర్తు మూర్ఛగాంచెఁ
దెలిసి రాఁ బ్రియునింగని పలుకఁ దొడఁగెఁ
జాలకాలమునకు వచ్చితేల? యనుచు. 143

తే॥గీ॥ ముగ్ధ తత్కాలసంజాతమూర్ఛ యగుచుఁ
బెదరుచూపులతో మనఃప్రియుని యాత్ర
నిటు నిషేధించెఁ గావున నీదృశంబు
దనరుచుండు మూర్ఛాక్షేప మనఁగఁబడుచు. 144

## అనుక్రోశాక్షేపము

తే॥గీ॥ అంగనలు మూర్కొనమిఁ జెవియుందు నిడమి
ప్రియమాయిన మద్యమందు నర్పింపకునికి



నీదు రిపుల దీర్ఘికల నిందీవరములు
డిగ్గియలయందు వసివాడి ద్రుగ్గిపోవు. 145

తే॥గీ॥ కలువపై ననుక్రోశంబు గలిగినట్లు
దాని యోగ్యోపయోగంబుఁ దలఁగఁద్రోసి
శోచనీయమౌ వస్థను జూపెఁ గాన
యది యనుక్రోశనాక్షేప మగుచునుండు. 146

## శ్లిష్టాక్షేపము

క॥ అమృతాత్మకుఁ డగుచుం బ
ద్మములకు శత్రువయి స్నిగ్ధతారకుఁడై నీ
దుముఖేందు డీతఁడుండఁ బె
ఱమృగాంకునితోడ నేమి? ప్రస్తావమికన్ 147

తే॥గీ॥ ముఖ్యచంద్రుని గుణములఁ బోలియుండు
గౌణచంద్రునిగుణములఁ గనఁబఱచుచు
ముఖ్యచంద్రు నాక్షేపణంబు నిటఁ జేసెఁ
దనరునిద్ది శ్లిష్టాక్షేపమనఁగఁ బడుచు. 148

## అనుశయాక్షేపము

ఆ॥వె॥ అల్పమైన నర్థ మార్జింపఁ బడలేదు
చదువఁ బడఁగ లేదు చదువొకఁడును
స్వల్పమైన తపము సల్పంగఁబడలేదు
కడచిపోయినది సకలవయస్సు. 149

తే॥గీ॥ క్షేమము ధనార్జనాదులు లేమి లేవట
బహుళమగుచుఁ బశ్చాత్తాపభావ మొప్ప
వయసు గడచిపోయినయట్టివాఁడు సూవెఁ
జెల్లు నియ్యది యనుశయాక్షేపమనఁగ. 150

### సంశయాక్షేపము.

తే॥గీ॥ అగునొకో! యిది శారదమంబువాహ
మయ్యెడినో యేమొ! యియ్యది యుంచపిందు
అందెచప్పుడుతోఁదుల్యమైన రుతము
కర్ణములసోకెఁ గాన మేఘంబుగాదు. 151

తే॥గీ॥ అంబుదంబులఁ గనఁబడనట్టిదియును
హంసకులసహజంబయి యమరునదియు
నైన రుతమున సంశయం బపనయించు
గానఁగనుక సంశయాక్షేప మనఁబడునిది. 152

### అర్థాంతరాక్షేపము.

తే॥గీ॥ విక్రమము తావకీనంబు విశ్వమెల్ల
నాక్రమించియు శాంతింపదయ్యె నహహ!
దండిమంటల గనగన మండుచుండు
ననలునకుఁ దృప్తి యొప్పదు గనఁబడియెడి. 153

తే॥గీ॥ కలిగినట్టి విస్మయమును దత్కారణమును
బోలియుండు నర్థాంతరంబు నొకదాని
గమటవలన నివారింపఁబోకొనఁబడ నిది
చెల్లుచుండు నర్థాంతరాక్షేపమనఁగ. 154

### హేత్వాక్షేపము.

తే॥గీ॥ తావకీనచిత్రరచనకు నమధనమను
నూహ సేర్చుల గ్రహియించుచుంటఁ జేసి
యిచ్చుచుండెదవని సుతియింపఁబడవు
మానవేశ్వర! నీవెపుడైనఁగాని. 155

తే॥గీ॥ తనరుచుండు హేత్వాక్షేపమనెడి పేర
నీపగిదిఁ జెప్పఁబడెడి యాక్షేపమెల్ల
దిక్ప్రదర్శనమిది. లాతితీరులింక
నిట్టులే యుండు ననుచు నూహింపవలయు. 156

### ఆక్షేప చక్రము.

### అర్థాంతరన్యాసాలంకారము

తే॥గీ॥ వస్తువును నొకదానిని బ్రస్తుతించి
దానిసాధించుటకు సమర్థమయినట్టి
యితరవస్తువు నన్యాసించుటఁ దెలి
యుంగవలయు నర్థాంతరన్యాసమనుచు. 157

అర్థాంతరన్యాసభేదములు.

సీ॥ అదియు విశ్వవ్యాపి యనఁగ, విశేషస్థ
మనఁగ, శ్లేషావిద్ధమన, విరోధ
వంతంబనెడు పేరఁ బ్రఖ్యాతమనఁగ న
యుక్తకారిసమాఖ్యనొప్పెడిదన
యుక్తాత్మయనఁబడుచుండెడిదనఁగ, యు
క్తాయుక్త నామకమైనదన, వి
పర్యయంబను పేర వర్తిల్లునదియన,
విలసిలు నెనిమిది భేదములను
తే॥గీ॥ ఇట్టి భేదంబులింకఁ గన్పట్టుచుండు
దీనికిఁ బ్రయోగములయందు. వీనికిని ను
దాహరణముల మాల నిదర్శనముగ
రూపములు వ్యక్తములుగాఁగఁ జూపువాఁడ. 158

విశ్వవ్యాపి.

తే॥గీ॥ లోకములకెల్లఁ గన్నులౌ లోకపాలు
రు భగవంతులు రవియుఁ జంద్రుఁడును గూడ
నస్తమించుచునే యుందు రరయవయ్య
దాటఁగాఁగలఁ డెవ్వండు దైవగతిని? 159

విశేషస్థము.

తే॥గీ॥ దేహధారుల తాపంబు దీసివేయు
నీరదంబులు చల్లని నీటి నొసఁగి



పెఱల దుఃఖంబు శమియించుకొఱకుఁగాదె?
పుడమిపై మహనీయులు పుట్టుటెల్ల. 160

శ్లేషావిద్ధము.

తే॥గీ॥ కలుగఁజేసెడిఁ బ్రీతి జగములకెల్ల
మలయశైల సమాగతమారుతంబు
అందఱకుఁ బ్రేమభాజనం బగునుగాదె?
యవని దాక్షిణ్యసంపన్నుఁడైన వాఁడు. 161

విరోధవంతము.

తే॥గీ॥ విశ్వమునితండు సంతోషపెట్టుచుండుఁ
జాలమలినుండు నయ్యు నిశాకరుండు
బుధులపై ననుగ్రహ ముంచుచుండుఁగాదె
యెంతయు సదోషుఁడయ్యు ద్విజేశ్వరుండు. 162

అయుక్తకారి.

తే॥గీ॥ అంబుజాతమరందపానంబు వలనఁ
గడు మధురమైన షట్పదకంఠరుతము
నైతమతికటువయ్యె నాశ్రవణములకుఁ
గాముకుల పాతకమ్ము లీకరణినుండు. 163

యుక్తాత్మ.

తే॥గీ॥ ఇదె మదీయాంగములు దహించుచుండెఁ
బద్మదళములచే న[illegible]ఁబడి శయ్య

హవ్యవాహన ప్రతినిధి యనఁదగినది
దాహశీలమౌచుంట యుక్తంబుకాదె? 164

యుక్తాయుక్తము.

తే॥గీ॥ శీతకిరణుండు క్షీణింపఁజేయుఁగాక
నను వసంతుఁడు బాధపెట్టు నిదియేల?
మలినుఁడౌ వాఁడుచేయుకర్మంబు సురభి
యైన వానికిఁ గడు నయోగ్యంబుకాదె? 165

[illegible] విపర్యయము.

తే॥గీ॥ ~~కైరవములు~~ సైతము గాల్చుచుండఁ
బద్మములమాట యేమిచెప్పంగఁ గలను
ఇందుగృహ్యంబు లుగ్రతనొందుచుండ
భానుగృహ్యంబులకు మార్దవం బమరునె? 166

అర్థాంతరన్యాసచక్రము.

---

వ్యతిరేకాలంకారము.

తే॥గీ॥ వ్యంగ్యమైకాని శబ్దవాచ్యమయికాని
రెండువస్తువులకుఁ బోల్కియుండినపుడు
వానిభేదంబు చెప్పంగఁబడుటను నది
వాకొనంబడియెడి వ్యతిరేకమనుచు. 167



శబ్దోపాత్తసాదృశ్యము.

ఏకవ్యతిరేకము.

తే॥గీ॥ ధీరతయును లావణ్యగభీరతలును
మున్నుగాఁగల గుణములఁ బోలుచుంటి
వారిరాశిని నీ విటువంటిదైన
నీదు శమ్మని చేతనే భేదమొదవె. 168

తే॥గీ॥ ఒక్కయుపమానమునయందు నుండునదియొ
ఒక్కయుపమేయమునయందు నుండునదియొ
ధర్మముభయగతమగు భేదమును దెలుప
నీకరణిని నేకవ్యతిరేకమగును. 169

ఉభయవ్యతిరేకము.

క॥ వేలాలంఘన మెఱుఁగరు,
చాలఁగ గంభీరులీవు జలరాశియునున్
నీలుఁ డతఁడు కాటుకవలెఁ
గ్రాలెడి బంగారమట్లుగా నీ కాంతుల్. 170

తే॥ గీ ఉభయులకు భేదకంబులైయొప్పు నలుపు
పసిమియను గుణములిటఁ జూపంగఁ బడియె
వేఱువేఱుగఁ గావున విలసిలునిది
పృథివిపై నుభయవ్యతిరేక మనఁగ. 171

### సశ్లేషవ్యతిరేకము.

క॥ వారిధియు నీవునున్ దు
ర్వారులు తేజోయుతులని వారితసత్త్వుల్
మీరిరు పురకిది భేదము
వారినిధి జడాత్మకుండు పటువగుదీవున్ 172

తే॥గీ॥ అదియె శ్లేషరూపంబుగా నమరె నిచటఁ
గాన సశ్లేషమని దీని గనుఁగొనుండు
తొడరి సాక్షేపమును సహేతువుననియెడి
ద్వయమదియుఁ గూడఁ జూపింపఁ బడెడినిఁక. 173

### సాక్షేపవ్యతిరేకము

తే॥గీ॥ స్థితియుతంబయ్యు నెంతయు ధీరమయ్యు
రతనముల కాకరంబయ్యు రాజ! నీదు
కతుఁ జేరంగ లేదయ్యెఁ గాదె మలిన
మగుచుఁ గన్పట్టు నిమ్నగాలయంబు. 174

### సహేతువ్యతిరేకము.

తే॥గీ॥ గిరిసరిద్ద్వీపవనధిసంకీర్ణమైన
యుర్విసకలంబు వహియించుచుండెఁ గాని
భుజగభర్తయాంచుంటచే భూమిపాల!
అతినికృష్టుండు నీకన్న నహిపతి. 175



తే॥గీ॥ శబ్దములచే నుపాత్తమౌ సామ్యముప్ప
నట్టి వ్యతిరేక మిట్టిదిగాయె చెలంగు
సామ్యము ప్రతీయమానమై జానుమీఱు
నట్టి వ్యతిరేకమును గల దది వచింతు. 176

### ప్రతీయమానసాదృశ్యవ్యతిరేకము.

ఆ॥వె॥ నీదు నెమ్మొగంబు నీరజంబనునట్టి
రెండువస్తువులకు నుండు భేద
మియ్యదియె. పయోజమేర్పడు జలమున
నిన్ను బాయకుండు నీదు మోము. 177

తే॥గీ॥ భూవిలోనకుల్ మదరాగమును మృగేక్ష
ణంబులం జెప్పుడైనఁ గానంగరావు
నీదుకనుదోయి యన్ననో నెగడుచుండు
నాగుణంబులతోఁ గూడి యనవరతము. 178

తే॥గీ॥ వెనుకటి యుదాహరణమున భేదమొకఁడె
చెప్పఁబడియెఁ. గన్పట్టెడి గొప్పఁదనము
దీనియందు. లాతిగనుండు దానిని వివ
రించెదన్ సదృశవ్యతిరేకము నిఁక. 179

### శబ్దోపాత్తసాదృశ్యసదృశవ్యతిరేకము.

తే॥గీ॥ పుండరీకంబు నీముఖంబును సుగంధ
ముండునవియును వికసించియుండునవియు

భ్రమరములు దిరుగాడు నబ్జమునయందుఁ
గదలుఁ గన్దోయి నీ నెమ్మొగమునయందు. 180

ప్రతీయమానసాదృశ్యసదృశవ్యతిరేకము.

తే॥గీ॥ అంబరోత్తంసమగును శశాంకుఁడిత్తఁడు
హంసమిది యంబుభూషణం బగుచునుండు
శ్రేణులై నభమునయందు రిక్కలొప్పుఁ
గ్రాలు జలముల వికసిల్లి కైరవములు. 181

తే॥గీ॥ శ్వేతిమాదిసాదృశ్యప్రతీతి యొప్పు
చంద్రునకు హంసమునకును, స్వచ్ఛభావ
మంతటఁ బ్రతీతమైన వ్యోమాంబువులకు,
భేదమిద్దానియందుఁ జూపింపఁబడియె. 182

తే॥గీ॥ ఆదియందుఁ జూపిన యుదాహరణమందుఁ
బ్రకటితంబు సామ్యంబు శబ్దములచేత.
భృంగనేత్రాదిభేదకాల్ రెంటనమును
లొకతన సదృశవ్యతిరేకములివి. 183

సజాతివ్యతిరేకము.

తే॥గీ॥ మణుల కాంతులు సంహరింపంగ లేవు
జేసి రవికిరణములు వారింప లేవు
దర్శననిరోధకంబయి తరుణజనుల
యౌవనోదయసంభూతమైన తమము. 184



తే॥గీ॥ తమము, చీకటిజాతికి దర్శనంబు
నడ్డగించుటచే సమంబగుచునుండి
మన్యధర్మములన్ భిన్నమయ్యెననుటఁ
బృథ్వి నిది సజాతివ్యతిరేకమగును. 185

ఇది వ్యతిరేకచక్రము.

---

విభావనాలంకారము.

తే॥గీ॥ సుప్రసిద్ధనిదానంబు శూన్యమగుట
నద్దియేని యునుర్కా లాతిహేతువైన
సాజమౌ చుంటయైన నెచ్చట విభావ్య
మగునో! దాని విభావన యనఁగవలయు. 186

కారణాంతరవిభావన.

తే॥గీ॥ అకృతమధుపాన మత్తమౌ హంసవితతి
తుడువఁబడక నిర్మలమైన యుడుపథంబు
తేర్పఁబడక తేటగను వర్తిలు జలంబు
గలిగి జగము గడున్ మనోజ్ఞమగుచుండె 187

ఆర్థస్వాభావికత్వవిభావన.

తే॥గీ॥ నీలమౌఁగాటుకిడకుండ నీదుదృష్టి
వంచఁబడక నీ భౌమ లొప్పు వంపుగలిగి

రంజితము గాకఁ నీ మోవి రక్తమగును
సుందరీమణి! నీయందు చెందుఁగలదు. 188

శాబ్దస్వాభావికత్వవిభావన.

తే॥గీ॥ మోము నైసర్గికామోదపూరితంబు
తనువు నిర్వ్యాజభూరిసౌందర్యయుతము
శశధరుండు నిష్కారణశాత్రవుండు
కంజశరుఁ డనిమిత్తంబుగా రిపుండు. 189

తే॥గీ॥ కారణనివర్తనంబు సాక్షాత్తుగ నలు
పంగఁబడె నిసర్గాదిశబ్దముల చేతఁ
బ్రోక్తమయ్యెను సౌరభముఖ్యఫలము
కావున విభావన యనంగఁ గ్రాలెడి నిది 190

ఇది విభావనాచక్రము.

---

సమాసోక్త్యలంకారము.

తే॥గీ॥ ఒక్కవస్తువు మనమునందుంచుకొనుచు
దానితోఁ దుల్యమైన వస్త్వంతరమును
జెప్ప సంశ్లేషరూపమై చెలఁగుచుంట
నొప్పఁగొనఁబడు నది సమాసోక్తి యనుచు. 191



వ్యఘటిత సమాసోక్తి.

తే॥గీ॥ కాంతుఁ డీరంగ ఫుల్లపంకజమునందు
సారమకరందమును గ్రోలుషట్పదంబు
పూర్తిగా సౌరభంబును బూననట్టి
కుట్మలంబును ముద్దిడికొనెడిఁ జూడు. 192

తే॥గీ॥ ప్రౌఢయా కాంతమీఁద నిబద్ధమైన
రతివిలాసము గలిగిన రాగియొకఁడు
బాలయా లోలనేత్రపై వాంఛయుడుటఁ
దీనియందెంతయు విభావ్యమానమగును. 193

తే॥గీ॥ సన్నుగ విశేష్యమాత్రవిభిన్నమయ్యు
సదృశరూపంబులై విశేషణము లమర
నొక సమాసోక్తి యొప్పు. నింకొకటిగూడ
వెలయుచుండు భిన్నాభిన్నభేదకంబు. 194

తుల్యాకారవిశేషణసమాసోక్తి

తే॥గీ॥ రూఢమూలతనొప్పి యర్థులను నిచ్చ
ఫలభరంబులఁ బోషణసలుపుచుండు
గొప్ప వృక్షంబు సాంద్రమై యొప్పుచాయ
తోడఁ దనరారునట్టిది దొరకె నాకు. 195

తే॥గీ॥ అధికతనువిటపాభోగమగుచునుండి
స్థైర్యముగలట్టిదగుచు సుచ్ఛాయమగుచు

ఫలసుమసమృద్ధిగల్గిన పాదపంబు
భాగ్యవశమున నాకు సంప్రాప్తమయ్యె. 196

తే॥గీ॥ రెండుదాహరణములందు వృత్తముగను
బరఁగ వర్ణింపఁబడియెను బురుషుఁడొకఁడు
అన్నియు సమానధర్మములాద్యమందు
ద్వయము సమమగు లాతి నిదర్శనమున. 197

తే॥గీ॥ వ్యాళసంసర్గము నివృత్తమగుచునుండఁ
బ్రకృతిమధురాశయుండైన వార్ధి యతఁడు
కటకటా! శుష్కభావంబుఁ గాంచుచుండెఁ
బ్రబలత నవార్యమౌ కాలబలమువలన. 198

తే॥గీ॥ ఇట్లపూర్వసమాసోక్తి యేర్పడెడిని
వెనుకఁగల ధర్మముల నివర్తనమువలన
వనధికి సమానుఁడౌ పురుషునకుఁ గల్గి
నట్టియాపద సూచితంబయ్యెఁ గాన 199

ఇదిసమాసోక్తిచక్రము

---

అతిశయోక్త్యలంకారము

తే॥గీ అతిశయవినషు లోకసీమాతివర్తి
యతిశయోక్తి యనంగనొప్పారుచుండు



నిది యలంకారములయందునెల్ల మిగుల
నుత్తమంబగు నెట్లుగానుండుననిన. 200

తే॥గీ॥ మల్లెపూలదండలుదాల్చి తెల్లమల్లు
చీరలంగట్టి సర్వశరీరలిప్త
మైన యార్ద్రచందనము పొల్పార వెన్నె
లలఁగనంబడ రభిసారికలు నడచుచు. 201

తే॥గీ॥ జ్యోత్స్నబాహుళ్య ముత్కర్షయుక్తముగను
బ్రోక్తమిఁక సంశయాతిశయోక్తి మొదలు
గాఁగలుగునవియెల్ల వ్యక్తములుగాఁగ
స్వల్పముగ నిదర్శనము లొసంగఁబడును. 202

సంశయాతిశయోక్తి

తే॥గీ॥ గబ్బిగుబ్బదోయికిని జఘనమునకును
నడుమ నీసూక్ష్మమైన నెన్నడుము కలదో!
లేదొకో! యనుసంశయం బీదినంబు
నంతమైతము పోలేదు నాకుఁ దరుణి! 203

నిర్ణయాతిశయోక్తి

తే॥గీ॥ ఓనితంబిని! నీనడుమున్నదనుచుఁ
గట్టిగా నిర్ణయించుట గాదశక్య
మదియె లేనిపక్షమునందుఁ గుదురునెట్టు
లీఘనపయోధరయుగభర మిచటనున్కి. 204

### ఆశ్రయాధిక్యాతిశయోక్తి

తే॥గీ॥ ఇముడఁటకశక్యమైన నీ యీ సుకీర్తి
బ్రోవు సకలంబుఁగూడ నిముడుచునుండెఁ
జాగురే! యెంతయేని విశాలమగును
మేదినీశ! జగత్త్రితయోదరంబు. 205

తే॥గీ॥ వశ్యవాక్కులౌ పండితప్రవరులెల్ల
నధికగౌరవమొనఁగు నీయతిశయోక్తి
యితరమైన యలంకారతతికి నైత
మేకమౌ పరాయణమని వాకొనుదురు. 206

ఇదియతిశయోక్తిచక్రము

---

### ఉత్ప్రేక్షాలంకారము

తే॥గీ॥ చేతనము వృత్తిగాని యచేతనంబు
వృత్తిగాని యన్యంబగు విధముతోడ
నుండ నన్యథా యుత్ప్రేక్ష యొనరుపఁబడు
నెచట; దాని నుత్ప్రేక్షగా నెంచుచుందురు. 202

### చేతనగతోత్ప్రేక్ష

తే॥గీ॥ దంతి మధ్యాహ్నకాలమార్తాండుచేతఁ
జాలఁదప్తమై చొచ్చెడి సరసిలోన



తరణి చేపట్టినట్టి పద్మములఁ జీకి
వేయనుంకించె ననుచు భావింతు నేను. 208

తే॥గీ॥ జలమున గజంబు సొచ్చుట స్నానమునకు
సలిలపాన మృణాళభక్షణములకును
వైరమును దీర్చుకొన నంచు వర్ణనంబొ
నర్చుచుండె నుత్ప్రేక్షనొనర్చి సుకవి 209

### అచేతనగతోత్ప్రేక్ష

తే॥గీ॥ నేను బోడవౌటకు విరోధమైన చెవికి
నాభరణమగుచుండె నియ్యది యటంచుఁ
నీదు కర్ణోత్పలంబును నీదుచూపు
హాయలు మీఱి విలంఘించుచుండనోపు! 210

తే॥గీ॥ కలువపూవు నపాంగభాగమునఁబడు వి
లోకనంబుల కిరణముల్ దాఁకుచుండె
నొక్కొ! తాఁకకయుండెడి నొక్కొ! యని క
వీంద్రుఁడిట్లు వర్ణించె నుత్ప్రేక్ష నలిపి 211

తే॥గీ॥ కాయముల నంధతమసంబు ప్రాయునొక్కొ!
సురపథంబు అంజనంబును గురియునొక్కొ!
యనఁగ దీనియందును గూడ నన్వయించు
నేతతంబుగ నుత్ప్రేక్ష లక్షణంబు. 212

## ఉత్ప్రేక్షావ్యంజకములు

తే॥గీ॥ * తలఁతు ననుకొందు శంకింతుఁదర్కము ధ్రువ
మనఁగ నాఁగఁ గానోపు నాఁజను ననఁదగు
పోలె నొక్కొ కావచ్చుఁ గాబోలు నేమొ
ఓ ఒకో వంటిదుత్ప్రేక్షకొప్పుఁ గుర్తు 213

ఉత్ప్రేక్షాచక్రము.

---

## హేత్వలంకారము

తే॥గీ॥ హేతువును సూక్ష్మలేశముల్ హెచ్చుఁదనము
గల యలంకారముల్ నుడికారములకు
కారకజ్ఞాపకంబులై క్రాలుచుండు
హేతువులు. పలురకముల నెసఁగు నవియు. 214

—కారక హేతుభేదములు—

### భావసాధన హేతువు

తే॥గీ॥ ప్రౌఢచందనపాదప పల్లవములఁ
గొంచెముగఁ గదలించుచు సంచరించు

* ఇచటి విచారణ సంస్కృతమునకుఁ జెందినది గ్రంథాంతమునఁ జూపఁబడుఁ



మలయమారుత మిద్యది గలుఁగఁజేయు
సకల జీవలోకమునకు సంతసంబు. 215

తే॥గీ॥ హర్షమును గలిగింప యోగ్యమగుచున్న
రూపము నుపబృంహణ మొనర్చుట యనునది
యిచట నుద్దిష్టమగు నలంకృతిగ. నదిని
వృత్తియందును సమమయి వెలయుచుండు 216

### అభావసాధనహేతువు.

తే॥గీ॥ మలయజద్రుమకాననంబులఁ గదల్చి
మలయగిరిమీఁది నిర్ఝరంబుల స్పృశించి
పాంథులైనవారల యభావంబుకొఱకుఁ
గదలివచ్చినదయ్యె నీ గంధవహము. 217

తే॥గీ॥ అధికవిరహజ్వరోద్భూతమైన పంచ
శరశరానలకీల నాతురతఁ గాంచు
మనుజుని యభావసాధనంబునకుఁ జాలు
నీవిధంబున నుండిన యీపవనము. 218

తే॥గీ॥ కలుగు నిర్వర్త్యమందు వికార్యమందు
హేతుభావంబు దాని యపేక్ష చేతఁ
బ్రాప్యమై యొప్పుచుండు కర్మమునఁ ద[illegible]
హేతుభావమయ్యది క్రియాపేక్షమగును. 219

తే॥గీ॥ దర్శితంబయ్యె హేతువుత్పాద్యమునకుఁ
జెందినట్టిది. యింక శేషించినట్టి
రెంటికి నుదాహృతుల్ ప్రదర్శించి పిదప
జ్ఞాపకంబగు దాని వర్ణనమొనర్తు 220

వికార్య హేతువు

తే॥గీ॥ చివురు జొంపములన్ విరాజిల్లు వనులు
పద్మముల్ విచ్చియుండెడి వాపికలును
షోడశకలాకలాపవిశోభి శశియు
విరహిదృష్టికి విషముగా మరుఁడొనర్చె 221

ప్రాప్య హేతువు.

తే॥గీ॥ మానయోగ్యను జేసెద నేనటంచు
నియ్యె స్థానంబునందుఁ దానిలిచిన చెలి
బొమలు ముడివడ వంకచూపులు నిగుడఁగ
నధర మదరంగఁ గనుగొనె నబల యోర్తు 222

జ్ఞాపక హేతుభేదములు

ప్రతీయమానజ్ఞాప్యమగు జ్ఞాపక హేతువు.

ఆ॥వె॥ అస్తమించె సూర్యుఁ డలరారెఁ జందురుండు
నరుగు గూళ్ళకై విహంగము లన
నిదియుఁగూడ సాధువే యగుచుండెడిఁ
గాల వస్థను నెఱుఁగంగఁ జేయు 223



శాబ్దజ్ఞాప్యమగు జ్ఞాపక హేతువు.

తే॥గీ॥ చంద్రకరముల చేత నాశ్యములు గాక
మలయజాంబువులను సాధ్యములును గాక
వఱలు తావక దేహతాపముల చేత
నతిసుగమము నీమనను కామాతురంబు. 224

తే॥గీ॥ కనుఁగొనంగఁదగుఁ బ్రయోగముల యందు
హృద్యతమములౌ జ్ఞాపక హేతువులను
అభావ హేతువులు
గొన్నిటి నభావహేతువుల న్నొడివెదఁ
జాలఁ జేతోహరంబులై కొఱలువాని. 225

ప్రాగభావ హేతువు

తే॥గీ॥ శ్రద్ధతో డుత విద్యలు చదువుదాక
జ్ఞానులౌ వారి సంగంబొనర్పకున్న
నెల్లయింద్రియముల నిగ్రహింప కున్న
సంభవించును వ్యసనంబు జనులకిలను. 226

ప్రధ్వంసాభావ హేతువు

తే॥గీ॥ కామకథల యాస్వాదంబు గడచిపోయె
నామ శేషత గనె యౌవనజ్వరంబు
మోహము గతించెఁ దృష్ణ నిర్మూలమయ్యె
మతి నిలుపఁబడెఁ బుణ్యాశ్రమమున యందు. 227

## అన్యోన్యాభావహేతువు

తే॥గీ॥ అగు నరణ్యంబు లివి యాలయములు గావు
ద్వీపవతులగు నియ్యవి స్త్రీలు కారు
జ్ఞాతివర్గంబు కాదు మృగంబు లివ్వి
గాన ముదమందెడిన్ నాదు మానసంబు. 228

## అత్యంతాభావహేతువు

తే॥గీ॥ ఉండ దాలోచనంబు లేకుండ నెప్డు
డార్యులౌ వారి చేష్టితం బవనియందు
అదియె కారణముగ వారిక నవరతము
నెల్ల సంపదలును బ్రవర్ధిల్లుచుండు. 229

## ప్రాగభావాభావహేతువు.

తే॥గీ॥ బయలు వెడలక పోలేదు పవనములను
బొల్చు సహకారములనుండి పూలగుత్తి
ఈయువలయును బాంధవదృక్షణలకు
దోసెడుదకంబు నువ్వులతోడఁ గలిపి. 230

తే॥గీ॥ భావరూపంబ భావరూపంబునైన
ప్రాగభావాదిరూపమౌ వస్తువునకుఁ
గార్యనిర్మాణమును గూర్చి కారణత్వ
మీయుదాహృతులన్ వచియింపఁబడియె. 231



## చిత్రహేతుభేదములు

తే॥గీ॥ దూరకార్యంబునున్ దనతోడఁ గలుగు
కార్యముగలట్టిదియును స్వకార్యభావి
కాలజంబు యుక్తాయుక్తకార్యములును
జిత్రహేతువులగు. సంఖ్య చెప్పలేము. 232

తే॥గీ॥ అయ్యవి ప్రయోగమార్గంబులందు నెల్ల
గౌణవృత్తివ్యపాశ్రయ కారణమున
మిక్కిలి మనోహరంబులై మెలఁగుచుండు
వానికి నుదాహరణములు వ్రాయఁబడును. 233

## దూరకార్యచిత్రహేతువు

తే॥గీ॥ తావకాపాంగమను మన్మథప్రదరము
చైత్రమగుఁ జెలి! లాతిదిశకు వదలఁగఁ
బడియెనీచేత. నంతటివాఁడనయ్యు
నేను దానిచే దెబ్బఁదింటిని మనమున. 234

## కార్యసహజచిత్రహేతువు

తే॥గీ॥ బాల్యమును గ్రోసిరాజని వనజముఖిఁ
కమరుపని మండనంబైన యౌవనంబు
కామిజనమదనోన్మాదకలితవివిధ
విభ్రమంబులతోన యావిర్భవించు. 235

కార్యానంతరచిత్రహేతువు

తే॥ భానువులనెల్లయెడలను బఱచికొనుచు
నిందు బింబంబు పిదప నుదీర్ణమయ్యె
గాఢరాగసాగర మంతకన్న మున్నె
మృగవిలోచనలకు సముదీర్ణమయ్యె 236

అయుక్తకార్యచిత్రహేతువు.

తే॥గీ॥ వసుమతీనాయకుల కరవారిజముల
నీల యాంఘ్మాక పాదద్వయీ సరోజి
నీకు బాలాతపము స్పృశియించుచు ముకు
ళింపఁజేసెడి ధరణీనిలింపనాథ ! 237

యుక్తకార్యచిత్రహేతువు

తే॥గీ॥ కుందనిర్మలములు నీదు గోళ్ళనియెడి
యమృతకిరణుల కిరణమ్ము లవనిపతుల
పాణిపద్మంబుల ముకుళీభావమొందఁ
జేయఁగాఁజాలియుండెడిన్ క్షితితలేశ ! 238

తే॥గీ॥ హేత్వలంకారమునయందు నేర్పడిన వి
కల్పములగతి యుందు నిక్కరణిననుచు
లక్షణంబులునున్ దగులక్ష్యములును.
వివరణంబులతోడఁ జూపింపఁబడియె. 239

ఇది హేతుచక్రము.

---



సూక్ష్మాలంకారము.

తే॥గీ॥ ఇంగితాకారములచేత నేర్పరింపఁ
దగినయర్థంబు సూక్ష్మమై తనరుఁగాన
దీని పేరు సూక్ష్మాలంకృతియని కావ్య
రీతు లెఱిఁగినవారు స్మరించినారు. 240

ఇంగితలక్ష్యసూక్ష్మము.

తే॥గీ॥ ఇంతిరో! మనసంగతి యెప్పుడనుచు
పలువురుండిన పట్టునఁబల్కలేని
తనహృదయవల్లభుని హృద్గతంబెఱింగి
లేమ లీలాంబుజము ముకుళింపఁజేసె. 241

తే॥గీ॥ మారవీక్షితుఁడౌ ప్రియునూఱడింపఁ
గోరుకాంతామణి యొకర్తు సారసమును
ముడిచిపట్టుకొనుటచేత బోధచేసెఁ
గలుగు రాతిరి మనకు సంగమమటంచు. 242

ఆకారలక్ష్యసూక్ష్మము

తే॥గీ॥ ప్రేష్ఠమైనట్టి సంగీతగోష్ఠియందుఁ
బ్రీతినాపయిఁ జూపునర్పించు నాతి
మోముఁదామరమీఁద నుద్దామరాగ
తరళమా ఛాయయొక్కటి కరమెసంగె. 243

తే॥గీ॥ రతిమహోత్సవగతమనోరథము సూక్ష్మ
భావముఁ ద్యజింపకుండ వ్యవస్థితంబ
యీవిధంబున నుద్భిన్నతావిరహిత
మైన రూపంబుతోడ నిచ్చో నెగడుట. 244

ఇది సూక్ష్మచక్రము.

---

లేశాలంకారము.

తే॥గీ॥ స్తోకముగఁ బ్రకటమగు వస్తువుస్వరూప
మును నిగూఢముఁ జేయుట యనియెడునది
పొంకమై లేశమనెడి యలంకృతియగు
దీనిరూపులక్ష్యములందఁ దేటపడును. 245

తే॥గీ॥ రక్షకులు రాజకన్యానురక్తుఁగాఁగ
నను గగుర్పాటుచేతఁ గన్గొనఁగఁగలరు
ఆ! యెఱుక గల్గె మనసున కహహా! వనము
చల్లగాలితో నిండి వర్ధిల్లుచుండె 246

తే॥గీ॥ కన్నియను గాంచినంతనె కన్నుఁగవకుఁ
బ్రమద జనిత బాష్పమ్ములేర్పడె నెటులొకో !
వాతపోత ధూతంబైన ప్రసవరజము
చేత నాదుకన్దోయి దూషితము మిగుల. 247



ఆ॥వె॥ ఇట్టిచోట్లనెల్ల నీయలంకారమి
ట్లధికశోభమానమై తగియెడి

మతాంతర లేశము

స్తోకముగ నొనర్చు స్తుతులను నిందలఁ
గూడ లేశమనుచుఁ గొందఱంద్రు. 248

తే॥గీ॥ తరుణుఁడును గుణవంతుండు తగినభర్త
నీకితం డూర్జితుండైన నృపవరుండు
ఇతని మానసమునకు నభీష్టమగును
గామమహమునకంటె సంగరమహంబు. 249

తే॥గీ॥ నిరుపమానవీర్యస్తుతి నిందయౌచు
నెగడుచుండెడి నిప్పుడీ నృపుని యెడను
ఎల్లపుడును భోగింపంగ నెంచుచుండు
కన్యభావమున్ మఱలింపఁ గల్గు గాన. 250

తే॥గీ॥ చపలుఁడును నిర్దయుండును జనుఁడితండు
ఇతనితోడఁ గావలసిన దేమి నాకు ?
కొన్ని చాటూక్తులను నేర్చికొనియె నితఁడు
స్వాపరాధమార్జనమును సలుపుకొఱకె. 251

---

స్వాంతమేతదీయము రణోత్సవమునందుఁ
బ్రణవమైయుండుఁ గామోత్సవమునకంటె,

తే॥గీ॥ ప్రియునియెడఁ దనకుంగల ప్రేమచేతఁ,
జెలి వచించిన మానము న్సేయ లేక
దోసముం బోలి పైపైకిఁ దోచు గుణముఁ
జాటుకాంతఁ జూపించెఁ జానయోర్తు. 252

ఇది లేశచక్రము.

---

క్రమాలంకారము.

కం॥ ఉద్దేశ మనూద్దేశము
నొద్దికఁ గ్రమముం దొలంగకుండ నెగడినన్
బెద్దలదె యథాసంఖ్యం
బద్దియె సంఖ్యాన మదె క్రమాఖ్యనిరిలన్. 253

తే॥గీ॥ స్నాన మాడుటకై నీవు జలముఁ జొచ్చి
నప్పు డచ్చటి కుముదోత్పలాంబుజములు
ముదితరో! నీ స్మితేక్షణముఖరుచులను
దొంగిలించి యుండగవచ్చు ధ్రువముసుమ్ము 254

ఇది క్రమచక్రము.

---

ప్రేయోరసవదూర్జస్వి లక్షణములు

తే॥గీ॥ ప్రియతరాఖ్యాన మలరారుఁ బ్రేయమనఁగ
వెలయు రసవంతమన రసపేశలంబు



రూఢగర్వ మూర్జస్విగాఁ బ్రోక్తమగును
సంయుతోత్కర్షతన్ మూఁడు జానుమీఱు. 255

ప్రేయఉదాహరణము.

కం॥ నీవింటికి వచ్చుటచే
నావిర్భావంబు గాంచినట్టి ప్రమోదం
బీవేలెండియు వచ్చుట
చే వెలయఁగ వలయు స్వామి! యెప్పటికైనన్ 256

తే॥గీ॥ కలుగ దిట్టిమోదము వెఱ కారణమున
ననుచు విదురుండు యుక్తంబుగను వచించె.
భక్తిమాత్రపూజ్యుండౌచుఁ బరగు హరికి
దానఁ జేసి మిక్కిలిగ సంతసము గలిగె. 257

తే॥గీ సోముఁడును సూర్యుఁడును హోత భూమి జలము
వీతిహోత్రుండు వాయువు విష్ణుపదము
నంచుఁ జెప్ప రూపు లతిక్రమించి నిన్నుఁ
జేరి కన్గొన మేమెంతవార మీశ! 258

తే॥గీ॥ వేలుపపరోక్షముగఁ గానిపించి నపుడు
రాజవర్మ నాముండగు రాజవర్యుఁ
డిట్లు ప్రీతిని బ్రకటించు టెద్దికలదో
అదియుఁ బ్రేయఆఖ్యంబని యగు నెఱుంగ. 259

ఇది ప్రేయోఽలంకారము,

---

## రసవదలంకారములు.

### శృంగార రసవదలంకారము.

కం॥ వచ్చినదను తలఁపున నేఁ
జచ్చి యొవతిశోఁడఁ గలయ స్వాంతంబునయం
దివ్వ వహించితినో! నా
కచ్చెలియే యీజననమునందబ్బెఁబలే. 260

తే॥గీ॥ వెనుకఁబద్యంబులందుఁ జూపితిని బ్రీతి
అదియ యీరతి శృంగారమయ్యె నిచట
రూపభావాళ్యయోగంబు ప్రాపువలనఁ
గావున నిది రసవదలంకారసూక్తి. 261

### రౌద్రరసవదలంకారము.

ఆ॥వె॥ ఎవఁడు కొప్పుఁబట్టి యీడ్చెనో ద్రోవది
నేను జూచుచుండ నిగ్రహించి
దుష్టచిత్తుఁ డట్టి దుశ్శాసనుం డిదె
పట్టువడియె క్షణము బ్రతుకఁగలఁడె? 262

తే॥గీ॥ శాత్రవుని జూచి పవమానపుత్రు రోష
మిట్లు తలమున్కలై పాటి యేర్పడియెను
రౌద్రరసరూపముగఁ గాన రసవదుక్తి
యిట్టిదగుచుండు నని గ్రహియింపవలయు. 263



### వీరరసవదలంకారము.

తే॥గీ॥ జలధిపరివేష్టితంబైన యిలఁ గెలువక
పలుమఘంబులచేత వేల్పుల యజింప
కర్థికోటి కర్థించిన యర్థమీక
యేవిధంబునం జేసి నేనృపతి నగుదు. 264

తే॥గీ॥ ఇట్లుగఁ బ్రకృష్టమైనదై యెసక మెసఁగి
వీరరసరూపమున నిల్చు సారతరము
హాసోజ్వలోత్సాహభావ మీసూక్తుల రస
వత్త్వమున్ సమర్థింపంగ వలఁతి యగును 265

### కరుణరసవదలంకారము

తే॥గీ॥ పూలసెజ్జయు నేపూవుఁబోడికిఁ గడు
శ్రమకరంబయ్యెనో, అట్టిచాన యిప్పు
డేవిధంబున భీషణపావకార్చి
రతికరాళమౌ చితమీఁద నత్తమిల్లు ఎ 265

తే॥గీ॥ ఆర్యులనిరి యలంకారమనుచు నివ్వి
ధమునఁ గారుణ్యముద్రిక్తతన్ వెలసిన
నట్టులితరములైన హాస్యాద్భుతరస
ములు భయానకబీభత్సములుఁ జెలంగు 266

### బీభత్సరసవదలంకారము.

తే॥గీ॥ తావకారినృపాలరక్తంబు పాణి
సంపుటంబులఁ బానంబు సలిపి సలిపి

నర్తన మొనర్చెడిఁ గబంధములఁ తోడ
గూడి ప్రేవులఁ గైసేసి కోణపములు 267

హాస్యరసవదలంకారము

తే॥గీ॥ సఖి! యనూనమానమునఁ బ్రశస్త వీవు
నవమగు నఖక్షతంబు లగ్నమయి యుండెఁ
దావకీనవక్షోరుహాతటమునందు
నుత్తరీయంబునఁ గప్పటొప్పపిపుడు 268

అద్భుతరసవదలంకారము

తే॥గీ॥ అంశుకములు ప్రవాళముల్ హారముఖ్య
భూషణవిశేషవిసరంబు పుష్పవితతి
కొమ్మలు నికేతనమ్ములై కొమరుమీఱు
బళిర! యీ నందనోద్యానపాదపముల 269

భయానకరసవదలంకారము

కం॥ ధారాసన్నిహితానల
మై రాజిలునీను రేశుహ్రదిని. రక్షో
నారులకు గర్భపాత
ప్రారంభంబవును దీనిభావనవలనన్ 270

తే॥గీ॥ వాక్యసంగతాగ్రామ్యతవలనఁ గలుగు
రసము మాధుర్యగుణమునఁ బ్రకటితంబు



ఈయెడ రసాష్టకాయత్తమై యెసంగు
చెలువుపలుకుల రసవత్తఁ జెప్పఁబడియె 271

ఇది రసవచ్చక్రము.

---

ఊర్జస్వి, అలంకారము;

తే॥గీ॥ అపకృతి యొనర్చువాఁడ నటంచు నీవు
భావమున నించుకయు భయపడఁగవలదు
నాదుఖడ్గంబు విముఖులమీఁద దెబ్బ
వేయవలెనంచు దా వాంఛసేయ దెపుడు 272

తే॥గీ॥ దర్పశాలి యొక్కఁడు యుద్ధంబునందు
బరునిఁ దాను నిరోధించెఁ బల్కె యిట్లు.
కాన యీరీతి నుండెడిదానినెల్ల
నెఱుఁగవలయు నూర్జస్వ్యలంకృతియటంచు 273

---

పర్యాయోక్తాలంకారము

తే॥గీ॥ కాంక్షితార్థంబు సాక్షాత్తుగా వచింప
కద్ది సిద్ధింపఁజేయంగ నన్యమైన
రీతిచేత వచించుట ఖ్యాతిఁగాంచి
తనరుచుండుఁ బర్యాయోక్తమనెడు పేర 274

తే॥గీ॥ పరభృతము సహకారమంజరిని బట్టి
కొఱుకఁబోవుచుండెడి నదిగో రయమున
నేగి తోలెద నద్దాని నేను. మీర
లిద్దఱిచ్చోట నుండుడు స్వేచ్ఛగాను. 275

తే॥గీ॥ సఖిని సంకేతమున స్నిగ్ధజునితోడఁ
గలిపి వారి రతోత్సవంబులు జరుగఁగ
నిచ్చగలదాచుఁ దొలఁగిపోయె నొకచోటి
సత్వరంబుగ నాపరిదేశంబునుండి. 276

---

సమాహితాలంకారము.

కం॥ పని యొకటి మొదలుపెట్టిన
జనునకు దైవవశమునను సాధనలాభం
బొనఁ గూడుటను సమాహిత
మనెడి యలంకారమందు రార్యవరేణ్యుల్ 277

తే॥గీ॥ మానము నిరాకరింపంగ మదిఁ దలంచి
పొలతిపదములపైఁబడ పడఁబోవుచున్న
నాకిదె మహోపకారం బొనర్చుపొంటె
గగనమున మ్రోసె జలధరగర్జితంబు 278

---



ఉదాత్తాలంకారము.

తే॥గీ॥ ఆశయ మహత్త్వమెద్ది సర్వాధికంబు
వైభవసమృద్ధి యెద్ది సర్వమునుమించు
నయ్యది యుదాత్త మనునట్టి యాహ్వయంబు
గల యలంకార మనియెద రలఘుమతులు. 279

తే॥గీ॥ రావణాసురకంఠకర్తనకఠోర
కార్యభారమాదును నవిక్లబత మెఱసి
వాసి గన్న రాఘవునంతవాఁడు గురుని
శాసన మతిక్రమింపంగఁ జాలఁడయ్యె. 280

తే॥గీ॥ రత్నభిత్తుల యందు సంక్రాంతములయి
నట్టి ప్రతిబింబములు చుట్టుముట్టియుంటఁ
గడుఁ బ్రయాసముచే నెఱుఁగంగఁబడియె
ననిలసూతిచేతను రావణాసురుండు. 281

తే॥గీ॥ ఆశయమహిమ పూర్వపద్యమ్మునందు
బాగుగా సూచితమ్మిదంపద్యమందు
నభ్యుదయగౌరవంబు సువ్యంజితంబు
గాన రెండుదాత్తములుఁ బ్రోక్తంబులయ్యె. 282

---

అపహ్నవాలంకారము.

తే॥గీ॥ ఒక్కదానియపహ్నుతి నొనరిచి మఱి
యొక్కదానిఁ జూపుట యపహ్నుతి యనఁబడు

పంచబాణుండు గాఁడల్ల ప్రసవశరుఁడు
లెక్కకాతనిబాణము లొక్కవెయ్యి. 283

విషయాపహ్నుతి.

తే॥గీ॥ చందనంబును జంద్రిక మందమలయ
గంధవాహంబు నాఁగఁ బ్రఖ్యాతిఁగనిన
దిద్ది వహ్నిమయంబగు సృష్టినాకు
లాతివారియెడం గడు శీతలంబు. 284

తే॥గీ॥ ఒరులయెడఁ జల్లఁదనముఁ దానొప్పఁ గానియె
తనయెడఁ దుషారకరునుష్ణతాగుణంబుఁ
గాముకుఁడు ప్రకటించెడిఁ గావున నిది
విషయనిహ్నుతియను పేర వెలయుచుండు. 286

స్వరూపాపహ్నుతి.

తే॥గీ॥ అమృతనిష్యందికిరణుండటంచుఁ జంద్రుఁ
డాహ్వయంబునం జేసి విఖ్యాతుఁ డయ్యె
నన్యుఁడేయగు నీతఁడర్థాత్మకుండు
తీక్ష్ణగరళనిష్యందిదీధితిమయుండు. 287

తే॥గీ॥ ఇవ్విధంబునఁ జంద్రత్వమే హిమకరు
నందు లేకుండ జేసి యర్థాంతరాత్మ
కత్వమును గాముకుఁడు పల్కెఁ గావున నది
నమ్నతము స్వరూపాపహ్నవమ్మటంచు 288



కం॥ ఉపమాపహ్నవముఖము
న్నుపమాలంకృతులఁ జూపియుంటి నిటుల తే
టపడఁగ లక్ష్యంబులయం
దపహ్నుతివిభేదములమహావిస్తరముల్ 289

ఇది అపహ్నుతిచక్రము.

---

శ్లేషాలంకారము

తే॥గీ॥ ఒక్కరూపంబుతో నొప్పి పెక్కులర్థ
ములుగల నుడుల శ్లేష మొప్పఁ బ్రియమగుచు
నది యభిన్నపదము భిన్నపదబహుళము
ననఁగ రెండువిధంబులఁ దనరుచుండు 290

అభిన్నపదశ్లేషము

కం॥ ఉదయారూఢుండగుచున్
మృదుకరముల చేత లోకహృదయహరుండై
పొదలెడిని రక్తమండల
తఁ దలిర్చుచు రాజు కాంతిధామంబగుచున్ 291

భిన్నపదశ్లేషము

తే॥గీ॥ కలదుదోషాకరుండు నక్షత్రమార్గ
వర్తియును నైన రాజసంబంధమిట్టి

యీపరిదోషంబు బాధింపకెట్టులుండు
నప్రియుండనై యుండెడునట్టి నన్ను 292

శ్లేషమితరాలంకారములకంగమగుట

తే॥గీ॥ రూపకమువ్యతిరేకమాక్షేపముపమ
యాదిగాఁగలకొన్నిటినాశ్రయించి
వఱలు శ్లేషముల్ మున్నె చూపంగఁబడియె
నింకఁబెఱవాని గొన్నిటి నేర్పరింతు 293

మఱియు శ్లేషభేదములు.

తే॥గీ॥ ఒకఁడభిన్నక్రియాశాలియొప్పుచుండు
నమరునొకఁడవిరుద్ధక్రియాయుతంబు
మఱియొకండువిరుద్ధకర్మంబుగలదు
నియమవంతమై శ్లేషమునెగడునొకటి 294

తే॥గీ॥ ఒప్పెడి నియమాక్షేపరూపోక్తియొకటి
యొకటి యవిరోధియు విరోధి యొక్కటియును
వానిరూపధేయములు విస్పష్టముగ ని
దర్శనంబులయందవ్యక్తంబులగును 295

అభిన్నక్రియశ్లేషాలంకారము

తే॥గీ॥ వ్రకృతిమధురతగలిగి వక్రతఁదలిర్చి
మించురాగాతిశయము సూచించుకొనుచ



నంగనాప్రేక్షణములఁగటాక్షతతులు
దూతికలునుబ్రియులలాగుదురు గరంబు. 296

అవిరుద్ధక్రియశ్లేషము

తే॥గీ॥ రాగమును బెంచుచుఁ మధురతవహించి
మదకలత్వముగలిగి గోమలత మించి
పికవధూకూజితంబులు వినఁబడియెడి
నక్కనం జేర్పఁబడుచుండి రంగనలును. 297

విరుద్ధక్రియశ్లేషము

తే॥గీ॥ వారుణీయోగమునఁ దనరారినట్టి
రాగమును జూపుకొంచు ఘర్మకరుఁ డీతఁ
డస్తశైలము చాటున కరుగుచుండె
మీనకేతనుఁడో! విజృంభించుచుండె. 298

నియామకశ్లేషము

తే॥ వఱలు నసియంద నిస్త్రింశభావమెపుడు
కార్ముకమునంద వక్రత గ్రాలుచుండు
బాణమునయంద మార్గణత్వంబు దనరు
శ్రీయుతుండైన యీ నృపశేఖరునకు 299

నియమాక్షేపరూపోక్తిశ్లేషము

తే॥గీ॥ నీవు పరిపాలన మొనర్ప నెగడుచుండఁ
గమ్ములమ్ముల దండమ్ములయంద కంటకమ్ములు

కనఁబడఁగవచ్చు నొక్కపక్షంబునందు
రక్తులౌ దంపతుల పరిరంభణముల. 300

## అవిరోధిశ్లేషము

తే॥గీ॥ భూరికటకసమేతుండు భూమిభృత్తు
ప్రోల్లసితతేజుఁడుఁ నియతోదయుండు
దక్షుఁడుఁ బ్రజాపతియు శక్తిధరుఁడు స్వామి
యగుచుఁ దనరారుచుండు నయ్యవని విభుఁడు. 301

## విరోధిశ్లేషము

తే॥గీ॥ అచ్యుతుండయ్యును వృషహంతకాఁడు
రాజగుచునుండియున్ క్షయాక్రాంతిఁగనఁడు
దేవుఁడయ్యును విబుధుఁడై తేజరిలఁడు
శంకరుండయ్యును భుజంగసంగి కాఁడు. 302

ఇది శ్లేషచక్రము

---

## విశేషోక్తి అలంకారము

తే॥గీ॥ గౌనము జాతిక్రియలు మున్నయినవి యెవ్వి
కలిగియుండునో, వానివైకల్యమది వి
శేషమును జూపుటకె ప్రదర్శింపఁబడుట
యొప్పుకొనఁబడెడిన్ విశేషోక్తియనుచు. 303



## గుణవిశేషోక్తి

తే॥గీ॥ కఠినమైనను గాదు, తీక్ష్ణమును గాదు
కాయజుని చేతనుండెడి యాయుధంబు
ఐనను జయించియే వైచె నయ్యనంగుఁ
డీజగంబుల మూఁడిటి హేలవ్రాలె. 304

## జాతివిశేషోక్తి

తే॥గీ॥ కాదుగంధర్వకన్యక. కాదు దేవ
కన్యకామణి. యైన నీకమలనేత్రి
పద్మభవునంతవానితపంబుఁగూడ
భంగ మొనరింపఁజాలిన భంగినొప్పు. 305

తే॥గీ॥ 1 * బొమలు ముడివడనేలేదు మోమునందు
పెదవియొక్కించుకేనియు నదరలేదు
2 * ఎఱ్ఱవాఱదు గోరంతయేనిదృష్టి
రిపునృపబలంబులెల్ల నిర్జింపఁబడియె 306

## ద్రవ్యవిశేషోక్తి

తే॥గీ॥ గజములా లేవు రథములా కానరావు
హయములుగనంబడవు. పత్తిచయము లేదు

---

1 * భ్రుకుటిగంధ మేర్పడలేదు ముఖముమీద
2 * కన్నుఁగవయించుకయును రక్తంబుగాదు,

నాతులకటాక్షదృష్టుల చేతనే భు
వనము లీమూఁడును జయింపఁబడుచునుండె. 307

హేతువిశేషోక్తి

తే॥గీ॥ రథమునకుఁ జక్రమొకటి. సారథి వికలుఁడు
హయములా! విషమము లిట్లయ్యును రవి
బహుళ తేజోవిశేషవిభ్రాజియగుట
నాక్రమించుచునేయుండె నాకసంబు. 308

తే॥గీ॥ ఇద్ది హేతువిశేషోక్తి. యిందుఁ దేజు
గలఁడనువిశేషణంబొండు గలదు కాన
లాతి భేదముల్ గూడఁ గల్పనము సేయ
నియ్యదియ క్రమమాచ ర[illegible]చుండు. 309

ఇది విశేషోక్తిచక్రము

తుల్యయోగితాలంకారము.

తే॥గీ॥ చెప్పఁదలఁచిన గొనమున గొప్పఁదనము
గలుగువారితోఁ బోల్చి యొక్కని నుతించు
కొఱకునైనను నిందించుకొఱకునైన
నొగిని గీర్తించినం దుల్యయోగితయగు. 310



తే॥గీ॥ యముఁడును గుబేరుఁడున్ సహస్రాక్షుఁడుం బ్ర
చేతసుఁడును నీవును లాతినృపుల
నన్వయింపక మీయంద యన్వయించు
లోకపాలాఖ్య వహియింతు రేకరీతి. 311

క. హరిణాక్షుల సంగతములు
మెఱుపుల విలసితములున్ నిమేషద్వయమున్
దిరములుగానుండవు ఘన
విరచితములగుచు స్వయముగ వెలసినవయ్యున్. 312

విరోధాలంకారము.

తే॥గీ॥ ఎటవిశేషంబుఁ జూపుటకే విరోధ
మమరియు[illegible]ట్టి పదార్థములకు
సుకవిచేత సంసర్గంబు చూపఁబడునో,
అది స్మరింపంగఁబడు విరోధాఖ్యతోడ 313

తే॥గీ॥ వర్ధిలున్ రాజహంసల వాసితంబు
మదముచేత నత్యంతంబు మంజుళమయి
క్షీణమగు సౌష్టవంబు నశించిపోవు
చుండఁగా నెల్లయెడల మయూరరుతము. 314

తే॥గీ॥ ప్రావృషేణ్యపయోధరపటలిచేత
నభము సకలమ్ము మిక్కిలి నల్లవడియె

గాఢరాగంబుచేత సంక్రాంతమయ్యె
జగములందెల్లయెడలను జనులమనము 315

తే॥గీ॥ నడుము మిగుల సన్నము జఘనము ఘనంబు*
అధరమరుణంబు. కన్దోయి శ్యామలంబు
నాభి నతము. చన్దోయి సమున్నతంబు
స్త్రీల నెమ్మనెవాని హింసింపకుండు. 316

తే॥గీ॥ నల్లకలువలఁబోలిన నయనయుగము
సరసిజమువంటి మోము. బిసయుగళంబుఁ
బోలు కేల్దోయి రంభోరువులు గలిగియుఁ
బడతి! నీరూపు నాకుఁ దాపంబుఁ గొల్పు. 317

తే॥గీ॥ గాలిచేత నుద్యానవనాళిలోన
రేఁగిన రసాలచంపక రేణు
విరహబాధితులగువారి వీక్షణముల
బాష్పజలసమృద్ధిని స్పృశింపకయుఁ గూర్చు 318

తే॥గీ॥ తరుణి! కృష్ణార్జునానురక్తయునగుచును
దావకీనయా దృష్టి కర్ణావలంబ
యౌవనికింక విశ్వాస్యయయ్యెడి ననంగ
నిట్లు బహువిధ మీయలంకృతి కనఁబడు. 319

ఇది విరోధచక్రము.

---

* జఘనంబు లావు.



అప్రస్తుతప్రశంసాలంకారము.

తే॥గీ॥ అపరికృతనుతి యప్రస్తుతప్రశంస
పెఱల నెవ్వరినేని సేవింపఁబోక
జీవనము సేయుచుండును జింత లేక
హరిణములు ఘోరకాననాంతరములందు. 320

తే॥గీ॥ క్ష్మాపతుల ననువర్తించి కష్టపడి మ
నస్వి యొకఁడు నిర్విణ్ణమానసముతోడ
హరిణవృత్తి నప్రస్తుతంబైన దాని
నంచితంబనుచుం బ్రశంసించుచుండె. 321

---

వ్యాజస్తుతి అలంకారము.

తే॥గీ॥ దూషణముఁ జేసినట్లుగా స్తుతియొనర్ప
నది దలిర్చు వ్యాజస్తుతి యనెడి పేర
దోసములయట్లు పైపైకిఁ దోఁచెడి గుణ
బృందమునకె సన్నిధి లభియించు నిచట. 322

తే॥గీ॥ భూమినెల్ల జయించెను బూర్వమందుఁ
బరశురాముండు దాను దాపసుఁడయయ్యు
నీవును జయించియుంటివాభూవలయమె
మనుజనాథుండవయ్యును మదము వలదు. 323

తే॥గీ॥ శ్రీనల పురాణపురుషుని చెంతనుండి
చీలఁదీసి భుక్తముగల్గఁ జేసికొంటి
భాస్వదిక్ష్వాకువంశ సంభవుఁడవైన
నీకుఁ దగునయ్య? యిది యవనీతలేశ! 324

తే॥గీ॥ అగుచునుండె భుజంగభోగాతిసక్త
తావకకళత్రమైనట్టి ధరణిదేవి
నీ యహంకారమేల? యమేయమగుచు
మింటఁ బాఁకుచునుండెడి మేదినీశ! 325

తే॥గీ॥ ఇట్లు శ్లేషానువిద్ధంబు లితరములును
నైన వ్యాజస్తుతిప్రకారాంతరముల
విగత పర్యంతమై యుండు విస్తరంబు
నెల్లనున్ సూక్ష్మబుద్ధు లూహింపవలయు. 326

---

నిదర్శనాలంకారము.

తే॥గీ॥ తొడరి యర్థాంతరప్రవృత్తుండొనర్చు
తత్సదృశకించిదర్థనిదర్శనంబు
తగు నిదర్శనాలంకారతన్ నిదర్శి
తంబసత్ఫలమైన సత్ఫలితమైన 327



తే॥గీ॥ భానుఁడుదయించుచున్ సమర్పణము [illegible]
శ్రీలను సమృద్ధిగా సరసీజములకుఁ
గలిమికి ఫలంబు సుహృదనుగ్రహమటంచు
క్షితిని జనులను భావింపఁ జేయఁబూనె. 328

తే॥గీ॥ రాజునకు సరిపడనివారలకు సద్య
మున నగు దురంతత నొగి సూచనసలుపుచు
శీతకరకరములచే స్పృశింపఁబడిన
ధ్వాంతరాజి పరాభవింపంబడియెడి. 329

---

సహోక్త్యలంకారము.

తే॥గీ॥ ఒకటి యొకదానితోఁగూడ నొక్కక్రియయొ
యొకఁడగుగుణంబొ గలిగినట్లుక్తమైనఁ
బరగఁగ గుణక్రియాసహభావకథన
మయ్యది సహోక్తి యనఁగఁబ్రఖ్యాతమగును. 330

తే॥గీ॥ రాత్రులివ్వి యిపుడుదీర్ఘములఁగాఁగఁ
దొడఁగె నాదుశ్వాసంబులతోడఁగూడ
చంద్రభూషలౌచు మదంగచయముతోడఁ
గూడనే పాండురంబులుగూడ నగును. 331

తే॥గీ॥ వర్ధమానంబ[illegible]డై యాంధ్రజనుల
మూర్ఛతో[illegible]గ్రామాన్నవిపూలగుత్తి
నడచుచుండెను వారిప్రాణములతోడ
మలయశైలసమాగతమారుతంబు. 332

తే॥గీ॥ పరభృతరుతంబులక్ మనోహరములగుచుఁ
బరిమళసమేతవనవాతభరితములయి
వర్ధిలంజొచ్చెడి వసంతవాసరములు
ప్రజలలోని యానందభరములతోడ 333

సుకాంతి॥ ఉదాహృతి, ప్రదర్శనం, బిదిట్లుకొన్ని దెల్పెడిక్.

ఇదిసహోక్తిచక్రిము.

---

పరివృత్త్యలంకారము

తే॥గీ॥ అర్థముల వినిమయము కావ్యజ్ఞులైన
వారు పరివృత్తియనఁగ నొప్పారుచుండు
దానిరూపంబు నిచ్చోనిదర్శనంబు
గాఁగ నొకదానినిప్పుడు కనుపఱచెద. 334

తే॥గీ॥ అవనిపతులకు శస్త్రప్రహార మొసఁగి
నీదుబాహువు కైరవసిర్మలమయి



చాలకాలమునుండి యొగ్ద[illegible]
కొనఁబడిన * వారికీర్తిఁగొల్లగొనిరి. 335

ఆశీరలంకారము.

తే॥గీ॥ * సమభిలషితార్థవిషయకాశంసనంబు
ఖ్యాతిఁగాంచు నాశీరలంకారమనఁగ
స్వప్రకాశ మవాఙ్మనస ప్రమేయ
పదము పరమాత్మ మిమ్ముఁ గాపాడుఁగాత. 336

---

మతాంతరాలంకారములీయలంకారములలో
అంతర్భూతములగుట

తే॥గీ॥ ఆససందేహము ననన్వయంబుఁగూడ
వెలయుచుండు నుత్ప్రేక్షావిభేద మగుచు
సంకీర్ణము
బహ్వలంకార సంసృష్టి పండితులగు
వారు సంకీర్ణమనఁగఁ బొల్పారుచుండు. 337

సంకీర్ణభేదములు

తే॥గీ॥ అన్నియును సమకక్షము లగుచునుంట
తొడరి యంగాంగిభావంబుతోడ నుంట

---

* తద్యశంబును.
* అభిలషితవస్తు విషయకప్రార్థనంబు

యని యలంకార సంసృష్టి సరయువలయు
రెండు తెఱగులఁ బొల్పారుచుండు గతులు. 338

### అంగాంగిభావసంకరము.

తే॥గీ॥ 1 భవదుదారాననప్రభావై భవముఁ బ
యోరుహంబు లాక్షేపించుచుండె ముగుద !
మహిపయిం గోశదండసమగ్రుఁడైన
వానికుండునె? దుష్కరంబైన దొకటి 339

### సమకక్షసంకరము

తే॥గీ॥ 2 అంగములఁ బూయుసది వ్రాలె నమరెఁదమము
కాటుకఁగురియునది వ్రాలెఁ గ్రాలె సభము
చెనటులైనట్టి వారల సేవవలెను
విఫలతం గాంచుచుండెను వీక్షణంబు. 340

### శ్లేషసంకరము

తే॥ ఎల్లవక్రోక్తు లందుఁ బ్రాయికముగఁబరి
పుష్టినొసఁగుచు శోభకుఁ బొల్చుశ్లేష
మొగి స్వభావోక్తి యనఁగ వక్రోక్తియనఁగ
వాఙ్మయము రెండు తెఱఁగుల వఱలుచుండు. 341

---

1 ఉపమకు అర్థాంతరన్యాసమంగము. అర్థాంతరన్యాసమునకు శ్లేషము అంగము.

2 ఉపమయు ఉత్ప్రేక్షయు పరస్పరనిరపేక్షములు.



### భావికము

తే॥ అందు ప్రబంధవిషయమైనట్టి గుణము
భావికంబగు ననుమఁ గావ్యజ్ఞులెల్లఁ
గబ్బముల సిద్ధియగు దాఁకఁ గదలకుండు
కవి యభిప్రాయమది భావమవుచునుండు. 342

తే॥గీ॥ వస్తుపర్వంబు లొకదానివలన నొకటి
యన్నియు నుపకారంబుల నందుచుంట
విఫలముగ విశేషణముల వేయకుంట
స్థానములయందు వర్ణనల్ సలుపుచుంట. 343

తే॥గీ॥ మిపుల గంభీరమైన వస్తువునయితము
భాషిత క్రమబలమున వ్యక్తమగుట
అంతయు నిది భావాయత్తమగును గాన
ఆర్యు లిద్దాని భావికంబని తలఁతురు. 344

---

తే॥గీ॥ లలిని సంధ్యంగ వృత్త్యంగ లక్షణాదు
లాగమాంతరమునయందు నతిశయముగ
వర్ణితము లయియుండెను. వాని గూడ
నిచ్చగింతును నే నలంకృతులటంచు. 345

తే॥గీ॥ వితతమైన యలంకారవిస్తరమును
జాలఁగ ననంతమా దాని సంగ్రహించి

పరిమితముగఁ బ్రసిద్ధమా పద్ధతియిది
యంచితంబుగ నే వివరించినాఁడ. 846

తే॥గీ॥ వాగ్విషయము మించుచుఁ బరివర్తమాన
ములగుచుండు నట్టి విశేషములను మిగులఁ
జక్కఁగా వివరింపఁగఁ జాలియుండు;
నలఘుతరమైన యభ్యాసబలమొకండె. 847

ద్వితీయపరిచ్ఛేదము.

సమాప్తము.

శ్రీ

# తెలుఁగు కావ్యాదర్శము.

## తృతీయపరిచ్ఛేదము.

### యమకము.

తే॥గీ॥ అవ్యపేతాత్మకము వ్యపేతాత్మకంబు
నయిన వర్ణాళివ్యావృత్తి యమకమగును
ఆదిమధ్యాంత గోచరంబగుచునుండి
తనరుచుండెడి నదియుఁ బాదములయందు

### అమిశ్రయమక భేదములు.

సీ॥ ప్రథమపాదాదిమభాగస్థము ద్వితీయ
పాదాదిభాగవిభ్రాజితమ్ము
మూఁడవ పాదంబు మొదట వర్తిలునది
నాల్గవపాదంబునన్ మొదటిది
ఆదిమపాదమధ్యస్థంబును ద్వితీయ
పాదమ్ముననన్ మధ్యభాగవర్తి
మూఁడవదగు పాదమునయందు నడిమిది
నాల్గవపాదంబునన్ నడిమిది

గీ॥ ఆదిపాదాంతభాగంబునందలిది ద్వి
తీయపాదాంతవర్తి తృతీయపాద

మందుఁజివరది నాల్గవయంఘ్రినిఁజివ
రది యన సమిశ్రయమకముల్ పదియు రెండు 2

### మిశ్రయమకభేదములు.

సీ॥ ఆద్యద్వితీయాంఘ్రులందు వర్తిలునది
ప్రథమతార్తీయాకపాదవర్తి
ఆద్యచతుర్థపాదావస్థితంబును
మధ్యపాదద్వయీమధ్యగతము
సరిపాదముల రెంట జానగునట్టిది
యంత్యపాదద్వితయమునఁగలది
ఆద్యపాదత్రితయమున నిబద్ధంబు
నాదిద్వయచతుర్థపాదగతము

గీ॥ ఆద్యపాదాంత్య పాదయుగాశ్రయంబు
దాదిమేతర నాపాదత్రయాధికరణ
మఖిలపాదగతంబన యమకములివి
పరగుచుండు మిశ్రంబులు పసునొకండు. 3

గీ॥ కలసియుండుట యనియెడి కారణమున
వానిభేదమ్ము లెన్నిరో యావళులుచుండు
సుకరములు దుష్కరమ్ములిచ్చోట వాని
లోనఁ గొన్నింటిఁ జూపంగఁ బూనినాఁడ 4



### ప్రథమపాదగతము. అవ్యపేతము. అమిశ్రాదిభాగయమకము.

కం॥ ♦మానము మాన.♦ మునుపలెన్
మానసమున ననకు. ప్రియునిమానసము త్రపా
ధీనంబగునట్లుగ బిగి
గా నతనిం గౌగిలింపు కంఠమునఁదమిన్ 5

### అదే ద్వితీయపాదగతము

కం॥ మదిరనినాదము చేతను
♦మదనమదన♦వావతారమానవినాశా
స్పదములయిరి మదిరాక్షులు
మదము లడఁగె రాజహంసమండలికెల్లన్ 6

### అదియే తృతీయపాదగతము

కం॥ పతిపీవగుటను రాజ
న్వతులయిరి ధరంగలట్టి ప్రజలెల్లరు నో
♦చతుర! చతుర♦బ్ధిరశనా
న్వితధరణీవరణభరణవిలసితవిభవా! 7

### అదే చతుర్థపాదగతము

కం॥ మహితపరాక్రమభరదు
స్సహభటజితులై త్వదీయశత్రుపులగువా
రహిఁరిపునగరికరిగినా
♦రహితరహిత♦మయ్యె దేశ మవనీనాథా! 8

ప్రథమద్వితీయపాదగతము. అవ్యపేతము.
మిశ్రాదిభాగయమకము.

కం॥ ♦మధురమధుర♦సధురావహా
♦మధర. మధర♦భావయోజితాబ్జములు కనుల్
మధులిడ్భ్రమమధుకృతబహు
విధవిభ్రమములన వానిబెళుకుల్ వెలయున్ 9

అదే ప్రథమతృతీయపాదగతము

కం॥ ♦వారణవారణ♦చతురులు
వీరులు కరితురగములును వెలయుట జనతా
♦మారణ మారణ♦మున నగు
మారా! నీవెదియు లేక మడియింతు మమున్ 10

అదే ప్రథమచతుర్థపాదగతము

కం॥ ♦రాజదరాజ♦దరినృపప
రాజయహేతుప్రతాపరాజితులై భూ
మీజయ మొనర్చి వసుధా
♦రాజను రాజను♦తతృప్తి రసనింతురినుల్ 11

ద్వితీయతృతీయపాదగతము. అవ్యపేతము. మిశ్రము.

ఆదిభాగయమకము.

కం॥ విలసత్సహకారలతా
♦కలికకలిక ♦ లాపముమురంగాం బరభృతికా



♦కలనాకలనా ♦ దము విర
హుల నుత్కలికాకుల హృదయులుగ నొనర్చెన్ 12

అదియే ద్వితీయచతుర్థపాదగతము.

కం॥ అహితమలయాద్రి చరవా
♦తహతత, హత ♦ శశధర కరదారుణతాపా
సహత, భవద్విరహదశాఁ
♦సుహృదసుహృద♦యుఁడగు నన్ను సోలఁగఁ జేసెన్ 13

అదియే తృతీయచతుర్థపాదగతము

కం॥ జలజమధువ్రగోలఁ గఁ బెఱ
యలరుల మధువానమానియళులరి గెరుతుల్
♦మలయ, మలయ ♦ మారుతస్మృతి
♦నళిన నళిన ♦ మెదియుఁ జాలదాకర్షింపన్. 14

అదే ప్రథమ ద్వితీయతృతీయపాదగతము

కం॥ ♦ సారససారస ♦ జలకా
♦ సారగసారగ ♦ శనాద సహితమరాళీ
♦ వారమవారమ ♦హిళ నా
మారవికారమున విరహిమారకమయ్యెన్. 15

అదే ప్రథమ ద్వితీయ చతుర్థ పాదగతము.

ఆ॥ ♦ విషమువిషము♦ శరుఁడుఁ వీనికిసాయంబు
♦ మలయుమలయ ♦ నిలునిమలయుఁ జేసి

నలుపుచుండె. వాని సాధనంబులఁ జంద్రి
♦ కలయకలయఁ ♦ బెఱలగాధలేల? 16

అదే ప్రథమ తృతీయ చతుర్థపాదగము

కం॥ ♦ మానినిమానిని ♦ రంతర
మానముఁ గైకొనునుగాక స్మరపరవశయై
♦ తానవతానవ♦ తను వల
♦ మానసుమానసు♦ని నన్నుమన్ననతోడన్. 17

అదే ద్వితీయ తృతీయ చతుర్థ పాదగము

కం॥ మారవశున న్నెగలిచెను
♦ నీరజ నీరజ ♦ మునీదునెమ్మొగము మనో
♦హారిణి! హారిణి!♦ కన్నుల
♦చారుత చారుత♦రవారిజరుచిఁ గెలువదే. 18

అదే పాదచతుష్టయగతము.

గీ॥ ♦పాటలాపాటలా♦ంశుక భ్రాజమాన
♦సౌరభా సౌరభా♦ స్వదసారసాస్య
♦భావితాభావితా♦న నాపాలిఁటికి సు
♦రమణి రమణి♦ నాహృన్మందిరమున నిమిడె. 19

ఆ॥ యమక మవ్యపేత మగు నిది పాదాది
గతము. చెప్పితి సవికల్పముగను.



ఆ వ్యపేతమైన యమకంబునఁ గల వి
కల్పములును గొన్ని దెల్పఁబడెడి. 20

ప్రథమద్వితీయపాదగమిశ్రవ్యపేతాదిభాగయమకము.

గీ॥ ♦సకల♦ రవపిక సహకారముకుళమున నె
♦సకల♦ మానినీమాననాశన మొనర్చె
మధురముసుగంధియీ మధుమానస మధు
కరనినాదమహాహ్లాదసరణి ధరణి. 21

అదే ప్రథమతృతీయపాదగతము.

క॥ ♦కరము♦ విపంచీతాడన
పరిచితమై యరుణరుచులఁ బరఁగెడితరుణీ
♦కరము♦ రమణతాడనమున
కుఱుకుంగర్ణోత్పలంబుఁ* గాని పాలయలుకన్. 22

అదే ప్రథమచతుర్థపాదగము.

క॥ ♦సకలాప♦విలసనములై
ప్రకటముగా నాడఁ దొడఁగె బర్హిణములు మే
ఘకదంబకంబు గురిసెను
సకలాపగ లతిసమృద్ధిసంగతి మెలఁగన్ 23

---

* నొగిఁగొనియార్షమైన్.

అదేద్వితీయతృతీయపాదగతము.

క॥ కలికి! భవన్మానమహా

♦కలికా♦మసమృద్ధి లుప్తిఁ గనె నీపలతా

♦కలికా♦ మహితాకృతిఁ గ

♦కలికా♦ నీ వెట్టిదశఁ గనుంగొనుదోకో. 24

అదే ద్వితీయ చతుర్థ పాదగతము.

గీ॥ చెలువు మీఱఁ గ్రీడాశైలశిఖరభాగ

♦చంద్రకాంత♦స్థలంబెక్కి జలదపఙ్క్తి

గన్గొనుచు నృత్యమొనరించుఁ గంపమాన

♦చంద్రకాంతం♦బు బర్హిణసముదయంబు. 25

అదే తృతీయ చతుర్థ పాదగతము.

పం॥ పరాధీశదర్పాధిపత్యంబు ఫ్రూవర్ణ

ధరాధీశ! నీబాహు తానేలు ధాత్రిఁ

♦వరాహీ♦భవద్దైత్య వైర్యుద్ధృతంబున్

♦వరాహీ♦శశీర్షాగ్ర భాగస్థితంబుౙ. 26

అదేప్రథమ ద్వితీయ తృతీయ పాదగతము.

క॥ ♦కరమ♦ హతశత్రురాజని

♦కరమ♦ త్వదీయంబు చూరకత్తిని బొడిచెౙ

♦కరమ♦ను నెత్తురు లొలుకఁగఁ

గరేణువులు సంజ మెఱయు ఘనములఁ బోలెన్. 27



ప్రథమతృతీయచతుర్థపాదగతము

పృథ్వి॥ పరాగతబలాఢ్యతా భటులు వైరిరాట్సైనలన్

బరాక్రమసమేతులై ప్రబలి పాఱఁద్రోలఁ ధరా

♦పరాగత♦తి తత్పదాహతిని బర్వ క్రమ్మెన్ వేసలి

♦పరాగత♦ మొకో! యనంగఁ గను[illegible]టన్. 28

ద్వితీయ తృతీయ చతుర్థ పాదగతము.

పృథ్వి॥ ముదంబాసఁగు మాకిలఁ భువనమోహనాకారుఁడై

♦సదానవ♦రదంతిరాట్ప్రభ విశారదపౌఢిమై

♦సదానవ♦ ఘనాఘనోల్లసితకాంతసన్మూర్తియై

♦సదానవ♦ వినాశనప్రథితుఁడైన సర్వాత్మతాౙ. 29

సర్వపాదగతము.

గీ॥ ♦కమల♦వలె లోకమోహనాకారమీవు

♦కమల♦భవసృష్టి నెవరికిఁ గలఁత నిడవు.

♦కమల♦విభము ముఖం బళిగర్వవార

♦కమల♦కావళి కల్వంతై క్రాలుఁ గనులు 30

ప్రథమద్వితీయములందును తృతీయచతుర్థములందును

అదియే విజాతీయము.

పృథ్వి॥ ♦ముదార♦చిత విభ్రమస్ఫురిత భూషణశ్రీలఁ దా

♦ముదార♦రమణాంతరంగకము లూచుచున్ నిచ్చలా

♦మదభ్ర♦మణచాతురిన్ బ్రజఘనస్తనగండలంబాడ గో
♦మదభ్ర♦మగుచుండఁగాఁ జనెన ఖంబుజాతాననల్. 31

ప్రథమతృతీయములందును ద్వితీయచతుర్థములయందును
అదియే విజాతీయము.

గీ॥ ♦ముదిత♦రో! నీకుసూక్తులు మృదుతనుఁ బిక
♦మా రుతం♦బులచేతను సారసమధు
♦ముదిత♦భృంగంబులాగానమునను మలయ
♦మారుతం♦బాగతిన్ నామమనను గొనెడి. 32

ప్రథమచతుర్థములందును ద్వితీయతృతీయములయందును
అదియె విజాతీయము.

గీ॥ ♦సురయమహీ♦శలసిగ్గును దళిమివేయ
♦నుతనుమధ్య♦లు స్వీన్నాస్యశోభ లెసఁగ
♦నుతనుమధ్య♦గణ్యుండగు సుభగుని, మన
♦సు రయమహీ♦మనొప్పఁగఁ గూడి సొక్కుచుండ్రు 33

తే॥గీ॥ ఇట్లుగ వ్యపేతయమకంబు నెనసియుండు
భేదముల వీనిగూడఁ జూపించినాఁడ
నవ్యపేతవ్యపేతాత్మయమకగత వి
కల్పములునైత మొకకొన్నిగల వెటులన 34



ద్విద్విపాద గతావ్యపేతవ్యపేత మిశ్రాదిభాగ యమకము.

తే॥గీ॥ ♦సాలసాల♦సాలోకనజాలమై ర
♦సాలసాల♦లతాకలికాళిఁ జూడ
♦బాలబాల♦మృణాళాంగి చాల దల్ల
* బాలఁ బాల♦నసేత నీపాలఁబడియె. 35

ద్విద్విపాద గతావ్యపేతవ్యపేత మిశ్రాదిభాగ యమకము.

తే॥ ♦కాలకాల♦క యెవ్వతె గాంచఁగలదు
♦తారతార♦క లాచ్ఛాదితములు గాఁగ
♦తారతార♦శ్వ్యరసితవిస్తృతవర్ష
♦కాలకాల♦ పయోదముల్ గ్రమ్ముకొనుట 36

అదే పాదచతుష్టయగతము

కం॥ ♦యమయ మ♦ది నిలిచెడి. నపా
♦యమయమ♦ యయ్యె నిశ తాననంతంబగుచుఁ
♦యమ యమ♦రపురి కరిగె. న్యా
♦యమ యమ♦నమశక్యమగుట యమపురగతియుఁ 37

గీ॥ కలదుపాదాదియమకవికల్ప వితతి
నడక యీాదృశంబు యమకాంతరములైన
వెలయుచుండు నిట్లే వికల్పింపఁబడఁగఁ
దగినవగుచు మిక్కిలిగ సత్కావ్యములను. 38

---

* బాలబాలపాశజితాభ్రపాళిఁ బోవు.

గీ॥ విస్తరంబగునని మది భీతి గలుగ
భేదముల నశేషముగఁ జూపింపదలఁప
దుష్కరాభిమతంబులై తోఁచు కొన్ని
యిచట వివరంబుగా వచియింపఁబడును. 39

పాదచతుష్టయగతమిశ్రావ్యపేతమధ్యభాగయమకము

ప్రమాణి॥ స్థిరా♦యతాయతా♦శయా
పరా♦యతాయతా♦రి రా
డ్వరా♦యతా యతా♦శ్రయా !
హరీ! ♦యతాయతా♦ ద్భుతా ! 40

ప్రతిపాదవ్యపేత మధ్యమధ్యభాగయమకము

తే॥గీ॥ సభ♦సుర♦లఁ బోలు భూ♦సుర♦ చంద్రులెల్ల
మహీ♦సుర♦భి నెన్నఁ జుక్క♦ సుర♦మణిని బోలు
నీ♦సుర♦తఁ గూర్చు భా♦సుర♦నిత్యదాన
గుణ♦సుర♦భిత గాంభీర్య♦సుర♦గుణాకరంగ, 41

సర్వపాదగతమిశ్రావ్యపేతాంతభాగయమకము

తే॥గీ॥ పడఁతి కగ్గలమయ్యెను బాండి♦మదము
పంచశరబాధ* గోపన ప్రౌఢి♦మఁదము
నెఱుఁగరెవరనిమీ బోంట్లు నెంత్రు ♦మదము
బుద్ధికెగఁదట్టు; సఖికి నూర్పుము ప్ర♦మదము. 42

* పంచశరబాధ గోపన ప్రౌఢిమదము.



అవ్యపేతవ్యపేతాంతభాగయమకము
పాదచతుష్టయగతము.

ప్రమాణి॥ కృతీ కృతా ♦నతి నతీ
వ్రతుష్టిదా ♦నతీ నతి
క్షణతా భరా ♦నతీ నతీ
కృతా సురా ♦నతీ నతీ 43

మిశ్రవ్యపేతమధ్యాంతయమకము
ప్రతిపాదగతము.

తే॥గీ॥ స్మితవితతి♦ చేత♦ మృదుళభాషితము ♦చేత
సొలపునెన్నడ♦చేత♦ వాల్చూపు ♦చేత
* గబ్బిగుబ్బల♦చేత♦ జఘనము ♦చేత
యముని♦చేతఁ♦ జిక్కితి నిది యతివ ♦చేఁత 44

అవ్యపేతవ్యపేత మధ్యాంతయమకము
ప్రతిపాదగతము.

తే॥గీ॥ మాన్య భజ♦మానమాన♦ స ♦మానమాన
మహిత బహు♦మానమాన♦ సా♦మానమాన
సన్మువల ♦మానమాన♦సున్ ♦మానమాన
మనుపు గత♦మానమాన♦వా ♦మానమాన
ప్రతిపాదగత మిశ్రవ్యపేతాదిమధ్యయమకము. 45

*జృంభితము చేత జఘనవీక్షితము చేత

తే॥గీ॥ ♦సార♦సదళాయతాక్షి మ♦సార♦వేణి
♦సార♦ఘ మనోజ్ఞ ధారా ప్ర♦సార♦వేణి
♦సార♦సాను కృతారావ ♦సార♦వాణి
♦సార♦సాలయ పొల్చు [illegible]♦సార♦ తరణి 46

జేసిపాదముల మిశ్రావ్య [illegible]వ్యపేతాద్యంతయమకము
సరిపాదముల—అట్టిదే ఆదిమధ్యయమకము.

వంశస్థవృత్తము. ♦నయానయా♦లోకధనా ♦నయానయా
♦నయానయా♦ నాశ♦నయానయా♦తుధా
♦నయానయా♦ మ్యాతపనా ♦నయానయా
♦నయానయా♦ కల్ప♦నయానయా♦ శయా. 47

ప్రతిపాదమిశ్రవ్యపేతాద్యంతయమకము.

వంశస్థము. ♦రవా♦ధ్యభేరీస్ఫుటరాజగా♦రవా
♦రవా♦ధికత్రస్యదరాతి వీ♦రవా
♦రవా♦రణోద్ధత్యకరాళ! ఫే♦రవా
♦రవా♦కులాయోధనరంగభై♦రవా 48

అవ్యపేతవ్యపేతమిశ్రాద్యంతయమకము
ప్రతిపాదగతము.

పంచ॥ ♦పరాపరా♦ ధరావణాది భంజనా ♦పరాపరా
♦పరాపరా♦ దిభేదశూన్యభావనా ♦పరాపరా



పరాపరా♦ ద్వయాతిరిక్త భక్తితత్ ♦పరాపరా
పరాపరా♦క్రమాప్తగౌరవాధయా ♦పరాపరా 49

ప్రతిపాదగత వ్య[illegible] మధ్యాంతయమకము.

పంచ॥ మతా♦ చ్యుతా[illegible] నమన్మహారిభీ ♦మతా
మతా♦ఘుబృంద [illegible]నముప్రతాపధా ♦మతా
మతా♦శ్రితాప్త [illegible]సముద్ధయద్ధిసీ♦మతా
మతా♦వ్యగీ[illegible]♦మతా♦సమాశ్రితానుధీ♦మతా 50

అవ్యపేత వ్యపేతాది మధ్యాంతయమకము
ప్రతిపాదగతము.

సీ॥ సారసార♦గభీర! సకలారినృపసాహ
♦సారసార♦చనదోః♦సారసార
సారసార♦తిశరాన్య ప్రభాభూష♦
♦సారసార♦మణప్ర♦సారసార
సారసార♦ఘతుల్య ధీరనుభాషితా
♦సారసార♦స్య సం♦సారసార
సారసార♦స్వత సంచారపూరవి
♦సారసార♦జ్ఞాను♦సారసార

తే॥ యనఁగ నెడలేమి నెడగల్మి నవ్యపేత
మును వ్యపేతమునగుచుఁ బొల్పుఁగనుచుండు
నాదియందును మధ్యమందంతమందు
యమకమియ్యది నాల్గుపాదములయందు. 51

### సందష్టయమకము.

తే॥గీ॥ పూర్వాపరపాదముల యంతమును మొదలును
నాస్పదంబగు సందష్టయమకమునకు.
చెప్పఁబడినట్టి వానిలోఁ జేరినను స్వ
తంత్రముగ దీని గీర్తించెద నిట మరల. 52

తే॥గీ॥ కలితరాక్షస♦ హృదయస్థ ♦కామనాశ
కామనాశ♦ నాదిసురని ♦కరకృతార్చ
కరకృతార్చ♦నభక్త సుఖ♦ప్రకాశ!
ఖప్రకాశ♦మార్తాండ సంకాశ తేజ! 53

---

### సముద్గయమకము

తే॥గీ॥ పాదయుగమెద్దియైన నభ్యస్తమగుట
యగుసముద్గము భేదత్రయంబుతోడ
జేసిసరిపాదముల్ సరిజేసిచరణ
ములును రెండేసి యభ్యస్తములగుఁ గాన. 54

### సముద్గము

ప్రథమతృతీయపాదగము, ద్వితీయచతుర్థపాదగము.

కం॥ పరమ!హిమాచల ధీరా
దరపూరితభావజాతదమముదిత హారా!



పర!మహిమాచల! ధీరా
దరపూరితభావజాతదమముదితహారా! 55

### సముద్గము

ప్రథమద్వితీయపాదగము, తృతీయచతుర్థపాదగము.

తే॥గీ॥ శ్రీశ! తార విరావ విజిత సురారి
శ్రీశతార విరావవిజిత సురారి
వాసవాది వాచా స్పృష్ట పరమసుగుణ
వాస! వాదివాచాస్పృష్ట! పరమ! సుగుణ! 56

### సముద్గము

ప్రథమచతుర్థపాదగము, ద్వితీయతృతీయపాదగము.

పంచ॥ ఘనాఘన ప్రభావలోపకారి కాంతి విగ్రహా
వినాయకోహ్యమానపాద పీఠపాలితామృతా!
వినాయకోహ్యమానపాద పీఠపాలితామృతా!
ఘనాఘనప్రభావలోపకారికాంతివిగ్రహా! 57

---

### పాదాభ్యాసయమకము

తే॥గీ॥ రెంటికిఁ మూఁడిటికిని నాల్గింటికి నొగిఁ
బాదములకు నభ్యాసంబు వఱలఁగాన
నైకవిధము పాదాభ్యాసమనుసదియును
చక్కఁగా వ్యక్తమగు నిదర్శనములందు. 58

ప్రథమద్వితీయపాదగత పాదాభ్యాసము.

తే॥గీ॥ శ్రితమనోహరరూప విధృతకలాప
శ్రితమనోహరరూప విధృతకలాప
పారబృందావనవిహార తారహార
దేవకీగర్భసంభూత దివిజనేత! 59

ప్రథమతృతీయపాదగత పాదాభ్యాసము.

తే॥గీ॥ సుధర్మాధిరూఢాతి శుధ్యద్గుణాఢ్యా
బుధానందసంధాయి పూజార్హశీలా!
సుధర్మాధిరూఢాతి శుధ్యద్గుణాఢ్యా!
సుధాస్వచ్ఛసత్కీర్తి శోభాధురీణా! 60

ప్రథమచతుర్థపాదగత పాదాభ్యాసము

తే॥గీ॥ విజితవిషమాంబకాభిఖ్య విమలసౌఖ్య
సాధుజనరంజనక్రియాచణగుణగణ
భక్తభరణయశోభరాభరణచరణ
విజితవిషమాంబకాభిఖ్య విమలసౌఖ్య 61

ద్వితీయతృతీయపాదగత పాదాభ్యాసము.

తే॥గీ॥ అరికరాళభవజ్జైత్ర యాత్రలందు
భూపరాగంబుతో దిశల్ ముట్టుఖ్యాతి
భూప! రాగంబుతో దిశల్ ముట్టుఖ్యాతి
యునెడిచిత్రితరోదంత మనని వెలయు 62



ద్వితీయచతుర్థ పాదాభ్యాసము.

తే॥గీ॥ వసుధనిలుపునాదు బలమని భవదీయ
భుజగశక్తి గర్వపూర్తి నెగడు
నేనుమోయనేల నిలిచెడినని శేష
భుజగశక్తి గర్వపూర్తి నెగడు. 63

తృతీయచతుర్థపాదగ పాదాభ్యాసము.

తే॥గీ॥ నన్నుగాపాడు శివుఁడు స్వాంతమునఁదోఁచి
ప్రొల్లసత్కరుణారసాంబునిధివీచి
చంద్రఖండోత్తమాంగభూషణసితరుచి
చంద్రఖండోత్తమాంగభూషణ సితరుచి 64

౧, ౨, ౩ పాదముల పాదాభ్యాసము.

తే॥గీ॥ బంధురాజీవరవిభానుభావరమ్య
బంధురాజీవరవిభానుభావరమ్య
బంధురాజీవరవిభానుభావరమ్య
యఖిలలోకప్రియంబు నీయభ్యుదయము. 65

౧, ౨, ౪ పాదముల పాదాభ్యాసము.

తే॥గీ॥ జన్యవసుమతీశరభరజస్స్వభావ
జన్యవసుమతీ శరభరజస్స్వభావ
భవదుదారమనీష భూపప్రభావ
జన్యవసుమతీ శరభరజస్స్వభావ.

2, 3, 4 పాదముల పాదాభ్యాసము.

తే॥గీ॥ శ్రీహరీ! నన్ను గరుణ రక్షింపుమయ్య
యనవహిత భావనాశన వినయకరణ
యనవహిత భావనాశన వినయకరణ
యనవహిత భావనాశన వినయకరణ. 67

4 పాదముల పాదాభ్యాసము.

తే॥గీ॥ హారికరాస్పర్శమహాతత మోవనంబు
హారికరాస్పర్శమహాతత మోవనంబు
హారికరాస్పర్శమహాతత మోవనంబు
హారికరాస్పర్శమహాతత మోవనంబు. 68

పాదాభ్యాసోపసంహారము.

తే॥గీ॥ చరణమున కొక్కపరి రెండుసార్లు మూఁడు
సారులావృత్తి యగు నిదర్శనములివ్వి

---

పద్యాభ్యాసము.

చూపఁబడు నింక యుక్తార్థమై పరఁగెడి
పద్యములజంట పద్యగాభ్యాసమనుచు. 69

పద్యాభ్యాసము. విష్ణుస్తుతి.

ఆ॥వె॥ ఉద్ధృతస్వమిత్ర! యుపచితాసురజైత్ర
పరవినాయకోత్థ పాదపద్మ



వృషవరేణ్యవాహ విషధరాసితదేహ
అద్రిజామనఃప్రియకృదభిఖ్య! 70

శివస్తుతి.

ఆ॥వె॥ ఉద్ధృతస్వమిత్రి! యుపచితాసురజైత్రి
పరవినాయకోత్థ పాదపద్మ
వృషవరేణ్యవాహ విషధరాసితదేహ
అద్రిజామనఃప్రియకృదభిఖ్య! 71

మహాయమకలక్షణము.

తే॥గీ॥ పాదములు నాల్గు నొక్కరూపమున నుండఁ
బాదఖండంబులకును నభ్యాసమొదవి
యుండుట మహాయమకసంజ్ఞ నొప్పుచుండు
యమకరచనమయ్యాది పరంబగుచునుండు. 72

మహాయమకము

పం॥ స్వసారమా స్వసారమా స్వసారమా స్వసారమా
స్వసారమా స్వసారమా స్వసారమా స్వసారమా
స్వసారమా స్వసారమా స్వసారమా స్వసారమా
స్వసారమా స్వసారమా స్వసారమా స్వసారమా 73

విజాతీయమిశ్రయమకము

పం॥ *ధరాధరా ప్రకంప్య ధీరతాధరాధరావరా
వరా మహీయ ఆదరార్హ పాప శామహీనతా

---

*౧ పాదమున—అవ్యవహితాదిమధ్యయమకము. ధరా,ధరా,
౨ పా, బహువర్ణవ్యపేతమధ్యయమకము. మహీ, మహీ,

*నతాంతరంగరూప రంగ న[ర్త]కాబ్జ శేఖరా
ఖరాతిమూఢభావలీన కల్మషావలీ హరా: 74

---

### ప్రతిలోమయమకలక్షణము

తే॥గీ॥ పద్యపాదంబునందును బద్యఁపునగ
పాలునను బద్యమందును బ్రాతిలోమ్య
మునఁ గనంబడు నావృత్తి దనరుసు బ్రతి
లోమయమకంబునాఁ బ్రతిలోమమగుట. 75

### పాదప్రతిలోమయమకము

తే॥గీ॥ మనమ కలకనక మనుమ మహిమ తగ
గతమహిమ మనుమ కనకకల కమనమ
కలిక కలికలనలకలకులుకు కలిమె
మెలిక కులుకులకలనలకలిక కలిక 76

### పద్యార్ధప్రతిలోమయమకము

తే॥గీ॥ నళినసయన జలజనమనదరదమన
వినుతి మిసిమిలలితచహాసనగతగమి

3 పా, వర్ణద్వయవ్యపేతమధ్యయమకము. రంగ, రంగ,
౪ పా, వర్ణచతుష్టయవ్యపేతమధ్యయమకము. వళీ, వళీ
పాదసంధుల } అవ్యవహితాంతాదియమకము సందష్టయమకమును { వరా, వరా / [illegible], నశా / ఖరా, ఖరా



మిగతగనస హాచతలలి మిసిమితినువి
నమదరదనమనజలజనయననళిన. 77

### పద్యప్రతిలోమయమకము

తే॥గీ॥ కనకనమనతనుసుతనువినుతభవన
నలినదమదసరసనయన మదనమన
వరదయభయచరపదమపరదసమయ
సరసతమభిదసరసవిసరహిమరవి 78

తే॥గీ॥ విరమహిరసవిసర సదభిమత సరస
యమసదరదమదపర చయభయదరవ
నమనదమన యనసరసదమదనలిన
నవభతనువినుతసునుతనమనకనక 79

ఇది యమకచక్రము.

---

### గోమూత్రికాబంధలక్షణము

తే॥గీ॥ పద్యమున రెండుసగముల వర్ణములను
నడుమునొక్కొక్క వర్ణంబు విడిచిపెట్టి
వర్ణములకేక రూపత వఱలఁజెప్ప
నమరు గోమూత్రికాబంధ మనుకరంబు, 80

అర్ధగోమూత్రికాబంధము

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శ్రీ | ధు | ప | ము | ద | మా | న | న | ల | ఁజే | మ | వె | హి | ముల్ |
| నా | ని | ద | ను | మ | న | ము | మె | ఁగ | య | న | మ | మ | |
| నా | ము | హ్లా | య | త | తా | వ | ద | న | ఁజే | ఁద | రు | హి | తుల్ |

కం॥ శ్రీనాధునిపదమును దమ
మానసమున మెలఁగఁ జేయ మనవె మహిమముల్
నానామునిహ్లాదయనుతమ
తానవముద మెసఁగఁ జేయఁదనరు మహి మతుల్ 81



మతాంతరమండలి గోమూత్రికాబంధము

తే॥గీ॥ నడుమ నొక్కొక్కవర్ణంబు విడిచి వర్ణ
సామ్య మేర్పడు నట్లుగాఁ జరణయుగము
రెండుసగములో పద్యముల్ రెండొ చెప్ప
నమరు గోమూత్రికాబంధమనుకరంబు

పాదగోమూత్రికాబంధము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | వి | జి | వ | డు | షి | ర | ఁడు |
| శ్రీ | రా | త | త్సుం | బు | వ | దు | |
| | క | ద్భు | వీ | డు | త | ల | రు |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | ప | ర్వా | ణ | మ | త్క | మ |
| తా | ని | ప | క్ర | ద | భీ | |
| | వి | ద్ర | రా | మో | స్త | తి |

తే॥గీ॥ శ్రీవిరాజితవత్సుండు బుషివరదుఁడు
శ్రీకరాద్భుతవీత్సుండు బుతవలదురు
తాపనిర్వాపణ క్రమదత్క భీమ
తావి నిద్ర పరాక్రమో దస్తభీతి. 82

## అర్ధభ్రమ సర్వతోభద్రముల లక్షణములు.

కం॥ అర్ధభ్రమమందును ప, ద్యార్ధభ్రమణమును భ్రమణమన్నిగతులతో
వర్ధిలిన నొప్పుకొనుచుం, దుర్ధర నద్దాని సర్వతోభద్రముగన్ 83

### అర్ధభ్రమము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| సీ | తా | జా | సీ | ఙ్ఞా | నా | ధా | రా |
| తా | తా | తా | తా | ను | ఙ్ఞా | బా | ధా |
| జా | తా | తం | కా | ర్చా | ను | ఙ్ఞా | నా |
| సీ | తా | కా | మా | స్వ | ర్చా | ను | ఙ్ఞా |
| ఙ్ఞా | ను | ర్చా | స్వ | మా | కా | తా | సీ |
| నా | ఙ్ఞా | ను | ర్చా | కా | తం | తా | జా |
| ధా | బా | ఙ్ఞా | ను | తా | తా | తా | తా |
| రా | ధా | నా | ఙ్ఞా | సీ | జా | తా | సీ |

విద్యున్మాల—సీతాజానీ ఙ్ఞానాధారా, తాతాతాతానుఙ్ఞాబాధా
జాతాతంకార్చానుఙ్ఞానా, సీతాకామాస్వర్చానుఙ్ఞా 84



### సర్వతోభద్రము.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రా | మా | మా | నా | నా | మా | మా | రా |
| మా | మా | మా | మా | మా | మా | మా | మా |
| మా | మా | నా | ధా | ధా | నా | మా | మా |
| నా | మా | ధా | నా | నా | ధా | మా | నా |
| నా | మా | ధా | నా | నా | ధా | మా | నా |
| మా | మా | నా | ధా | ధా | నా | మా | మా |
| మా | మా | మా | మా | మా | మా | మా | మా |
| రా | మా | మా | నా | నా | మా | మా | రా |

విద్యున్మాల—రామామానానామామారా, మామామామామామామామా
మామానాధాధానామామా, నామాధానా నాధామానా 85

తే॥గీ॥ స్థానవర్ణస్వరంబులం దైన నియతి
గణితమయ్యెను జతురాదికముగ దుష్క-
రంబులందునఁ దత్ప్రదర్శనము సేయు
వాఁడ. నితరంబు సుకరమై పరఁగుచుండు. 86

దీర్ఘచతుస్స్వరనియమము.

సావిత్రి॥ రామా సామా రామా
కీమా భీతీ నీ శ్రీ
రోమోద్బోధోద్యోగో
త్ప్రే మే భేంద్రే ద్యేటే. 87

విద్యున్మాల॥ రారా రాధానాథా శ్యామా
భీరీధీవీధీశ్రీకీర్తి
మోరోయోగోద్యోతోల్లోచో
త్స్నే రేషే ట్లే జేపే నేఁడే 88

హ్రస్వత్రిస్వరనియమము.

కం॥ క్షితివిజితిస్థితివిహితి
వ్రతరతపరతరమహాత్ప్రవరహర్షకర
స్తుతులురుగుణులు కురువులు సు
చతురులగుచు భువి జనులకు సలిపిరిముదముఁ 89

---

“సప వాద్య సఉశ్వః” అనికఠోపనిషత్తు.



దీర్ఘద్విస్వరనియమము.

వి॥ శ్రీవీధీధీరతీశీలీ
భీపీతీనీవీతీనీతీ
నీవేజేయేదేమేత్మేలే
తేవేకేలేయేవేనేఁడే. 90

దీర్ఘైకస్వరము.

తే॥ రామా స్వాత్మారామా రామా!
నామా ధ్యానా ఖ్యానా వామా!
కామానాక్రాంతాత్మావాసా
శ్యామాంగా సార్వాత్మ్యభ్యాసా! 91

---

స్థాననియమము.

నిరోష్ఠ్యము, చతుస్థానము.

తే॥ శ్రీకరాధకాచలశీల! సిద్ధజాల
కలశజాద్యధిగతలీల! కనకచేల!
హాతకపట! ధీర! నిఖిలశాస్త్రాధికార!
ఖలజననికార! యాగసత్కారకార! 92

నిరోష్ఠ్యమూర్ధన్యము, త్రిస్థానము.

కం॥ అళిలీలాలకలతికా
కలితకలాలయజయచయకథకాస్యలస

జ్జలజదళలలిత కాయత౯
జెలి లాలితయాతసహిత చెలఁగ లలి సఖా! 93

దన్త్యకణ్ఠ్యములతో, ద్విస్థానము.

౦॥ తదఘహతిసకలఖలగళ!
సదగదదా! దళదగదఘ! సత్కథ! దాతా!
గదగలధాతా! హతా!
దదదాదాతా! గతాగతగతా! తాతా! 94

ఏకస్థానము, కణ్ఠ్యవర్ణములు.

ఆ॥ వె॥ ఖగగ ఖగగ ఖగగ కగకగకగకగ
కాక కాక కాక గాక కాకి
ఖగఖగాఘకకక కాకాక కాకాఘ.
కఘగగాకకకక ఘాగఖగక. 95

ఇది స్థాననియమము.

---

—వ్యంజననియమము.—

నాలుగుహల్లులుగల చిత్రము.

తే॥గీ॥ దేవదేవ! దీనావనాదీనభావ!
భావనానూననానానుభావభావ
భవన! వేదనిదాన! దానవనినాద
వనదవా! నన్దనన్దనా నన్దదాన! 96



మూఁడుహల్లుల చిత్రము.

తే॥గీ॥ నన్దనన్దన! దేవ! నానావినోద!
దీనదీనవిదూనదీనవనద
నినదవదనానవీనవన్దనవదవన
నన్దనవనావనావనా! వన్దిదేవ! 97

రెండుహల్లులచిత్రము.

కం॥ సారాసురసారీ! సుర
సారససూరా! రసరససరసాసారా
సీరరసరసరసరస
సారసరసి! రాసరస! సరసరిరంసూ! 98

ఒక్కహల్లుచిత్రము.

తే॥గీ॥ నేనునూనినానవినునినిన్నన్నన్న
నాననూననిన్ను నేనునూన
నన్ననన్ననన్ననన్ను నేనోనూను
నాననను నిన్ననానినన! 99

కం॥ భాభాభాభాభాభా
భీభీభీభీభుభీభుభీభీభీభీ
భూభూభూభూభూభూ
భేభాభభాభాభభాభభీభాభూభా! 100

తే॥గీ॥ ఈవిధంబున రచియింప నెంతయేని
గష్టముగ నుండునట్టి మార్గంబునందుఁ
గ్రమ మొకించుక మాత్రయు గానుపింపఁ
జేయఁ బడినది యయ్యె నాచేత నిట్లు. 101

## స్వరస్థానవర్ణనియమములివి

---

## ప్రహేళికలు

తే॥గీ॥ క్రమముగఁ బ్రహేళికాప్రకారముల గతి ప
మంచితంబుగ నిఁక రచియించువాఁడ
నీప్రహేళికలను నిర్ణయించియుండి
రార్యులు పురాతనులు పదియాఱటంచు 102

తే॥గీ॥ ఇతరములయిన దుష్టప్రహేళికలును
గలవు పదునాల్గటంచు వారలె పలికిరి.
దోషములమితములటంచుఁ దోఁచె మాకు
సాధువులఁ జెప్పుదుమిట. దుష్టములు వేఱలు 103

## ప్రహేళికల ప్రయోజనము

క॥ మనుజుల క్రీడాగోష్ఠీ
వినోదములఁ దద్జ్ఞులుండువేళ రహస్యం
బును జెప్పఁ బరవ్యామో
హానమునను బ్రహేళికలివి సార్థకములగుఁగా 104



## సమాగత

తే॥గీ॥ శబ్దములసంధిచేత విస్పష్టముగను
దెలిసికొనఁగ శక్యముగాని తీఱున నతి
గూఢమైన యర్థముతోడఁ గూడియుండు
నేనది సమాగతాఖ్యప్రహేళిక యగు. 105

కం॥ నేనాగోరసమెఱుఁగను
మానిని! కోపించెదేల? మానసమం ద
స్థానస్థుదితంబు లివి యిఁక
మానుట యుక్తమ్ము రాగమంజుళనయనా! 106

## వ ం చి త

తే॥గీ॥ లౌకికయర్థమ్మునందు విఖ్యాతమైన
రూఢిగల శబ్దముల నితరులను వంచి
తులను జేయుట దేనియందునగునదియె
వంచితాప్రహేళిక యనఁబడుచునుండు. 107

తే॥గీ॥ ఏపగిదినిఁ గుబ్జాసేవనాపరుండ
వైన నీరతిపరివృద్ధినందు నిప్పు
డాపగిది దేవకామినులట్టి యమలఁ
గూడి సుఖియించువానికిఁ గూడ లేదు. 108

## వ్యుత్క్రాంత.

తే॥గీ॥ చాల వ్యవధానముగ నెల్లశబ్దములును
బద్యమందుఁ బ్రయోగింపఁబడుటవలన

శ్రోతృమతికి వ్యామోహంబుఁ జొనుపుచుండు
నేని వ్యుత్క్రాంత యనెడి ప్రహేళిక యగు. 109

తే॥గీ॥ కఠినకంటకమైనట్టి కాడయందుఁ
గమలినిఁ ముద్దిడుకొనె ముఖమున ముక్కు
సేర్చి యంగములఁ సరిచేసికొనుచుఁ
జారుసూజితమొప్ప హంసంబొకండు. 110

ప్రముషిత.

తే॥గీ॥ ఏపదంబుల యర్థంబు లెంతయుం బ్ర
యాసమందినఁ గాని గ్రాహ్యములుగాక
యుండు; నట్టిపదంబుల నొప్పుచుండుఁ
బ్రముషితాఖ్యప్రహేళికా వాఙ్మయమున. 111

తే॥గీ॥ కనిరో! నీకాలమునయందుఁ గ్రాలుచుండు
స్ఫార్హవల్గుతనొప్పుచు స్ఫాతిఖ్యాతి
గణము లీచంద్రసాత్కారణమువలన
ధారియగును మత్ప్రాణకదంబకంబు 112

సమానరూప

కం॥ ఏపదములు గౌణార్థా
రోపితములగుచు నిగూఢరూఢార్థములా

*యుంగఘట్టనమును జేసికొనుచు.



నాపదములచే గ్రథితం
బై పరగు సమానరూప యను నామమునన్ 113

తే॥గీ॥ ఐదు చిగురుటాకులు చెలువారుచున్న
వల్లరిని గంటి నీయుపవనమునందు
చివురుచివురున దీనికిఁ జెలువుగలిగి
పొల్చుచున్నది యొక్కని పూలగుత్తి 114

పరుష

తే॥గీ॥ లక్షణము కల్గియే పరిబలతరమగు ని
దాన మగుచుండ వ్యుత్పాదితశ్రుతియగు
చుండునట్టిది పరుషనా నొప్పుచుండు
నలప్రహేళికలందు గూఢార్థమగుచు 115

తే॥గీ॥ సురసమాజము స్వేచ్ఛగాఁ దిరుగు నిపుడు
చాల మత్తతతోడ సురాలయమున
సౌరకాసారమున నిమజ్జనము సలుపు
చుండెనో! నా దశనకాంతు లోలయ నగుచు. 116

సంఖ్యాత.

తే॥గీ॥ వర్ణములు సంఖ్యచేఁ జెప్పఁబడుటవలన
నేవచనమున వ్యామోహ మేర్పడఁగల
దది ప్రహేళికలందు సంఖ్యాత యనెడి
ధేయముచేఁ బేర్కొనఁగఁబడును. 117

తే॥గీ॥ నడుమ నాసిక్యమైనవర్ణంబు రెండు
పార్శ్వముల నాల్గువర్ణముల్ పఱఁగుచుండు
నొక్కపట్టణ మీయుర్వి నొప్పుచుండు
నకు రాష్ట్రకాఖ్యాయుతు లచటి నృపులు. 118

ప్రకల్పిత.

తే॥ ఇతరవిధమున వాక్యార్థ మెచట భాస
మానమగుచుండునో సూక్తిమహిమవలన
దానిని బ్రకల్పితాఖ్యకమై నెగడు ప్ర
హేళికనుగా సుధీవరు లెఱుఁగవలయు. 119

తే॥గీ॥ తొట్రుపడుచుండు మాటలతోడ వంగి
యూఁగుచుండెడి తలతోడ బాగుదప్పి
దీనమౌ చూపుతోడ వర్తిలుచు వడఁకు
చిరుగు నను గరుణింపవు వృద్ధురాల! 120

నామాంతరిత

తే॥గీ॥ నామధేయంబునందు నానావిధార్థ
కల్పనం బేవచనమునఁ గానఁబడునో
అదిప్రహేళికలందు నామాంతరితయ
టంచుఁ బేర్కొనఁబడును గూఢార్థమగుచు. 121

తే॥గీ॥ పార్థివవ్యక్తి యొకఁడు ప్రప్రథమమందు
రాజశబ్దాభిధేయత రాజిలి మఱి



యతనసహితత నొప్పు నావ్యక్తియందు 122
రాజత యతనసహితతోఁ జెలఁగదు.

నిభృత

తే॥గీ॥ ప్రస్తుతార్థంబునందు నప్రస్తుతార్థ
మందును సమంబులౌచు నొప్పారునట్టి
ధర్మములఁ జెప్పఁగలుగుశబ్దముల నిభృత
మగుచు నన్యార్థ మొప్పిన నదియె నిభృత 123

కం॥ బహుభంగ్యాకృష్టజనని
వహులై హృతదర్పుఁ దొఱఁగి బహుధుర్ధరులై
బహుళధనసహితుఁ జేరుదు
రు హళాహళి నెవరుని కాదు రూపాజీవల్. 124

సమానశబ్ద

తే॥గీ॥ ప్రసిద్ధృతములగు నర్థములను వాచకంబు
లైన పదములకుఁ గల పర్యాయపదము
చేత నర్థంబు సిద్ధింపఁ జేయబడిన
నెంతురు సమానశబ్దప్రహేళిక యని 125

ఆ॥వె॥ అదిప్రకృష్టకేశసాహ్వయమును గల్పి
పృథివిలేనివాని పేరు గలిగి
యుండుతావకాంగ ముత్సుకునిగ నన్నుఁ
జేయుచుండె నంబుజాయతాక్షి! 126

సమ్మూఢ.

తే॥గీ॥ కనులఁగట్టినమాదిరిగాఁ బదార్థ
భంగి యెల్ల నిర్దేశింపఁబడినను విను
వారిబుద్ధికి మూఢభావంబుగలుగు
నేని సంమూఢయనెడి ప్రహేళిక యగు. 127

తే॥గీ॥ నాయికానాయకులు శయనమున నవలి
మొగముగుచు శయనించిరి పొలయలుకల
నవల రాగంబు లేర్పడ నట్టులే ప
రుండి ముద్దిడుకొని రొండొరులముఖముల 128

పరిహారిక.

ఆ॥వె॥ విజితపుత్రశత్రుపితృపాదనిహతుండు
హిమకరాదిధరపరీతమగు న
భోంగణమును మెచ్చెనన యోగమూలాత్మ
క [illegible] పరిహారిక యనఁబడును. 129

ఏకచ్ఛన్న.

తే॥గీ॥ అధికరణోపపత్తు లేసి యాశ్రితంబు
వ్యక్తమగునట్టులు చెప్పంగఁబడిన
నాశ్రయాధేయముల నొకండపిహితమగుఁ
గాన యిద్ది యేకచ్ఛన్న నా నెగడును. 130

గీ॥ ఆయుధముఁ బట్టగా నేరఁ డంబుజాయ
తాక్షుల యురోజమండలంబంట దెపుడుఁ



గ్రాలుచుండు మనుష్యుండు గానిదాని*
హస్తమియ్యది నిష్ఫలంబనఁగరాదు. 131

ఉభయచ్ఛన్న

తే॥ అధికరణము నాధేయంబును పిహితమ్ము
లైనచో రెంటిగోపనమ్మునరేఁ గాన
సమ్మతంబయ్యెడి నుభయచ్ఛన్న యనెడి
పేర నదియుఁ బ్రహేళికావారమందు. 132

తే॥గీ॥ * దేనితోఁ గూడి యేది సమ్మానితమగు
నిఖిలవేళలయందు సాన్నిధ్యమంది
దేనివిడనాడి యేది భుక్తిసమయమునఁ
గానఁబడదయో నేని నిరస్యమానమగును? 133

తే॥గీ॥ ఈప్రహేళికాలక్ష్మంబులెల్ల దేని
యందు సంకీర్ణతరగాంచి యన్వయించు
దానినిఁ బ్రహేళికానముదాయమందుఁ
జేర్చి సంకీర్ణయనుచు వచింతురు [illegible] 134

* వ్యక్తి.

*133 తే॥ ఏకమేకముతోఁ గూడి నేని [illegible]
నిఖిలకార్యములందు సన్నిధినిగాంచు
[illegible]కమేకము విడనాడనేని భుక్తి
సేయుచోఁ గనఁబడి నిరసింపఁబడును? 133

తే॥గీ॥ సగజయుఁ హయసహితయు సభటయాచు
సేన యియ్యది జితము కాదేని మూఢుఁ
డనఁగ నెగడు నమాత్రికుండోటఁ జేసి
యక్షరజ్ఞుఁడయ్యెను నస్మదాత్మజుండు 185

తే॥గీ॥ మెలఁగు నామాంతరితతోడమిశ్రమగుచు
నీప్రహేళిక వంచితారూపయోగి
వెలఁప్రహేళికలకును సంకరపుఁగ్రమము
లీదృశంబులటంచు నూహింపవలయు. 186

ఇవి ప్రహేళికలు.

---

దోషప్రకరణము.

సీ॥ అలయపార్థంబును వ్యర్థమేకార్థంబు
పరఁగుససంశయాపక్రమములు
శబ్దహీనాఖ్యదోషంబు యతిభ్రష్ట
భిన్నవృత్తవిసంధులన్నిసులు
దేశవిరోధప్రతీతి కాలకలావి
రోధముల్ లోకవిరోధమొకటి
న్యాయవిరోధంబు నర్ధాగమవిరోధ
మనఁ బ్రసిద్ధంబులై తనరుచుండు
తే॥గీ॥ దోషములు పదియేయివి. దొఱఁగవలయుఁ
గావ్యములయందు సూరిశేఖరులువీని



వీనికిఁ లక్షణమ్ములు వీనిలక్ష్య
ములును గ్రమముగఁనిచ్చటఁ బోఁ క్రొత్తములగు 187

ప్రతిజ్ఞాదిహాని దోషము కాదా?

తే॥గీ॥ అలప్రతిజ్ఞకు హేతుదృష్టాంతములకు
హానివాటిల్లుటది దోషమగునో! కాదొ
యనువిచారము కర్కశంబౌను దలఁచు
దానిఁబ్రస్తుతించిన ఫలితంబుగలదె ? 188

అపార్థము.

తే॥గీ॥ అనుమతించెదరు సముదాయార్థశూన్య
మగుచునుండెడి దానినపార్థమనుచు
మత్తులున్మత్తచిత్తులుమాణవకులు
నొడువునుడువులదోసంబు నూలుకొనదు. 189

తే॥గీ॥ వేల్పులు సముద్రమును ద్రాగి వేయుచుండి
రేను ముదిమిచే నార్తి వహించుచుంటి
స్తనితముఖరములయ్యెడి జలధరములు
హరికిఁ బ్రియమగుచుండెడి నభ్రగజము 140

తే॥గీ॥ స్వస్థచిత్తత లేనట్టి వారలిట్లు
పల్కుట యనిందితంబయి పరఁగుచుండు
నితరములయిన చోటులనిట్టి వాని
గవియొవండు ప్రయోగింపఁగలిగియుండు 141

## వ్యర్థతాదోషము

తే॥గీ॥ ఒకప్రబంధమునందైన నొక్కవాక్య
మందునైనను బూర్వాపరార్థములు ప
రాహతింగాంచినన్ విరుద్ధార్థము లగు,
వ్యర్థ[illegible]చు దోషమ్ములఁ బల్కఁబడియెను. 142

ఆ॥వె॥ చంపివేయుమయ్య శత్రుబలంబుల
నీవసుంధరను జయింపుమయ్య
అఖిలభూతముల దయాయుతి గల్గునీ*
కొక్కఁడైన శత్రువుండఁడయ్యె. 143

## వ్యర్థతగుణమగుట.

తే॥గీ॥ ఉల్లమభిషంగయుక్తమైయుండు నప్పు
డయ్యవస్థ యొకండు పొల్పారుచుండు
దా[illegible] విరుద్ధార్థమై నెగడియు
భారతి బుధాభినుతయయి పఱఁగుచుండు. 144

తే॥గీ॥ అర్యవర్యుండనగు నాకు నర్హమగునె
పరసరోరుహనేత్రలపైని వాంఛ
తరళమైయొప్పనట్టి యాధవళనేత్ర
యధరమధుపానమెపుడు లభ్యమగునొక్కొ! 145

---

*యామతికైనని



## ఏకార్థతాదోషము

తే॥గీ॥ ఒకవిశేషమ్ము లేక; పూర్వోక్తమైన
దాని శబ్దరూపంబునఁగాని యర్థ
ముఖమునంగాని మరలఁజెప్పుట కలిగిన
నద్ది యేకార్థమనఁబడు నదియెటులన? 146

## అర్థపునరుక్తి.

తే॥గీ॥ తదలకాభములయి, తటిత్వంతములయి
యెంతయుగభీరములు స్తనయిత్నువులయి
జలధరములివి యున్నవన్నగనొనర్చు
చుండె యుత్కంఠనుండెడి యువిదనిపుడు. 147

## ఏకార్థత గుణమగుట

తే॥గీ॥ అక్కటికమాదిగాఁగల యట్టివాని
యతిశయమ్ము వివక్షితమైనయెడల
గ్రిమ్మఱఁజెప్పఁబడుట దోసమ్ముగాదు
ఆరయఁగ నీదృశంబలంకారమగును. 148

తే॥గీ॥ అనమయద్వేషణుండైన యతనుచేత
నావరారోహ వినిహత యగుచునుండె
నాసొగసులాడి వినిహత యగుచునుండె
నాశుకాలాప వినిహత యగుచునుండె. 149

ససంశయ దోషము

తే॥గీ॥ నిర్ణయము సేయుకొఱకు వర్ణింపఁబడిన
వాక్యములు సంశయమ్ము నేర్పఱుచు నేని
జనునది ససంశయాఖ్యదోషంబనంగ
నిట్లు కావ్యవిమల్ స్మరియించియుంట. 150

శబ్దగతససంశయోదాహరణము

తే॥గీ॥ ప్రియవిలోకనరసలోల వీక్షణవగు
సారసాననరో! యిట్టిచందములను
నీదుతల్లి గనుంగొన లేదదూర
వర్ణనిగ నామెయిప్పుడు వఱలుకతన. 151

ససంశయము గుణమగుట

తే॥గీ॥ సంశయంబు సిద్ధింపంగ నలుపుకొఱకె
యిట్టివానిఁ బ్రయోగించునెడల నచటఁ
గలుగనేరదు దోషంబు. విలసిలఁగల
దోకయలంకారముగ నెట్టులుండుననిన 152

తే॥గీ॥ అయ్యనిందిత మామక ప్రాణసఖి య
నంగజాతంకలంఘితయై కఠోర
కాలహాతకబలప్రక్రియాగ్రస్తయయ్యె
నింక నీయాశ సయ్యెడిదేమి ప్రాకుని? 153



తే॥గీ కామపీడితయగునొకొ! ఘర్మతప్త
యగునొకో! యని సంశయమందఁ జేయు
పల్కునర్మవిధంబుగాఁ బల్కెడూతి
కోడకాని గరంబు నాకులుని జేయు. 154

అపక్రమము.

తే॥గీ॥ ఆదియందు నుద్దేశించినట్టిరీతి
కనుగుణముగ ననూద్దేశమర్థములకు
నమరుపయుండిన నపక్రమాభిధాన
మైనదోషంబటందురద్దాని బుధులు. 155

తే॥గీ॥ ఈజగజ్జాలముల స్థితిసృష్టివిలయ
ములకు హేతువులౌచుండు భూతనాథ
మాధవాంభోజసంభవుల్ మనుచుచుంద్రు
గాత మిమ్ములఁ బరిపాలకతవహించి. 156

అపక్రమము దోషము కాకుండుట

తే॥గీ॥ అచటి సంబంధమును దెలియంగఁ జేయు
యత్నమయ్యది గూడ సేయంగఁ బడినఁ
గ్రమవిలంఘనమును గూడఁ గావ్యవిదులు
పరిగణింపరు దోషనివహమునందు. 157

తే॥గీ॥ బంధుజనులు విసర్జింపఁబడుట తనువు
దొఱఁగుట స్వదేశముఁ ద్యజించితొలఁగిచనుట

మూఁడిటఁ బ్రథమాంత్యజపీఠ హెచ్చు
మధ్యమము క్షణమాత్రశ్రమము నొసంగు. 158

శబ్దహీనదోషము

తే॥గీ॥ లక్ష్యలక్షణపద్ధతుల్ లక్షితములు
గాక యుండు పదప్రయోగంబశిష్ట
సమ్మతము శబ్దహీనదోషంబనఁ జను
సత్కవులకిష్టమైన దుష్టంబుగాదు. 159

తే॥గీ॥ సందియము లేదు సాగరశర్వరియగు
కాశ్యపిని నీకుభుజమురక్షణముఁ జేసు
కొనుచునుండు మహారాజ! యన నిటనప
శబ్దముల్ గల్గుటఁ సరసతపాకాలె. 160

శబ్దహీనము దోసము కాకుండుట.

తే॥గీ॥ మలయగిరిసంచరించెడి మారుతంబు
లేఁజివుళ్ళ మొల్కలు గదలించుచుండు
సులలితంబుగ. దానిచేఁ జూతతరువు
లెల్ల లలితమాకళల శోభిల్లుచుండు. 161

తే॥గీ॥ ఇట్టిచో వ్యాకృతిరహస్య మెఱుఁగనట్టి
వారికి పశబ్దములుగ గనుపట్టినట్టి
శబ్దములు యథార్థముగ సుశబ్దములగు
గాన సౌభాగ్యలోపంబుగలుగఁబోదు. 162



యతిభ్రష్టదోషలక్షణము.

తే॥ తావుతప్పక యుండ బదములు తెగుట
శ్లోకములయతియగును. దెలుంగులందు
తావుదప్పక యుండఁ బద్యములలోన
వర్ణసామ్యంబు యతియగుఁ బాదములకు. 163

యతిభ్రంశము.

తే॥ సూర్యవంశజుఁడైన యారాజమౌళి
స్త్రీలసంగీతగోష్ఠిఁ బ్రేమించుచుండు
సకలశాస్త్రజ్ఞుఁడై ధర్మసూక్ష్మమరయు
భువి నిఖిలమేలునన యతిభ్రష్టమిద్ది. 164

తే॥గీ॥ జలదపఙ్క్తుల నీనరేశాగ్రణి చమ
విడె పతాకలచేఁ జిమ్మివేయుననఁగ
నీయఖండయతుల్ శ్రుతిపేయరుచుల
నింపవనుచుఁ గొందఱు ప్రయోగింపరెపుడు. 165

భిన్నవృత్తదోషము.

తే॥గీ॥ అక్కరము లెక్కువైనను దక్కువైన
గురువులుండెడిచోట నగురువులున్న
లఘువులుండెడిచోట నలఘువులున్న
భిన్నవృత్తదోషంబిది వెగటు గూర్చు. 166

క॥ శీతలమగుఁ జంద్రకిరణ
వ్రాతంబని చెప్ప నధికవర్ణంబయ్యెన్
జాతీనలఘుములఁ బ్ర
భాతార్ద్రములనగ న్యూనవర్ణంబయ్యెన్. 167

క॥ పువ్వులుకాఁడు శరముల
రువ్వెడినాఁగ నయథాగురుత్వంబయ్యెన్
జవ్వనులఁబడుమారుశరంపుఁ
గ్రొవ్విరులనఁగ నయథాలఘుత్వంబయ్యెన్. 168

## విసంధి.

ఆ॥వె॥ సంహితా వివక్ష చేనునంచుఁ బాదవా
క్యములమధ్యభాగమందు సంధి
పదములకు నొనర్పఁబడకుండుటను విసం
ధ్యాఖ్యదోషమందు రార్యజనులు. 169

ఆ॥వె॥ అలసగతుల తిరుగు అనిలంబుచేతను
పోలతుకలకపోలములను పొడము
ఘర్మముఁ మదంగఘర్మజలమ్మును
సమసిపోయెనన విసంధియగును. 170

## విసంధిదోషము కాకుంట.

తే॥గీ॥ ప్రియులయెడ మానమీర్ష్యయుఁ బ్రిదిలిపోవు
ఋతమతివలకు హేమంతఋతువునిశల



ననఁగ హేమంతవర్ణనంబగునటన్న
సమ్మతములు ఋకారవిసంధులిట్లు, 171

## దేశకాలకలాలోకన్యాయాగమములు.

తే॥గీ॥ దేశము చలరాష్ట్రవిపినాదికమయగును
రేలునుబవల్లు ఋతువులు కాలమగును
ఉచితకామార్థసంబంధయుక్తములగు
నృత్తగీతాదులు కలాఖ్య నెగడుచుండు. 172

తే॥గీ॥ తగఁజరాచరనిఖిలభూతప్రవృత్తి
లోకమను పేరు గలిగి చెల్లుబడి యగును
న్యాయమను పేరు హేతువిద్యలకుఁ జెల్లు
స్మృతులు శ్రుతులు నాగమములి చెప్పఁబడును. 173

తే॥గీ॥ వానిలో నప్రసిద్ధమౌదానిని గవి
సెప్పెనేనిఁ బ్రమాదమ్ముచేతఁగనక
దేశకాలాదులకు విరోధి యనుపేర
నచటిదోషంబును వచింతురార్యులెల్ల. 174

## దేశవిరోధము.

తే॥గీ॥ మలయపవనంబు కర్పూరమహీరుహముల
నొరసికొనుచుండుటం జేసి సురభియయ్యె
గజములు కళింగవనములందు జననంబు
నందినవి మృగప్రాయంబులై మెలంగు. 175

తే॥గీ॥ లలితకాలాగురుశ్యామలంబులగు క
వేరజాతీరభూముల వెలయుచుండు
జోళదేశములనుట్టిచోటులఁ గనఁ
జనును దేశవిరోధదోషంబురీతి. 176

కాలవిరోధము.

తే॥గీ॥ నిశలయందును బద్మిని నిద్రఁబాయు
పగటివేళయందును గుముద్వతి వికసిలు
నిచుళములు చైత్రమందు వికచములగును
గ్రీష్మకాలంబు మేఘదుర్దినతఁగాంచు 177

తే॥గీ॥ హర్షకరహంసనినదమా వర్షఋతువు
ప్రమదబర్హిణశాలి శరత్సమయము
సంతతవిమలార్కంబు హేమంతఋతువు
చిత్తహరచందనంబగు శిశిరఋతువు. 178

తే॥గీ॥ ఇట్లు కాలవిరోధంబు లేర్పడియెడు
పథములిట్టివటంచుఁ జూపంగఁబడియెఁ
దగుగతిఁ గలావిరోధపద్ధతిని నైత
మించుకంత చూపించెద నెట్టులనిన? 179

కలావిరోధము.

తే॥ స్థాయిభావముల్ క్రోధవిస్మయములగుచు
రాజిలుఁ వీరశృంగారరసములందుఁ



బూర్తిగా స్వరసప్తకంబు నెగడంగ
మనెడి నాగానమిది భిన్నమార్గమగుచు. 180

కం॥ అఱువదినాలుగు కలలన్
విరోధమిట్లెఱుఁగవలయు. విస్పష్టమగున్
వరుసఁ గలలరూపము పే
ర్మి రహింపఁ గనుఁడు కలాపరిచ్ఛేదమునన్. 181

లోకవిరోధము

తే॥గీ॥ హస్తియాధూతకేసరం బగుచునుండె
శృంగములు తీక్ష్ణములగుఁదురంగములకు
నతులసారంబ యేరండమనెడి చెట్టు
ఖదిరతరువున సారంబు గానఁబడదు. 182

ఆ॥వె॥ ఇట్లులౌకికంబ యీవిరోధంబగు
నిఖిలలోకనిత్యనిందితంబు
న్యాయములను పేర నలరారు హేతువి
ద్యల విరోధములను బలుకువాఁడ. 183

న్యాయవిరోధము

తే॥గీ॥ కలుగదు వినాశనంబు సంస్కారముల క
టంచు సుగతుండుపలికె యథార్థమ యగు
నట్లగుటఁగాదె? యాచకోరాక్షి నాదు
నెమ్మనంబున నిపుడును నిలిచియుండె. 184

తే॥గీ॥ మాకు నసదుద్భవము గనంబడెడిఁగాన
కాపిలోపవర్ణితమయి క్రాలెడి యస
దుద్భవంపుసిద్ధాంతంబు యుక్తమ యగు
ననఁగన్యాయవిరోధమిట్లంతటఁజను. 185

తే॥గీ॥ పుత్రవంతుల్ సదాచారభూషణులును
భూమిదివిజు లగ్న్యాధానమును సలుపని
వారలయ్యు సల్పుదురు వైశ్వానరేష్టి
యనఁగనిట్లాగమవిరోధమలరుచుండు. 186

ఆ॥వె॥ అనుపనీతుఁడయ్యు నామ్నాయములనెల్ల
నేర్చెనితఁడు గురువునికటమందు
సహజశుద్ధమైన స్ఫటికం బపేక్షింపఁ
జనదుగాదె? వేఱుసంస్కరణము. 187

తే॥గీ॥ ఈవిరోధంబులెల్ల మేధావియైన
కవిసమర్థతచే నొక్కకాలమందుఁ
దప్పులందునుఁబరిగణితములుగాక
పరిగణింపంగఁబడు గుణప్రకరమందు. 188

దేశవిరోధము గుణమగుట

కం॥ ఆయధిపుప్రభావంబున
నాయుద్యానంబులెల్ల నాస్పదమయ్యెన్



స్ఫాయత్సారాంశుకకిస
లాయుతయుతసురమహీరుహావళులకిలన్ 189

కాలవిరోధము గుణమగుట

తే॥గీ॥ క్షితిపతులనాశనంబు సూచించుచు ఖర
తరముగా గాలి వీచె సప్తచ్ఛదోద్గ
మంబులు కదంబకుసుమరజంబుతోడ
గూడఁ గంపంబుగాంచి గగ్గోలువడగ. 190

కలావిరోధముగుణమగుట

తే॥గీ॥ ఉయ్యేలల నూచుటన్ భయమొందిన వధు
వులముఖంబులయందుండి ప్రోద్గతమగు
గేయరాగంబు నొగి నెసగించె స్మరవి
లాసలాలసులౌ వారి లయవిషమత. 191

లోకవిరోధము గుణమగుట

కం॥ చాంద్రికలలయందుండి చల్లని యన
లమును వనితావియోగకష్టములఁ జాల
విహ్వలుండైన యీకామువివశహృదయుఁ
డురకగణనయొనర్చుచునున్నవాఁడు 192

న్యాయవిరోధము గుణమగుట.

కం॥ జ్ఞేయుఁడవునయ్యు నగుదువజ్ఞేయుఁడవును
సఫలుఁడవవుచుండియును నిష్ఫలుఁడవగుదు

వేఱొకఁ డనికూడ ననేకమగుదు
విశ్వమూర్తివి నతుల నర్పింతు దేవ 193

ఆగమవిరోధము గుణమౌట

తే॥గీ॥ పాండుపుత్త్రులైదుఁగురికిఁ బత్నియైన
రమ్యశుభగాత్రి పాంచాలరాజపుత్త్రి
యయ్యెను బతివ్రతలలోన నగ్రగణ్య
దైవవిధి యిటువంటిదై తనరుచుండు. 194

తే॥గీ॥ సంగ్రహంబుగఁ జూపితి శబ్దములయు
నర్థములయునలంక్రియ లల్లచిత్ర
సుకరదుష్కరమార్గముల్ సూపితి గుణ
దోషముల నెన్నితిఁ గావ్యభాషలందు. 195

తే॥గీ॥ *మనుజుఁ డీవిధిదర్శితమార్గమునను
బరఁగ దోషగుణముల వ్యుత్పన్నబుద్ధి
వశ్యవాగభిసృతి1 వశ్యవనితలభిస
రించుధన్యునిమాడ్కి రమించు మించు 196

---

* ధన్యుఁడీవిధిసందర్శితము గుత్త్రోవఁ। బడసి
1 మదవతులభిసృతిఁ। దరుణునట్లు రమించు సద్యశము గాంచు.

---

శ్రీ

# సంస్కృతకావ్యాదర్శస్థములై తెనుఁగున కుపయోగింపని విమర్శములు.

---

కథాఽఽఖ్యాయికావివేచనము

(౧) పరిచ్ఛేదము (౨౧) పద్యముతర్వాతఁగలది.

తే॥గీ॥ కాని యాఖ్యాయికలఁ బెఱల్ కథకులౌట
నిట్టినియమంబునకు భంగమేర్పడియెను
తానయిన లాతియైన వక్తయగుటొప్పు
ననుట భేదలక్షణ మెట్టులగును? జూడ. 1

తే॥గీ॥ వక్త్రమపరవక్త్రంబునుచ్ఛ్వాసయుక్తి
యగును భేదకచిహ్నమాఖ్యాయికకన
వలనుపడ దేల? యనవాక్ప్రపఞ్చమందుఁ
గథలయందును నది ప్రసక్తమగుఁగాన. 2

తే॥గీ॥ అపరవక్త్రమ్ము వక్త్రమార్యాదులవలెఁ
గథలలోఁ జేరవనుచును గలదె నియతి?
వఱలుచుండు లంభాదులుచ్ఛ్వాసమునొక
భేదముగ దాననయ్యెడి దేదిగలదు? 3

తే॥గీ॥ కానకథయన నాఖ్యాయికయన నొక్క-
జాతియగును సంజ్ఞాద్వయసహితమగుచు
వీనిలోనమిగిలిన యాఖ్యానజాతు
లెల్లనంతర్గతంబులై చెల్లుచుండు. 4

తే॥గీ॥ కన్యకాహరణంబు నాస్కందనమును
విప్రలంభోదయాదులు వెలయుచుండు
సర్గబంధంబునందును సహజములగుచు
నివ్వివైశేషికగుణంబు లెట్టులగును? 5

తే॥గీ॥ ఇతరములనేని గవిభావకృతము చిహ్న
మాకథలఁబోలె నుండు దూష్యంబుగాదు
ఇష్టసిద్ధికై మదిలోన నెత్తికోలు
గలుగువారలకెద్ది ముఖంబుగాదు ? 6

ప్రాచీనవాఙ్మయవిభాగము

(౧) పరిచ్ఛేదము (౨౩) పద్యముతర్వాతఁగలది.

తే॥గీ॥ మఱియునీవాఙ్మయము నాల్గు తెఱఁగులౌచు
జానుమీఱుచునుండును-సంస్కృతంబు
ప్రాకృతము నపభ్రంశమిశ్రములు నాఁగ
నంచుఁ బల్కుచునుండెద రార్యజనులు. 7

తే॥గీ॥ అమరభాషను సంస్కృతంబనిరి ఋషులు
సంస్కృతభవంబు సంస్కృతసమము దేశి



యను ననేకభేదంబుల నమరియుండు
ధారుణీతలమునఁ బ్రాకృతక్రమంబు. 8

తే॥గీ॥ ఆర్యులామహారాష్ట్రాశ్రయమగు బాస
నెంతురు ప్రకృష్టమైన ప్రాకృతమటంచు
సలలితోక్తిరత్నములకు సాగరంబు
సేతుబంధాధికము దానఁ జెలఁగుచుండు. 9

తే॥గీ॥ లాటి శౌరసేనియు గాడి లాతి తాదృ
శోక్తిసంతతిసైత మీయుర్వియందు
వాగ్విశేషకోవిదులైనవారిచేతఁ
బ్రాకృతంబని వ్యవహరింపంగఁబడును. 10

తే॥గీ॥ కావ్యములను నాభీరముఖ్యజనభాష
లను నపభ్రంశనామంబులని వచింత్రు
సంస్కృతేతరమెల్లను శాస్త్రజాల
మున నపభ్రంశమను నామమునఁ దనరును. 11

తే॥గీ॥ సర్గబంధాదికంబగు సంస్కృతంబు
ప్రాకృతము స్కంధకాదులఁ బరఁగుచుండు
భువినపభ్రంశమాసారముఖ్యములగు
మిశ్రకము నాటకాదుల మెలఁగుచుండు. 12

ఉపమోత్ప్రేక్షాభేదవిచారము.

(2) పరిచ్ఛేదము (212) పద్యముతర్వాతఁ గలది.

తే॥గీ॥ ఉపమయను భ్రాంతి గలుగుచునుండు నిచట
గొందఱ కివశ్రుతిం జేసి డెందములను

మహిఁ దిజన్తముతో నుపమానమంటఁ
*దెలియుమనెడి యాప్తోక్తి నతిక్రమించి. 13

తే॥గీ॥ మేదినిని నుపమానోపమేయభావ
సిద్ధి తుల్యధర్మము నపేక్షించియుండుఁ
దమమునకు లింపతికి నిట్టిధర్మమెద్ది
యిట్టిచోటులలోనఁ గన్పట్టుచుండు? 14

తే॥గీ॥ లేపనంబె యిష్టంబైన లింపతియను
మఱియొకండేమియుండు? నున్మత్తుఁడైన
నదియె ధర్మము ధర్మియు నగునటంచు
సంగతిఁదొఱంగి మాటలాడంగఁబోఁడు. 15

తే॥గీ॥ కర్తయుపమానమున్న వాకర్తయుం గ్రి
